జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 11 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 125 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాడ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:58 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : వర్ధమాన యోగము , ఫలితము: ఉద్యోగము దైవ దర్శనం తీర్థయాత్రలకు మంచిది

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఢిల్లీకి చేరిన కర్నాటకం

**తానే ఐదేళ్లు సిఎంగా ఉంటానని సిద్దూ ప్రకటన**

న్యూఢిల్లీ,జూలై10(ప్రజాజ్యోతి): కర్నాటకం ఢిల్లీకి చేరింది. ఢిల్లీలో సిఎం మార్పుపై ఊహాగానాలు చెలరేగాయి. ఈ క్రమంలో సీఎంగా ఐదేళ్ల పాటు– తానే కొనసాగుతానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. కర్నాటకలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగాహానాలను కొట్టిపారేశారు. ప్రస్తుతానికి కర్నాటక

మిగతా1 2లో..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదాం

**పార్టీ మైనార్టీ సెల్ సమావేశంలో హరీష్‌రావు**

హైదరాబాద్,జూలై10(ప్రజాజ్యోతి): హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదామని బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపునిచ్చారు. మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ హైదరాబాద్ మైనార్టీ విభాగం సమావేశాన్ని తెలంగాణ భవన్‌లో

మిగతా 2లో..



## రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

- 2027నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభం
- వచ్చే ఐదేళ్లలో పట్టాలకెక్కనున్న వెయ్యి కొత్త రైళ్ళు
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ,జూలై10(ప్రజాజ్యోతి): రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఐదేళ్లలో కొత్తగా వెయ్యి రైళ్లను పట్టాలు ఎక్కించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం న్యూఢిల్లీలో వెల్లడించారు.

మిగతా 12 లో..

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్

- 42శాతం బీసీ రిజర్వేషన్ల అమలు
- అందుకు అనుగుణంగా ఆర్డినెన్స్
- ఆ తరవాత స్థానిక ఎన్నికల నిర్వహణ
- తెలంగాణ కేబినేట్ కీలకనిర్ణయం
- వివరాలు వెల్లడించిన మంత్రులు
- మళ్లీ జులై 25న కేబినెట్ సమావేశం

**తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వీటి ఆధారంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. కేబినేట్ విశేషాలలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. రిజర్వేషన్ల అమలుకు 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరితో కలిసి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చామని.. ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపామన్నారు. ఈ బిల్లుకు అనేక కొర్రీలు పెట్టారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో లీగల్ సమస్యలు రాకుండా అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడామన్నారు.**



హైదరాబాద్,జూలై10(ప్రజాజ్యోతి): తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వీటి ఆధారంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. కేబినేట్ విశేషాలలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. రిజర్వేషన్ల అమలుకు 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరితో కలిసి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చామని.. ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపామన్నారు. ఈ బిల్లుకు అనేక కొర్రీలు పెట్టారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో లీగల్ సమస్యలు రాకుండా అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడామన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. డెడికేషన్ కమిషన్ ద్వారా రిజర్వేషన్ ప్రాసెస్ పూర్తి చేస్తుందని వివరించారు. 2018లో ఉన్న చట్టాన్ని ఆర్డినెన్సు ద్వారా సవరించాలని కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరినప్పటి నుంచి మొత్తం 19 కేబినెట్ సమావేశాలు జరిగాయని గుర్తు చేశారు. నేటి వరకు 23 శాఖలకు సంబంధించి 327అంశాలపై ఈ కేబినెట్లలలో చర్చ జరిగిందని వివరించారు. 321 అంశాలను

మిగతా 2 లో..

## గురుగ్రామ్‌లో కుంభవృష్టి

- రహదారులు జలమయం..
- ఇంటికే పరిమితమైన జనం

న్యూఢిల్లీ,జూలై10(ప్రజాజ్యోతి): భారీ వర్షాలతో గురుగ్రామ్ జలమయం అయింది. పలు ప్రాంతాలలో మోకాలి లోతు నీళ్లు నిలిచాయి. దీనితో వేలాది మంది ఇళ్లకు పరిమితం కావల్సి వచ్చింది. గురువారం గురుగ్రామ్‌లో అధికారులు

మిగతా 2 లో..



## అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలకపాత్ర



**ఉభయ సభలు సజావుగా సాగడానికి సహకరించాలి**
**మీడియా సలహా కమిటీ తొలి భేటీలో స్పీకర్**

హైదరాబాద్, జూలై10(ప్రజాజ్యోతి): తెలంగాణ ఉభయ సభలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని, ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఇందులో కీలక పాత్ర పోషించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ– మొదటి సమావేశం గురువారం శాసనసభ

మిగతా 2 లో..

## చైనాలో అధికార మార్పిడి తప్పదా?

- కొంతకాలంగా అజ్ఞాతంలోకి జిన్‌పింగ్
- జిన్‌పింగ్‌ను తప్పించేపనిలో కమ్యూనిస్టులు
- ప్రపంచవ్యాప్తంగా చైనా రాజకీయాలపై చర్చ



బీజింగ్,జూలై10(ప్రజాజ్యోతి): చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు అధ్యక్ష బాధ్యతల నుంచి తొలగిపోతున్నారన్న వార్త ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆయన అధికారం నుంచి తప్పుకోబోతున్నారనే ఊహాగానాలు జోరందుకున్నాయి. కొంతకాలంగా జిన్‌పింగ్ బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉండటం, బ్రిక్స్ సమావేశానికి హాజరు కాకపోవడం ఈ అనుమానాలకు బలం చేకూర్చాయి. ఈ క్రమంలో చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ అధికారాన్ని వీడబోతున్నారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. నియంతృత్వ పోకడలతో చైనా మొత్తాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్న జిన్‌పింగ్ ఇప్పుడు ఎందుకు అనూహ్యంగా తప్పుకుంటున్నారన్నది అంతు చిక్కట్లేదు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధికారాన్ని వీడబోతున్నారనే ఊహాగానాలు, అంతర్జాతీయ మీడియా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. దశాబ్దానికి పైగా చైనా రాజకీయాలను శాసిస్తున్న జిన్‌పింగ్, తన పాలనా పగ్గాలను నెమ్మదిగా కమ్యూనిస్టు పార్టీలోని కీలక విభాగాలకు బదిలీ చేస్తున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో జిన్‌పింగ్ పలు కీలక అంతర్జాతీయ సమావేశాలకు, దేశీయ అధికారిక కార్యక్రమాలకు దూరంగా ఉండటం ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది. బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సుకు ఆయన గైర్హాజరయ్యారు. గత 12 ఏళ్లలో ఆయన బ్రిక్స్ సమావేశానికి హాజరుకాకపోవడం ఇదే మొదటిసారి. చైనాలో జిన్‌పింగ్ తనదైన ముద్ర వేశారు. ఓ నియంతగా పేరు తెచ్చుకున్నారు. అదే సమయంలో చైనాను అగ్రస్థానంలో నిలిపేందుకు అనేక సంస్కరణలు చేపట్టారు. షీ జిన్‌పింగ్ 2012లో చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుండి ఆయన తన అధికారాన్ని పటిష్టం చేసుకోవడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. తన పాలన ప్రారంభంలోనే అగ్రశ్రేణి నాయకుల నుంచి చిన్న ఉద్యోగుల వరకు అందరినీ లక్ష్యంగా చేసుకున్నారు. భారీ ఎత్తున అవినీతి వ్యతిరేక ప్రచారాన్ని ప్రారంభించారు. ఇది పార్టీలో తన ప్రత్యర్థులను తొలగించి, తన పట్టు నిలుపు కునేందుకు సహాయపడింది. జిన్‌పింగ్ తనకు అనుకూలంగా 2018లో రాజ్యాంగాన్ని సైతం సవరించారు. అధ్యక్ష పదవికి ఉన్న రెండు-పదవీకాలాల పరిమితిని తొలగించారు. ఇది ఆయనకు జీవితకాల అధ్యక్షుడిగా ఉండే అవకాశాన్ని కల్పించింది. ఈ చర్య ద్వారా ఆయన అధికారాన్ని తన గుప్పిట్లో శాశ్వతంగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అర్థమైంది. అందుకే ఆయన ఓ నియంతలా పేరు తెచ్చుకున్నారు. చైనా చరిత్రలో మావో జెడాంగ్ తర్వాత అత్యంత శక్తివంతమైన నాయకుడిగా మారారు. శాశ్వత అధ్యక్షుడిగా ఉండేందుకు

మిగతా 2 లో..

## ఢిల్లీ సహా ఉత్తరాదిలో స్వల్ప భూ ప్రకంపనలు

**హర్యానాలోని జజ్జర్ కేంద్రంగా భూకంపం**
**రిక్టర్ స్కేలుపై తీవ్రత 4.4గా ఉన్నట్లు గుర్తింపు**

న్యూఢిల్లీ,జూలై10(ప్రజాజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఉత్తరాదిలో పలు ప్రాంతాల్లో స్వల్ప భూకంపం వచ్చింది. గురువారం ఉదయం 9.04 గంటలకు ఢిల్లీ- ఎన్‌సీఆర్‌తోపాటు దాని సరిహద్దుల్లో ఉన్న రాష్ట్రాల్లో భూమి కంపించింది. దీని తీవ్రత 4.4 గా ఉన్నదని నేషనల్ సెంటర్ ఫర్

మిగతా 12 లో..

## మల్నాడు డ్రగ్ పార్టీ కేసులో దర్యాప్తు ముమ్మరం

**9 పబ్స్‌పై కేసులు నమోదు.. నోటీసులు జారీ**

హైదరాబాద్,జూలై10(ప్రజాజ్యోతి): మల్నాడు రెస్టారెంట్ డ్రగ్ పార్టీ కేసులో ఈగిల్ టీమ్ దర్యాప్తును ముమ్మరం చేసింది. 9 పబ్స్ పైన ఈగల్ కేసులు నమోదు చేసింది. ఇప్పటికే, పబ్బుల యజమానులకు

మిగతా 12 లో..

## సిట్ విచారణకు సహకరించని ప్రభాకర్ రావు

**సుప్రీంలో పిటిషన్ వేయనున్న సిట్ అధికారులు**

హైదరాబాద్,జూలై10(ప్రజాజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, సిట్ అధికారి ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి చేరుకున్నారు. ఇప్పటివరకూ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఐదుసార్లు విచారించారు. ఐదుసార్లు సుమారు నలభై గంటలపాటు ప్రభాకర్‌రావును సిట్ విచారించింది. అయితే విచారణలో సమాధానాలు చెప్పకుండా ఎస్ఐబీ మాజీ చీఫ్ అధికారుల సహనాన్ని పరీక్షించారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు విచారణకు సహకరించకపోవడంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో ప్రభాకర్ రావుకు ఉన్న రిలీఫ్ రద్దు చేయాలంటూ పిటిషన్ దాఖలు చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి వెళ్లారు. గురువారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. పిటిషన్‌లో ప్రభాకర్ రావు మినహాయింపులు రద్దు చేయాలని కోరనున్నారు. ప్రభాకర్ రావును కస్టోడియల్ విచారణ చేస్తే కీలకమైన విషయాలు వెలుగు చూస్తాయని సిట్ అధికారులు భావిస్తున్నారు. మరోవైపు ప్రభాకర్ రావును ఆగస్టు ఐదు వరకు అరెస్టు చేయవద్దంటూ సుప్రీంకోర్టు ఇదివరకే ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఇప్పటివరకూ సిట్ అధికారులను ప్రభాకర్ రావు తప్పుదోవ పట్టించే విధంగానే సమాధానాలు చెబుతూ వచ్చారు. తనకేమీ

మిగతా 12 లో..



# సంపాదకీయం

## జనాభా నియంత్రణ తక్షణావశ్యకత !

ప్రతి ఏటా జూలై 11వ తేదీన 'ప్రపంచ జనాభా దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నారు. ప్రపంచ జనాభా ఇప్పటికే 800 కోట్లు దాటింది. భారతదేశ జనాభా అధికారికంగా 140కోట్లకు చేరుకుంది. ఇందులో పెరుగుదలే తప్ప తక్కు ఉండదని చెప్పొచ్చు. జనాభా పెరుగుదలతో పాటు కనీస వసతులు, వనరులు లేకపోవడంతో భారతదేశం ఇంకా పేదరికంలోనే మగ్గుతోంది. ఇకపోతే ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలకు, తరుగు దలకు సంబంధించిన విషయాల గురించి ప్రజలలో చైతన్యం తెచ్చేందుకుగాను ఐక్యరాజ్యసమితి 1989వ సంవత్సరంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ప్రారంభించింది. జనాభా నియంత్రణ అన్నది ఎవరికి వారు నిర్దేశించుకోవాల్సిన అవసరం ఉంది. ఆయా దేశాలు తమ దేశాల వనరుల ఆధారంగా నియంత్రణ చర్యలు పాటించాలి.నియంత్రణ లేకపోవడంతో ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగి పోతున్నది. పెరిగిన జనాభా వలన పలు ప్రపంచ దేశాలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ప్రజలకు కనీస మౌలిక సదుపా యాలు కల్పించ లేక సతమతమ వుతున్నాయి. విద్య,వైద్యం,ఆరోగ్యం, త్రాగునీరు, పారిశు ధ్యం వంటి అనేక అంశాల్లో ప్రభుత్వాలు ప్రజలకు న్యాయం చేయలేక పోతున్నాయి. పెరుగుతున్న జనాభా కారణంగా కనీస వసతుల కల్పన ఏ ప్రభుత్వాని కైనా తలకుమించిన భారంగా మారుతోంది. గృహకల్పన, అక్షరాస్యత, నిరుద్యోగం, పౌష్టికాహారం, ఉద్యోగ కల్పన వంటి అంశాలు విషమ సమస్యలుగా మారాయి. ప్రకృతి వైపరీత్యాలతో అనేక దేశాలు సతమతమవు తున్నాయి. చాలా దేశాల్లో ఈనాటికీ కనీస విద్య గగకుసుమంలా మారింది. ఆహార సమస్యతో అనేక దేశాలు అలమటిస్తున్నాయి. మనదేశంలో త్వరలోనే జగనగణన జరుగనుంది. ఈ క్రమంలో ఈ వానాకాల పార్లమెంట్ సమావేశంలో మన ప్రతినిధులు దీనిపై చర్చించాలి. ఇప్పటికే 140 కోట్లకు జనాభా చేరుకున్న క్రమంలో జనాభా నియంత్రణపై దృష్టి సారించాలి. లేకుంటే భారతదేశ వనరులు బతకడానికి సరిపోవు. జనభా నియంత్రణపై ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చైనాలాగా జనాభా నియంత్రించకపోతే రానున్నరోజుల్లో బతకడం దుర్లభంగా మారనుంది. చాలా దేశాలు దీన్ని పట్టించుకోక పోవడం వల్ల అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. జన విస్ఫోటనంతో ఎన్ని రకాల విపరీత పరిణామాలు జరగాలో అన్నీ జరుగుతన్నాయి. పర్యావరణ విపరీత పరిస్థితుల కారణంగా అధిక వర్షాలు లేదా, అస్సలు వర్షాలు పడక పోవడం, వనరులన్నీ తగ్గిపోవడం వంటి విపరీత పరిణామాలు చూస్తున్నాం. ఆహారధాన్యాల కొరత ఏర్పడనుంది. ప్రకృతి విధ్వంసం జరిగింది. ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. ఇలా ఎన్నో విపరీత పరిణామాలు చూస్తున్నాం. అవన్నీ అనుభవంలోకి స్తున్నాయి. ఎన్ని దుష్ప్రభావాలు కలగాలో కలుగుతున్నాయి. ఉన్న వనరుల విధ్వంసం జరిగింది. జనాలకు సరిపడా ఆహారధాన్యాలు అందడం లేదు. పంటలు తక్కువ....తినేవారు ఎక్కువయ్యారు. నిరుద్యోగం తాండవిస్తోంది. నానాటికి ప్రపంచంలో జనాభా పెరుగుతోంది. నానాటికి పెరుగుతున్న జనాభా..తద్వారా తలెత్తే దుష్పరి ణామాలను ప్రజలకు వివరించేందుకు, వారికి ఆయా సమస్యలపై అవగాహన కలిగించేందుకు పూనుకోవాలి. పల్లెలు, పట్టణాలు, నగరాలు జనంతో కిటకిటలాడుతున్నాయి. హోటళ్ళు, సినిమా హాళ్ళు, షాపింగ్ మాల్స్, కూరగాయల మార్కెట్లు, హాస్పటల్స్.. ఇలా ఒకటేమిటి బ్యాంకుల నుండి బట్టల దుకాణాల వరకు ఎక్కడ చూసినా జనం. ఇసుక వేస్తే రాలనంత మంది జనంతో ప్రతీ ప్రాంతం కిటకిట లాడుతున్నది. దీంతో నివాస స్థలాలు కూడా భారంగా మారయి. ఇల్లు అందరికీ హక్కు అన్నది పోయి అదో కలగా మిగిలింది. అగ్ర రాజ్యాలు సైతం ఆర్థికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి... అన్నింటికి మించి ఆరోగ్య రంగంలో ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రపంచంలోని అనేక దేశాలు వెనుకబడి ఉన్నాము. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాలను కూడా చేరుకోలేదు. అందరికీ ఆరోగ్యం అన్న లక్ష్యానికి ఇంకా దూరంగా వుండడానికి అధిక జనాభాయే కారణం. అయితే కొన్ని అంశాలలో అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తున్నామని చెప్పుకుంటున్నా...నేటికీ సామాన్యులకు అది కలగానే మిగిలింది. ఫార్మా, వ్యాక్సిన్ల రంగాల్లో ముందంజ వేస్తున్నా..జనాభాకు సరిపడా అందించలేని దుస్థితిలో ప్రపంచం ఉంది. మొత్తం మీద అధికా జనాభా ప్రధానంగా ఆరోగ్యరంగం అసమానతలకు కారణంగా మారింది. ఆధునిక జీవన శైలి, వివిధ రకాల ఆహారపు అలవాట్లతో మూడు ప్రధాన సమస్యలు మానవాళిని వెంటాడుతున్నాయి. ప్రస్తుతం రక్తపోటు, షుగర్ అనేవి చాలా సాధారణంగా మారిపోయాయి. కేవలం నగరాలు, పట్టణాలు కాకుండా పల్లెల్లోనూ ఈ సమస్యలు వెంటాడుతున్నాయి. కేవలం పని ఒత్తిడి కారణంగా ఈ జబ్బులు వస్తున్నాయన్నది సుస్పష్టం. సరైన ఆహారం తీసుకోకపోవడం, చిన్నారులు ఎక్కువగా ఎలక్ట్రానిక్ పరికరాలకు అలవాటు పడడం కారణాలుగా ఉన్నాయి. భారతదేశంలో ఊబకాయం కేసులు వేగంగా పెరుగుతున్నాయి. దీని కారణంగా ప్రజలు తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఊబకాయం అనేది చిన్న సమస్య కాదని, ఇది ఒక వ్యాధిగా వృద్ధి చెందుతుందని చెప్పింది. స్థూలకాయం అంటే శరీరంలో కొవ్వు ఎక్కువగా ఉండట మని నిర్వచించారు. ఆకలిని అధిగమించేందుకు అడ్డమైన గడ్డి తినడం వల్ల కూడా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఇలాంటి వారికి సకాలంలో వైద్యం అందించాలన్నా ఖరీదుగా మారింది. ప్రపంచంలో జనాభా పెరుగుదలను కట్టడి చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వాలు లేకపోవడం ఈ దారుణానికి కారణంగా చూడాలి. ముఖ్యంగా భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ లాంటి దేశాలు జనాభా నియంత్రణపై దృష్టి పెట్టడం లేదు. దీంతో పెరుగుతున్న జనాభాతో వనరులపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇది సకాలంలో చర్చించాల్సిన అతిపెద్ద సమస్యగా చూడాలి. జనాభా పెరుగుతున్న కొద్దీ సమస్యలు కూడా వాటంతట అవే పెరుగుతాయని గుర్తించాలి. ప్రతి కుటుంబం తమకు తాముగా జనాభా నియంత్రణకు కట్టుబడాలి. ప్రభుత్వాలు జనాభా నియంత్రణకు కఠిన చట్టాలు అమలు చేయాలి. లేకుంటే మరో పదేళ్లలో ఈ సమస్యను పరిష్కరిచలేని దశకు చేరుకోగలం.

## హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల గోల్‌మాల్

### సిఐడి విచారణలో వెలుగుచూసిన అవినీతి

### జగన్మోహన్ రావు, తదితరులకు రిమాండ్

### చర్లపల్లి జైలకు తరలించిన పోలీసులు

హైదరాబాద్,జూలై10(ప్రజాజ్యోతి): హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల రూపాయలు గోల్‌మాల్ జరిగినట్లు సీఐడీ గుర్తించింది. ప్లేయర్స్ ఎంపికలో అవినీతి చేసినట్లు సీఐడీ విచారణలో వెల్లడైంది. హెచ్‌సీఏ సభ్యులు ప్లేయర్స్ తల్లిదండ్రులు నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. హెచ్‌సీఏలో చెక్ పవర్‌ను దుర్వినియోగం చేసినట్లు- తేలింది. బీసీసీఐ ద్వారా వచ్చిన నిధుల్లో గోల్‌మాల్ జరిగిందని సీఐడీ పేర్కొంది.
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావును తెలంగాణ సీఐడీ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఐపీఎల్ 2025 సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో టికెట్ల వివాదం నేపథ్యంలో చేపట్టిన దర్యాప్తులో ఆర్థిక అక్రమాలు వెలుగుచూడటంతో.. జగన్‌మోహన్‌ని సీఐడీ అదుపులోకి తీసుకుంది. జగన్‌మోహన్‌తోపాటు- హెచ్‌సీఏ కోశాధికారి శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ యాదవ్, ఆయన భార్య కవితలను సీఐడీ అరెస్ట్ చేసి విచారించింది. ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎస్ఆర్‌హెచ్ నుంచి కాంప్లిమెంట్రీ- పాస్‌లను సైతం బ్లాక్‌లో అమ్ముకొని నిందితులు సొమ్ము చేసుకున్నారు. క్రీడాకారుల కోసం ఉపయోగించాల్సిన కాంప్లిమెంటరీ పాస్‌లలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని తేలింది. ఎస్ఆర్‌హెచ్‌పై జగన్మోహన్ రావు వేధింపుల వ్యవహారంలో యాజమాన్యం స్టేట్‌మెంట్‌ను సీఐడీ రికార్డ్ చేసింది. ఐపీఎల్ 2025 టికెట్ల కోసం జగన్‌మోహన్ రావు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడినట్లు- ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎస్ఆర్‌హెచ్,హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం నెలకొనడంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేయాలని సీఐడీని ప్రభుత్వం ఆదేశించింది. ఎస్ఆర్‌హెచ్, టీ-సీఏ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సీఐడీ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసింది. ఆర్థిక అక్రమాలు, పత్రాల ఫోర్జరీ, బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులు, నిధుల మళ్లింపు విడుదల వంటి ప్రాథమిక ఆధారాలు సీఐడీ సేకరించింది. నివేదిక ఆధారంగా సీఐడీ కేసు నమోదు చేసి జగన్‌మోహన్ రావును అరెస్ట్ చేసింది. జగన్మోహన్‌రావుతో పాటు మరో నలుగురికి మల్కాజ్‌గిరి కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. వారిని అరెస్టు చేసినట్లు సీఐడీ గురువారం ఉదయం ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. జగన్మోహన్‌రావు, శ్రీనివాస్‌రావు, సునీల్, రాజేందర్ యాదవ్, కవితకు వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది. శ్రీచక్ర క్రికెట్ క్లబ్ పేరుతో జగన్మోహన్‌రావు నకిలీ పత్రాలు సృష్టించినట్లు సీఐడీ ఆరోపిస్తోంది. గౌలిపురా క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ సంతకాన్ని శ్రీచక్ర క్లబ్ ప్రెసిడెంట్ కవిత ఫోర్జరీ చేసి ఆ పత్రాలను జగన్మోహన్‌కు అందించారు. ఆ పత్రాలను ఉపయోగించి జగన్మోహన్‌రావు హెచ్‌సీఏ అధ్యక్షుడైనట్లు సీఐడీ చెబుతోంది. అలాగే అవినీతి కూడా జరిగినట్లు తేల్చింది. ఈ క్రమంలో వీరికి కోర్టు రిమాండ్ విధించింది. నలుగురిని చర్లపల్లి జైలుకు తరలించగా, కవితను చంచల్‌గూడా మహిళా జైలుకు తరలించారు.

## అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలకపాత్ర



మొదటిపేజీ తరువాయి..

భవనంలోని కమిటీ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్ధిళ్ల శ్రీధర్ బాబు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ పరిపూర్ణాచారి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా కమిటీ- చైర్మన్, కో చైర్మన్ కమిటీ సభ్యులకు స్పీకర్, చైర్మన్, మంత్రి, సెక్రటరీలు పుషగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ- చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస రెడ్డి , కో చైర్మన్ పరిపూర్ణాచారి మరియు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన శాసనసభ, మండలి గౌరవం, ప్రాధాన్యతలను కాపాడుతూ మీడియా సలహా మండలి ద్వారా మీ వంతుగా సేవలను అందించడం మంచి అవకాశం అని చెప్పారు. సీనియర్ జర్నలిస్టులుగా మీరు ఎంతో అనుభవం ఉన్నవారని, ఉభయ సభలు సజావుగా జరగడానికి తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందించాలని కోరారు. మనందరం కలిసి శాసనసభ, శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగి, అర్ధవంతమైన చర్చల జరిగే విదంగా చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని అందరి ఉద్యేశం అని వ్యాఖ్యానించారు. శాసనసభ సమావేశాల సమయంలోనే కాదు, ఇతర సమయాలలో కూడా శాసనసభ కు సంబంధించిన వార్తలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శాసనసభ ,శాసనమండలి సమావేశాలు సజావుగా నడవాలి అంటే మీడియా పాత్రనే కీలకమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ- సభను హుందాగా నడవడానికి అన్ని విధాలుగా సహకారం అందించాలని, రానున్న రోజుల్లో శాసన సభ,శాసన మండలి ఒకే భవనంలోకి రాబోతున్నాయి కావున కొన్ని చేంజెస్ కూడా చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మీడియా కమిటీ- సభ్యులకు ఎలాంటి సహాయం కావాలన్న అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్ధిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శాసనసభ, శాసన మండలి వ్యవహారాలలో మీడియాకు బాధ్యతను కల్పించడానికి, మరింత పాత్రను పోషించడానికే మీడియా అడ్వైజరీ కమిటీని నియమించినట్లు తెలిపారు. ఉభయ సభల నిర్వాహణలో అందరి సహకారాన్ని కోరారు. సమావేశాల సందర్భంగా మీడియా ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు, వసతులపై ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సమావేశాల సందర్భంగా జారీ చేసే పాస్ ల విషయంలో కమిటీ సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, మంచి వాతావరణంలో సమావేశాలు జరిగే విధంగా అందరం కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కమిటీ- చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సమావేశాల సందర్భంగా కవరేజ్ చేసే మీడియా ప్రతినిధులందరికి పాస్ లు అందే విధంగా సూచనలను అందిస్తామని స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులకు అవసరమయ్యే సౌకర్యాలపై అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సూచనలను చేస్తామని తెలిపారు.

## చైనాలో అధికార మార్పిడి తప్పదా?

మొదటిపేజీ తరువాయి..

జిన్‌పింగ్ రాజ్యాంగ నిబంధనలను మార్చుకున్నప్పటికీ, ఇప్పుడు ఆయన అధికారాన్ని వదులుకునేందుకు సిద్ధమయ్యారనే వార్తలు ఆసక్తి రేపుతున్నాయి. అయితే దీని వెనుక అనేక కారణాలు ఉన్నాయి. ఆయన తీసుకున్న పలు నిర్ణయాలు చైనా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ప్రస్తుతం చైనా ఆర్థిక వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. నిర్మాణ రంగం సంక్షోభంలో ఉంది. యువతకు ఉద్యోగాలు లేవు. ప్రభుత్వ అప్పులు పెరిగిపోతున్నాయి.
అంతర్జాతీయ వాణిజ్య ఉద్రిక్తతలు ఆర్థిక వృద్ధిపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఆర్థిక సవాళ్లకు సమర్థవంతమైన పరిష్కారాలు కనుగొనడంలో జిన్‌పింగ్ విఫలమయ్యారనే విమర్శలు పార్టీలోనే పెరుగుతున్నాయి. జిన్‌పింగ్ అధికారాన్నంతటినీ కేంద్రీకృతం చేశారు. తన గుప్పిట్లో ఉంచుకున్నారు. ఇది పార్టీలో అసమ్మతి రాజేసింది. మాజీ నాయకులు, సీనియర్ పార్టీ సభ్యులు జిన్‌పింగ్ నిర్ణయాలపై అసంతృప్తితో రగిలిపోతున్నారు. పార్టీలోని వివిధ వర్గాల నుంచి తీవ్ర ఒత్తిడి రావడం వల్లే, జిన్‌పింగ్ తలొగ్గి ఉండొచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. చైనాలో అధికార మార్పిడి ప్రపంచంలోని ఇతర ప్రజాస్వామ్య దేశాల్లో జరిగే సాధారణ ఎన్నికల ప్రక్రియకు పూర్తి విరుద్ధంగా ఉంటుంది. అన్ని ప్రభుత్వ సంస్థలు, సైన్యం, న్యాయవ్యవస్థ, మీడియా... ఇలా అన్నీ పార్టీ నియంత్రణలోనే పనిచేస్తాయి. పార్టీ నాయకుల ఎంపిక, పదవీ విరమణ వంటి నిర్ణయాలు పార్టీలోని అత్యున్నత స్థాయి కమిటీలైన పొలిట్‌బ్యూరో, దాని స్టాండింగ్ కమిటీలే తీసుకుంటాయి. ఒకవేళ జిన్‌పింగ్ వైదొలిగితే ఆయన స్థానంలో ఎవరు బాధ్యతలు తీసుకుంటారనేదానిపై స్పష్టత లేదు. జిన్‌పింగ్ వారసుడిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నవాళ్లలో ప్రస్తుతం చైనా ప్రధానిగా లీ కియాంగ్ ముందున్నారు. జిన్‌పింగ్‌కు అత్యంత సన్నిహితుడు, నమ్మకస్తుడు. లీ కియాంగ్ తో పాటు- డింగ్ జుయెజియాంగ్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. చైనాలో అధికార మార్పిడి ప్రక్రియ చాలా రహస్యంగా సాగుతుంది. ఒకవేళ జిన్‌పింగ్ అధికారం నుంచి తప్పుకుంటే, అది చైనా రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్

మొదటిపేజీ తరువాయి..

కేబినెట్ ఆమోదించింద న్నారు. కేబినెట్ ఆమోదించిన అన్ని అంశాల అమలుపై ఈ రోజు సమావేశంలో చర్చించామని తెలిపారు. కేబినెట్ ఆమోదించిన 96 శాతం అంశాలు అమలులోకి వచ్చాయని వివరించారు. మళ్లీ జులై 25న కేబినెట్ సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలకొకసారి కేబినెట్ నిర్ణయాలపై చర్చిస్తామ న్నారు. ఇక అమిత్, సెయింట్ మేరీ విద్యా సంస్థలను యూనివర్సిటీలుగా గుర్తిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. రాష్ట్రంలో గోశాలలకు కొత్త పాలసీ తీసుకు వస్తున్నట్లు- వివరించారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల భూ సేకరణ పూర్తి చేయాలని కూడా నిర్ణయించామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ అంశంలో న్యాయ సమస్యలపై చర్చించేందుకు రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను ఈ కేబినెట్ సమావేశానికి ఆహ్వానించామన్నారు. ఆయనతో ఈ అంశంపై చర్చించామని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం.. మార్చిలోపు మరో లక్ష ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయ్యాలని నిర్ణయించామని చెప్పారు. దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశాం అని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 17వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ క్యాలెండర్ సిద్ధంగా ఉందన్నారు. మార్చిలోపు లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే 60వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. గోశాల పాలసీపై చర్చ చేశామని చెప్పారు. ఎంకేపల్లి, యాదగిరిగుట్ట, వేములవాడలలో అత్యాధునిక గోశాలలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. 82 కోట్ల చేప పిల్లలను ఈసారి చెరువుల్లో పెంచడానికి రూ. 120 కోట్లు- విడుదల చేశామని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. గతంలో పదేళ్లపాటు- రిజర్వేషన్లు అమలయ్యేలా చేసిన చట్టానికి సవరణ చేయాలని కూడా ఈ కేబినెట్‌లో నిర్ణయించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ చట్టంలో సవరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్‌ను త్వరలో జారీ చేయాలని యోచిస్తోంది. ఇదే కారణంగా రాష్ట్ర అసెంబ్లీని ప్రోరోగ్ చేసినట్లు సమాచారం. అలాగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించే దిశగా ప్రభుత్వం ఆలోచనలో ఉంది. ఇకపై హైకోర్టు ఆదేశాల ప్రకారం, సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కేబినెట్‌లో ఈ అంశంపై కూడా కీలక చర్చ జరిగినట్లు తెలుస్తోంది. వర్షాకాలం ప్రారంభమై ఉన్న నేపథ్యంలో, భారీ వర్షాలు, వరదల పరిస్థితులను ఎదుర్కొనడంలో అవసరమైన ముందస్తు చర్యలు, సహాయ చర్యల అమలుపై కూడా ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. గత కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించడంతో పాటు-, ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాల పురోగతిపై కూడా మంత్రివర్గం సమీక్షించింది.




## ఆపరేషన్ కగార్‌పై మాట్లాడితే అర్బన్ నక్సల్ అన్నారు

హైదరాబాద్,జూలై10(ప్రజాజ్యోతి): ఆపరేషన్ కగార్‌పై రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన వెంటనే తనపై అర్బన్ నక్సలైట్, దేశద్రోహి ముద్ర వేశారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సీపీఐ మఖ్దూమ్ కార్యాలయ పునఃప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ, మఖ్దూమ్ తెలుగు నేలపై జన్మించిన గొప్ప కమ్యూనిస్టు నేత అని కొనియాడారు. సింగరేణి కార్మిక ఉద్యమంతో ఆయనకు ఆత్మీయ సంబంధం ఉందని తెలిపారు. 1974 ఫిబ్రవరి 17న జరిగిన ఈ కార్యాలయ పునాది కార్యక్రమానికి అప్పటి కాంగ్రెస్ మంత్రులు హాజరయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్-కమ్యూనిస్టుల అనుబంధం విడదీయరానిదని స్పష్టంచేశారు. నేను ఎప్పటినుంచో కమ్యూనిస్టు భావజాలానికి మద్దతుగా ఉన్నాను. ఈ దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్యం నిలదొక్కుకోవాలంటే లెఫ్ట్ శక్తులు బలపడాలి. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌తో పాటు- కమ్యూనిస్టులతో కలిసి విజయాన్ని సాధించాం అని తెలిపారు.
కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించిన ఆయన, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీ భూసంపదను కార్పొరేట్ కంపెనీలకు దక్కించేందుకు ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినా, కేంద్రం మానవతా దృక్పథంతో కాకుండా మారణయత్నాలతో ముందుకు వెళుతోంది. ఇది బాధాకరం అని అన్నారు. ఇక ఎలక్షన్ కమిషన్ వ్యవహారాలపై కూడా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని వ్యక్తులకు లాభం చేకూర్చే విధంగా ఈ సంస్థ మారిందని, ఇది ప్రజాస్వామ్యానికి శోచనీయ పరిణామమని విమర్శించారు.

## ఢిల్లీకి చేరిన కర్నాటకం

మొదటిపేజీ తరువాయి..

సీఎం కుర్చీ ఖాళీ లేదన్నారు. డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిని చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమన్నట్లు- జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని చెప్పారు. నాయకత్వం రొటేషన్‌పై పార్టీ హైకమాండ్ టైంలైన్ లేదా సూచనలు ఏవీ చేయలేదని సిద్ధరామయ్య వెల్లడించారు. తాను రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరారని, అయితే ఇప్పటివరకూ దానిపై ఎలాంటి కన్ఫర్మేషన్ లేదని ఆయన తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదాం

మొదటిపేజీ తరువాయి..

బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ తమది సెక్యులర్ ప్రభుత్వమని చెప్పుకొనే కాంగ్రెస్.. 20 నెలలు గడుస్తున్నా ఒక్క మైనార్టీనేతను మంత్రిగా చేయలేదన్నారు. హైడ్రా, మూసీ పేర్లతో రేవంత్ సర్కార్ ముస్లింల ఇళ్లను కూల్చి వారికి గూడులేకుండా చేసిందన్నారు. మైనార్టీల కోసం ఎన్నికల ప్పుడు హామీలు గుప్పించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక వాటి అమలును పట్టించుకోవడంలేదని విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కు బుద్ధిచెప్పాలని మహమూద్‌అలీ, తలసాని, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మైనార్టీలను కోరారు.

## గురుగ్రామ్‌లో కుంభవృష్టి

మొదటిపేజీ తరువాయి..

జాగ్రత్త చర్యలకు సూచనలు వెలువరించారు. కార్పొరేట్ ఆఫీసులు, ప్రైవేటు- సంస్థల ఉద్యోగులు ఇంటి నుంచే పనికి దిగారు. ఈ ఆకాశహార్మ్యాల నగరంలో అనేక చోట్ల నీరు నిలిచిపోయింది. ట్రాఫిక్ ఆగింది. నగరపు దక్షిణ ప్రాంతపు రహదారిపై బీరు సీసాలతో వెళ్లుతున్న ట్రక్కు గుంతలు పడ్డ రోడ్డులో కూరుకుపోయింది. దీనితో బీరు బాటిల్స్‌ను రక్షించుకునేందుకు డ్రైవర్ ప్రయత్నించాల్సి వచ్చింది. ఘటనలో ఎవరూ గాయపడలేదు. ప్రాంతానికి చేరుకున్న క్రేన్ సాయంతో అతి కష్టం మీద ట్రక్కును పైకి లాగారు. పలు స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. కొన్ని ప్రైవేటు- విద్యాసంస్థలు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాయి. బుధవారం రాత్రి ఏడు గంటల ప్రాంతంలో వర్షం ఆరంభం అయింది. రాత్రింతా పడుతూనే ఉంది. 12 గంటల వ్యవధిలో నగరంలో 133 మిమీల వర్షపాతం రికార్డు అయిందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రాంతానికి ఐఎండి ఆరంజ్ అలర్ట్ వెలువరించింది. ఇక్కడి జాతీయ రహదారులలో ఆరు ఏడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం అయింది. మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది సరిగ్గా పనిచేయడం లేదని, అందుకే పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయని నగర ప్రజలు సామాజిక మాధ్యమాల ద్వారా ఆగ్రహం వ్యక్తం చేశారు. దుస్థితిని తెలిపే ఫోటోలను పెట్టారు. హర్యానాలోని ఇతర ప్రాంతాలు అంబాలా, హిసార్, కర్నాల్ , రొహతక్ , భివానీలలో కూడా భారీ వర్షాలు పడ్డాయని అధికారులు తెలిపారు.

## అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలకపాత్ర

మొదటిపేజీ తరువాయి..

భవనంలోని కమిటీ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్ధిళ్ల శ్రీధర్ బాబు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ పరిపూర్ణాచారి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా కమిటీ- చైర్మన్, కో చైర్మన్ కమిటీ సభ్యులకు స్పీకర్, చైర్మన్, మంత్రి, సెక్రటరీలు పుషగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ- చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస రెడ్డి , కో చైర్మన్ పరిపూర్ణాచారి మరియు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన శాసనసభ, మండలి గౌరవం, ప్రాధాన్యతలను కాపాడుతూ మీడియా సలహా మండలి ద్వారా మీ వంతుగా సేవలను అందించడం మంచి అవకాశం అని చెప్పారు. సీనియర్ జర్నలిస్టులుగా మీరు ఎంతో అనుభవం ఉన్నవారని, ఉభయ సభలు సజావుగా జరగడానికి తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందించాలని కోరారు. మనందరం కలిసి శాసనసభ, శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగి, అర్ధవంతమైన చర్చల జరిగే విదంగా చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని అందరి ఉద్యేశం అని వ్యాఖ్యానించారు. శాసనసభ సమావేశాల సమయంలోనే కాదు, ఇతర సమయాలలో కూడా శాసనసభ కు సంబంధించిన వార్తలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శాసనసభ ,శాసనమండలి సమావేశాలు సజావుగా నడవాలి అంటే మీడియా పాత్రనే కీలకమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ- సభను హుందాగా నడవడానికి అన్ని విధాలుగా సహకారం అందించాలని, రానున్న రోజుల్లో శాసన సభ,శాసన మండలి ఒకే భవనంలోకి రాబోతున్నాయి కావున కొన్ని చేంజెస్ కూడా చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మీడియా కమిటీ- సభ్యులకు ఎలాంటి సహాయం కావాలన్న అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్ధిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శాసనసభ, శాసన మండలి వ్యవహారాలలో మీడియాకు బాధ్యతను కల్పించడానికి, మరింత పాత్రను పోషించడానికే మీడియా అడ్వైజరీ కమిటీని నియమించినట్లు తెలిపారు. ఉభయ సభల నిర్వాహణలో అందరి సహకారాన్ని కోరారు. సమావేశాల సందర్భంగా మీడియా ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు, వసతులపై ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సమావేశాల సందర్భంగా జారీ చేసే పాస్ ల విషయంలో కమిటీ సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, మంచి వాతావరణంలో సమావేశాలు జరిగే విధంగా అందరం కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

# సిద్దేశ్వర్ సంస్థాన్‌లో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు





- పట్నాపూర్‌కు భారీగా తరలివచ్చిన భక్తులు
- భక్తులతో కిటకిటలాడిన పూలజీ బాబా ధ్యాన మందిరం

**జైనూర్, జూలై 10 (ప్రజా జ్యోతి) :** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం లోని పట్నాపూర్ శ్రీ పరమహంస సద్గురు పూలజీ బాబా సిద్దేశ్వర్ సంస్థాన్ లో గురు వారం గురు పౌర్ణమి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో దంపతుల సమేతంగా పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో సంస్థాన్ ఆలయం కిటకిటలాడింది. బాబా సమాధి వద్ద కుటుంబ సమేతంగా పూజ నిర్వహించి బాబా ఆశీస్సులు పొందారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన ధ్యాన ధారణ తో కార్యక్రమం ప్రారంభించారు. గురు పౌర్ణమి మహోత్సవం సందర్భంగా బాబా సమాధి దర్శనం కొరకు మహారాష్ట్ర తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సిద్దేశ్వర్ సంస్థాన్ అధ్యక్షుడు ఇంగిలే కేశవ్ రావు దాదా మాట్లాడుతూ శ్రీ పూలజీ బాబా ఆచరణలో ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తూ బాబా చూపిన మార్గంలో నడుస్తూ ఒక దీపంతో ఎన్నో దీపాలు వేగించ వచ్చు అని కొనియాడారు. ధ్యానసర్వ పాలోక ప్రదాత హై అని బాబా చెప్పే వారు అదే మార్గంలో నేడు ధ్యాన దరణతో ఎన్నో కుటుంబాలు చెడు వ్యసనాలకు దూరంగా ఉన్నారని, నేడు గురు పౌర్ణమి సందర్భంగా పట్నపూర్ సంస్థాన్ యందు ఎందరో భక్తులు బాబా సమాధి దర్శనం కొరకు తరలివచ్చారని అది బాబా చూపిన ఆధ్యాత్మిక మార్గం గొప్ప అని అన్నారు. సంస్థాన్ యందు ప్రజలకు ఇబ్బంది కలగకుండా జైనూరు సీఐ రమేష్ ఏస్ ఐ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అవాంఛనీయ సంఘటనలు జర్గకుండ పోలీస్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

వారికి సంస్థాన్ కమిటీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థాన్ గౌరవ అధ్యక్షుడు ఇంగిలే వమాన్ రావు, మహారాష్ట్ర మాజీ ఎమ్మెల్యే శాసనే నాందేవ్, పట్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ కందారే బాలాజీ, గూడమామడ తాజా మాజీ సర్పంచ్ కుమ్ర కేశవరావు, ఆంధ్ సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖడే విష్ణు, ఆదిలాబాద్ బెటాలియన్ డిఎస్పీ రఘునాథ్ చౌహాన్, కార్యదర్శి లు దుక్రే సుభాష్, మగాడే దాదా రావు, సతీష్, గురునులే బికంసింగ్, గ్రామ పటేల్ గంగాధర్ రంగారావు మగడే ప్రకాష్ ఉద్యోగులు నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల సాధన



**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**వాంకిడి,జులై 10( ప్రజా జ్యోతి) :** సామర్థ్యాలను సాధించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని వాంకిడి మండలం బెండర గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం, వంటశాల, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక చర్యలను చేపడుతుందని, ప్రస్తుత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వెనుకబడిన విద్యార్థులలో అభ్యాసనా సామర్థ్యాలను పెంపొందించాలని తెలిపారు. ప్రత్యక్షంగా కంప్యూటర్ సహాయంతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ బోధన పద్ధతిపై ప్రదర్శన ద్వారా వివరించారు.

విద్యా బోధన విధానం, గణితం సాధన, భాషను తెలుసుకోవడం, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తరగతి నిర్వహణపై వివరించారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యత గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, మండల విద్యాధికారి శివ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# అత్యాశతో గంజాయి పండించి అవస్థలు కొనితెచ్చుకోరాదు

- నిర్మల్ జిల్లా పెంబిలో గాంజా గస్తీ - పులకరించిన ప్రతి ఆదివాసీ హృదయం - అడుగడుగున జన నీరాజనం
- గాంజా గస్తీ నిర్మూలన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల - ఆదివాసి గిరిజనుల ఘన స్వాగతం








**ఖానాపూర్ జూలై 10 (ప్రజాజ్యోతి) :** తెలంగాణరాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మాదక ద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా, నిర్మల్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పెంబి మండలం గుమ్మన యంగ్లాపూర్ కోలం గూడ గిరిజన ఆదివాసి గ్రామంలో నిర్మల్ పోలీసులు గాంజా గస్తీ నిర్వహించారు. ఆ గ్రామానికి సాధారణ కాలంలోనే ఎండ్ల బండ్లపై రాకపోకలు కొనసాగుతాయి. అటువంటిది వర్షాకాలం వస్తే వాగు పొంగి రాకపోకలు పూర్తిగా నిలిచి పోయి ఊరికి, బయట ప్రపంచానికి సంబంధాలు తెగిపోతాయి. అట్లాంటి గ్రామానికి గురువారం జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన తో కలిసి దట్టమైన అడవిలో వాగు లు వంకలు దాటి గుమ్మన యంగ్లాపూర్ కోలం గూడ గ్రామం చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా: జి. జానకి షర్మిల ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లా ఎస్పీకి గుమ్మన యంగ్లాపూర్ కోలం గూడ ఆదివాసులు అత్యంత హర్షాతిరేకాలతో ఘన స్వాగతం పలికారు. ఎడ్లబండ్ల నడుమ,డప్పు చప్పుళ్ళతో, మంగళ హారతులతో, గుస్సాడి నృత్యాల నడుమ ఎస్పీని ఆహ్వానించారు. గుమ్మన యంగ్లాపూర్ కోలం గూడ గ్రామంలో ఆదివాసీల నుంచి ఘన స్వాగతం అందుకున్న అనంతరం జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనతో కలిసి గ్రామస్థులతో ప్రత్యక్షంగా ముఖాముఖి సంభాషణ నిర్వహించారు.గ్రామ ప్రజల జీవన పరిస్థితులపై ఆరా తీశారు.దగ్గరుండి వాళ్ల సమస్యలను అడిగి ఎంతో ఓర్పుగా తెలుసుకున్నారు. అనంతరం, గ్రామంలో గంజాయి సాగుపై ప్రత్యేక దృష్టి సారించి స్థానికులతో చర్చించారు. మాదక ద్రవ్యాల



దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ, "గంజాయి సాగు చట్టరీత్యా నేరం. ఇది చేయడం వల్ల తీవ్ర శిక్షలు పడతాయి. గంజాయిని సాగు చేయకూడదు అని ఆదివాసులకు అర్థమయ్యే విధంగా సున్నితంగా హెచ్చరించారు. ముఖ్యంగా"యువత గంజాయి బారిన పడకుండా ఉండాలని కల్తీ కళ్ళు సేవించకూడదన్నారు. వీటి వల్ల జీవితాలను నాశనం అవుతాయని హితవు పలికారు.గ్రామస్తులు గుల్ఫారం కల్లు, తెల్ల కల్లు పై ఫిర్యాదు చేశారు.దీంతో గ్రామస్తులందరితో గంజాయి సాగు చెయ్యం, కల్తీ కల్లు సేవించము అని ప్రమాణం చేయించారు.దాదాపు 200 మంది గ్రామస్థులు, ముఖ్యంగా యువత ఈ సమావేశంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని పాఠశాలను సందర్శించి పిల్లలతో కాసేపు ముచ్చటించారు, పిల్లలకు బిస్కెట్లుస్వీట్ మిఠాయిలు ఎస్పీ షర్మిల పంపిణీ చేశారు

మీ పరిసర ప్రాంతాల్లో గాంజా లేదా ఇతర నిషేధిత మాదక ద్రవ్యాల నిల్వ, విక్రయం జరుగుతున్న సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా 8712659599 నంబర్ కు కాల్ చేయాలన్నారు చేసిన వ్యక్తి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు. ఇంత భారీ వర్షంలో జిల్లా పెద్ద పోలీస్ ఆఫీసర్లు రోడ్డెంట గ్రామాలకు విచ్చేసి ఆప్యాయంగా పలకరించిన పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు వృద్ధుల్ని యువతని పలకరించిన ఎస్పీ తీరు పట్ల ఆనందించారు. విలేజ్ పోలీసింగ్ కార్యక్రమాల్లో జిల్లా ఎస్పీ గ్రామస్తులకు ఆర్థిక సహాయం.

**వాలిబాల్ నెట్ ల పంపిణీ :** యువత గంజా వైపు ఆకర్షితులు కాకుండా క్రీడలవైపు మళ్లించేందుకు, వాలీబాల్ లను వాలీబాల్ నెట్‌లను పంచారు పేద ప్రజలకు రేషన్ సరఫరా 100 మందికి పైగా నిరుపేద ఆదివాసులకు జిల్లా ఎస్పీ రేషన్ బియ్యం పంపిణీ చేశారు. వర్షాకాలంలో రైతుల భద్రత కొరకు ప్లాస్టిక్ కవర్ల పంపిణీ పొలాల్లో కష్టపడే రైతులకు వర్షాకాలం రక్షణ గా ప్లాస్టిక్ కవర్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల తో పాటు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఖానాపూర్ సిఐ అజయ్ కుమార్, ఎసిబి ఇన్స్పెక్టర్ సమ్మయ్య,ఆర్ ఐ రమేష్, పెంబి ఎస్ఐ హనుమండ్లు, ఆర్.ఎస్.ఐ లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. చివరగా గ్రామస్తులంతా కలిసి ఎస్పీ జానకి షర్మిలతో మాట్లాడుతూ మత్తు కలిగించి ప్రజల మానప్రాణాలను హరించే గంజాయి పంటల జోలికి వెళ్ళమని ప్రమాణం చేశారు ఈ మేరకు ఎస్పీ ఆదివాసులను అక్కున చేర్చుకొని ఆనందం వ్యక్తం చేశారు.

# బోథ్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయండి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి
- జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కి వినతి



**బోథ్, జూలై 10 (ప్రజా జ్యోతి) :** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అప్పటి పిసిసి అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, బోథ్ ప్రాంత ప్రజల చిరాకాల ఆకాంక్ష నెరవేర్చాలని బోథ్ నియోజకవర్గ కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, తరలిపోయిన కార్యాలయాలను తిరిగి బోథ్ కిరప్పించాలని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ సాంస్కృతిక పర్యాటక శాఖ, ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి గురువారం వినతి పత్రం సమర్పించారు. దీంతో మంత్రి వినతిపై సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో పూర్తి వివరాలు తీసుకొని, ముఖ్యమంత్రి కి తెలియజేస్తానని, రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, రాథోడ్ బాపూరావు, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, మెరుగు దాసు తదితరులు పాల్గొన్నారు.

# శబరి మాత ఆశ్రమంలో గురుపూర్ణిమ వేడుకలు



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 10 జూలై :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో శబరి మాత ఆశ్రమం లలో గురువారం రోజు గురుపూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు అందరు ఆశ్రమం వద్ద ఆశ్రమపరిసరాలను పరిశుభ్రం చేసి,ముగ్గులు వేసి అలంక రణలు చేశారు. అనంతరం భక్తి పాటలు పాడారు. ద్వజా రోహణ చేశారు. గురు పూర్ణిమ సందర్బంగా శభరి మాతకు పూజలు చేసి, దూప, దీప నైవేద్యం లు చేసి మంగళ హారతి పట్టారు. టెంకాయలు కొట్టి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఈ మేరకు ఆశ్రమం వద్దకు వచ్చిన భక్తజనులకు ప్రసాద వితరణ, అన్నదానం చేశారు.




# గురువులకు సన్మానం...



**బెజ్జూర్ జులై 10 (ప్రజా జ్యోతి) :** బెజ్జూరు మండల కేంద్రంలోని శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేం ద్రస్వామి ఆలయంలో గురువారం గురు పౌర్ణమి సందర్భంగా వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం పురోహితులు ఎర్రోజు అనంతం శాస్త్రి. ఎర్రోజు శ్రీనివాస్ శాస్త్రి. లనుశాలువతో సత్కరించారు. ఈ ఈ కార్యక్రమంలో ఎలేశ్వరంపురుషోత్తంచారి. కొండ్ర జగ్గగౌడ్. చాకటి బ్రహ్మయ్యచారి. మిరియాల పెంటయ్య. భోగ శంకరయ్య. జనగామ లక్ష్మణ్. ఏలేశ్వరం రమేష్ చారి. శ్రీరామ భాస్కర్. పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగదు.. నిత్యవసర సరుకులు పంపిణీ...



**దండేపల్లి, జులై 10 (ప్రజాజ్యోతి) :** అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దండేపల్లి మండల కేంద్రంనికి చెందిన మంద రాజు ఆరు నెలల క్రితం ప్రమాదవశత్తు మరణించడు అతని భార్య కూడా అనారోగ్యంతో మృతి చెందగా అతని కూతురు అనాధగా మిగిలింది వాళ్ళ నాన్నమ్మ దగ్గర ఉండడంతో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల ద్వారా సేకరించిన 17 వేల రూపాయలను గురువారం వాళ్ల పాపకి అందించరు అలాగే దండేపల్లి మండలంలోని కన్నెపల్లి గ్రామానికి చెందిన బెస్త మహేష్ ఇటీవల రోడ్డు యాక్సిడెంట్తో మరణించగా ఆయనకు ముగ్గురు కూతుర్లు ఉన్నారు.దాతల ద్వారా సేకరించి మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను వారి కుటుంబ సభ్యులకు అందించరు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ స్థాపించి నేటికి సంవత్సరం అయిన సందర్భంగా దాతల ద్వారా సేకరించిన నగదు. మరి వస్తువుల రూపంలో సేకరించిన వాటిని నిరుపేదలకు అందజేస్తూ వచ్చామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కట్ట వెంకటేష్,రవి అయ్యగారు,అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిన్నవేణి భానుప్రసాద్, అల్లంల కుమారస్వామి యాదవ్. ముఖ్య సలహాదారుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, గడి కొప్పుల సురేందర్, బందెల రవి గౌడ్,జిల్లపల్లి వెంకటేష్,కారోబార్ శ్రీధర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వెలగనూరు పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం



**దండేపల్లి, జులై 10 (ప్రజాజ్యోతి) :** మండలం వెలుగనూర్ ఉన్నత పాఠశాలలో గురు పౌర్ణమినీ పురస్కరించుకొని ఘనంగా గురుపూజోత్సవాలు నిర్వహిం చారు. బృహత్ వశిష్ట సిద్ధాం తం అచల బోధ సంప్రదాయం సంస్థ ఆధ్వర్యంలో ప్రధానో పాధ్యా యురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. సంస్థ బాధ్యులు జంబోజి లింగమూర్తి ఆధ్వర్యంలో సభ్యులు , మహిళలు కోలాటాలతో పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా లింగమూర్తి విద్యార్థులకు నైతిక విలువలు, పెద్దలపై గౌరవం, ఉపాధ్యాయుల పట్ల భక్తితో మెలగడం తదితర అంశాలను వివరించారు.

# జైనూర్ సీఐ రమేష్ జన్మదిన వేడుకలు



**జైనూర్, జూలై 10 (ప్రజా జ్యోతి) :** జైనూర్ మండలంలోని పట్నాపూర్ శ్రీ సిద్దేశ్వర్ సంస్థాన్ యందు జైనూర్ సీఐ రమేష్ జన్మదిన సందర్భంగా సంస్థాన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సీఐ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ కి సాలువతో సంస్థాన్ కమిటీ ఆద్యుక్షుడు కేశవ్ రావు ఇంగిలే శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కేశవరావు దాదా మాట్లాడుతూమరెన్నో ఇలాంటి పుట్టిన రోజులు జరుపుకోవాలని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతిడిటీడీఓ గంగారాం, పట్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ కందారే బాలాజీ, గూడామమడ తాజా మాజీ సర్పంచ్ కుమ్ర కేశవరావు, గ్రామ పటేల్ రంగారావు, సంస్థాన్ కమిటీ కార్యదర్శిలు మగాడే దాదారావు, దుక్రే సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంత్ రామారావు మహారాజ్ 90వ జన్మదిన వేడుకలు



**జైనూర్, జులై 10 (ప్రజా జ్యోతి) :** అఖండ బాల బ్రహ్మచారి జగద్గురు శ్రీ సంత్ రామారావు మహారాజ్ 90వ జన్మదిన వేడుకలను గురువారం మండలంలోని కిషన్ నాయక్ తండ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులు మందిరంలో పూజలు నిర్వహించారు. బంజారా ఆరాధ్య దైవం మహారాజ్ శ్రీ సంత్ తపస్వీ రామారావు మహారాజ్ డాక్టర్ శ్రీ శ్రీ శ్రీ సద్గురు రామారావు మహారాజ్ 90 జయంతి గురువారం సందర్భంగా భారతదేశంలో 12 కోట్ల జనాభా బంజారా లంబాడీ ప్రతి తండాలోని జగదాంబ దేవి మరియు సేవాలాల్ మహారాజ్ లో మందిరాల వద్ద ప్రతి ఇంటి మందర రామారావు మహారాజ్ మ బోగ్ బండార్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిరం పూజారి హరి పవార్ మహదు నాయక్,ఆడే నాందేవ్, కారోబారీ రాథోడ్ మోహన్ డావ్,రాథోడ్ బిల్లు పటేల్ రాథోడ్ తిరుపతి మాన్కరి జాదవ్ కానీరామ్ గేరియా మాజీ సర్పంచ్ దేవిదాస్, పరశురాం,రాథోడ్ రావుజి, జాదవ్ రామ్, దస్సు రతన విష్ణు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కళ్యాణి లక్ష్మీ, షాది ముబారక్
# చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే విజయుడు

- 289 చెక్కులను లబ్ధిదారులకు అందజేత
- ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి స్కీంను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 10:** జోగులంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గం అలంపూర్ చౌరస్తాలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నందు అయిజ, ఇటిక్యాల,ఎర్రవల్లి, రాజోలి మరియు ఉండవెల్లి మండలాలకు చెందిన కళ్యాణి లక్ష్మి షాది ముబారక్ 289 చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు చెక్కులు పంపిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి స్కీం ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి స్కీమ్ ను పేద ప్రజలకు అందేలా నావంతుగా కృషి చేస్తానని అది నాబాధ్యత అని తెలిపారు,ఈ కార్యక్రమంలో వివిధ మండలాల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రజా ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల అభివృద్ధి సూచిక
# వివరాలను పకడ్బందీగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య

**వనపర్తి ప్రతినిధి, జులై 10 (ప్రజా జ్యోతి):** 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రానికి పంపాల్సిన గ్రామపంచాయతీల అభివృద్ధి సూచిక (%భూా×%) వివరాలను పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య ఆదేశించారు. గురువారం గ్రామ పంచాయతీల అభివృద్ధి సూచిక వివరాలు పంపే అంశంపై సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ల అధికారులతో అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రానికి పంపాల్సిన గ్రామపంచాయతీల అభివృద్ధి సూచిక (%భూా×%) వివరాలను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. గ్రామ పంచాయతీల వారీగా మొత్తం నిర్దేశించిన 9 విభాగాలలో పంచాయతీల అభివృద్ధికి సంబంధించి, 147 ఇండికేటర్స్ ను పూర్తి చేసి పంపించాలని సూచించారు. గ్రామస్థాయిలో అభివృద్ధికి సంబంధించిన147 ఇండికేటర్స్ వివరాలను సేకరించి ఎంపీడీవోల లాగిన్ ద్వారా పంపించాల్సి ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, డీఈవో అబ్దుల్ ఘని, జిల్లా పంచాయతీ అధికారి రఘునాథ్, ముఖ్య ప్రణాళిక అధికారి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ స్వయంభూ
# తిమ్మప్ప స్వామి కళ్యాణం



**మల్దకల్ జూలై 10(ప్రజా జ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా శ్రీనివాసుని కళ్యాణం ఘనంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు వేద మంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణాన్ని కనుల పండుగగా నిర్వహించారు.ఐజ పట్టణానికి చెందిన నవీన్ పర్ణిక దంపతులు కళ్యాణం జరిపించారు.ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవాలయం తరపున అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు,చంద్రశేఖర రావు,అర్చకులు మధుసూదనాచారి,రవి,వాల్మీకి పూజారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుటుంబం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన
# జెట్టి నర్సింహా రెడ్డి పై నిప్పులు చెరిగిన కాంగ్రెస్ నాయకులు




**దేవరకద్ర జులై 10 ప్రజా జ్యోతి** దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కుటుంబం పై అనుచిత వాక్యాలు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని మండల కాంగ్రెస్ నాయకులు నిప్పులు చెరిగినారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు 10 సంవత్సరాలలో ఏ ఊరిలో ప్రభుత్వ పనులు ఇసుక అనుమతి తీసుకోని పనులు చేస్తుంటే ఆ గ్రామాల నాయకులను పోలీస్ స్టేషన్ కీ పిలిపించి బెదిరింపులు చేసిన ట్రిప్పుకు 500 వసూలు చేసిన దద్దమ్మ వు నీవు నీతులు మాట్లాడుతున్నావా అని నాయకులు ప్రశ్నించారు. మా ప్రభుత్వం వచ్చాక దేవరకద్ర మండలంలో సుమారు 500 ఇండ్లు మంజూరు చేసాము అని నాయకులు తెలిపారు. మీ మొఖాలకు పదేండ్లలో ఒక డబుల్ బెడ్ రూమ్ 67 ఇండ్లు దేవరకద్ర మండలంలో ఇచ్చారా అని నాయకులు ప్రశ్నించారు. ఫ్లైఓవర్ విషయంలో దేవరకద్ర బిఆర్ఎస్ పార్టీ చేసిన ద్రోహం ఎవరు చేయలేదు, అప్పటి కాంట్రాక్టర్ తో డబ్బులు తిని, కాంట్రాక్టర్ ను డబ్బుల కోసం బెదిరింపులకు పాల్పడిన ఘనులు మీరు అని నాయకులు తెలిపారు. దేవరకద్రకు డిగ్రీ కాలేజీ వచ్చింది అని వాంగామా తో ప్రారంభం చేసి గొప్పలు చెప్పుకున్న బి ఆర్ ఎస్ నాయకులు..తర్వాత అదే డిగ్రీ కాలేజీ వేరే చోటికి తరలిస్తుంటే చోద్యం చూసిన సిగ్గు, శరం లేని బి ఆర్ఎస్ నాయకులు అని వారు అన్నారు. మా ఎమ్మెల్యే గెలిచిన తరువాత డిగ్రీ కాలేజ్ తెచ్చి, ప్రారంభం చేసిన మొనగాడు మా జిఎంఆర్ అని నాయకులు తెలిపారు. బి ఆర్ఎస్ నాయకులు ఇది గమనించారా.. మీరు పదేండ్లు అధికారంలో ఉండి హాజీలాపూర్ లిఫ్ట్ నిధులు తేని దద్దమ్మలు,మీరు చేయలేని పనులను మా ఎమ్మెల్యే గెలిచినా 34 కోట్ల 50లక్షలు నిధులు మరియు ఆర్థిక అనుమతులు తీసుకొచ్చిన ఘనత మాది అని నాయకులు తెలిపారు. నార్లోని కుంట, కోయిల్ సాగర్ లకు ఎలక్షన్స్ కోసం డమ్మీ ప్రొసీండింగ్స్ ఓట్ల కోసం హడావిడిగా తయారు చేసిన ఘనత మీది అని నాయకులు చెప్పారు. మా ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ప్రత్యేక చొరవతో నార్లోని కుంట, నాగన్నపల్లె లకు బిటి రోడ్డు శాంక్షన్ చేస్తే అవి మా హయాంలో చేసాము అని అబద్దాలు చెప్పుకొని తిరుగుతున్నారు. మీవి ఒక బతుకులేనా అని నాయకులు అన్నారు. బిఆర్ఎస్ నాయకులారా.. మీరు హంగు అర్బాటాలతో చౌదర్ పల్లి శివారులో శంకుస్థాపన చేసిన మినీ స్టేడియం ఎక్కడుంది అని నాయకులు ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులారా. ఇది గుర్తుందా.మీ హయాంలో దేవరకద్ర పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ చేస్తామని గొప్పలు చెప్పారు, మరి ఏమైంది, మొదటి కాంట్రాక్టర్ ఎందుకు పారిపోయాడు, మీ లీడర్ల కమీషన్ లకు బెదిరి సగంలో పనులు వదిలి వేసాడని గమనించగలరు, మీ పెద్ద నాయకుల అవినీతి బాగోతం తెలియక మీరు ఎగిసేగిసి పడుతున్నారు, నిజాలు తెలుసుకోవాలి నాయకులు కోరారు. గతంలో ఉన్న ఎస్సై మరియు సీఐ ల తో బెదిరించి బి ఆర్ఎస్ పార్టీలో జాయిన్ అవ్వమని ఒత్తిడి చేయించింది నిజం కాదా, అదేవిదంగా అన్యాయం గా కేసులు పెట్టి కోర్ట్ ల చుట్టూ తిప్పించింది నిజం కాదా, ఎవరు అధికారాన్ని వాడుకొని వీర్రావిగారో జనాలకు బాగా తెలుసు అని నాయకులు అన్నారు. మీ ప్రభుత్వం లో పెద్దచెరువు టెండర్ దక్కించుకొని కాంట్రాక్టర్ పనులు చేపట్టి ఇసుక నిల్వ చేస్తే రాత్రికి రాత్రే ఇసుక కంకర మాయం చేసిన ఘనులు మీరు అని నాయకులు చెప్పారు. దేవరకద్ర మండలంలో కోయిల్ సాగర్, నార్లోని కుంట, గ్రామాలకు సబ్ స్టేషన్ లు శంక్షన్ చేసి, ఆర్థిక అనుమతులు తీసుకొచ్చిన ఘనత మా ఎమ్మెల్యే ది అని నాయకులు అన్నారు. పదేండ్ల మీ ప్రభుత్వం లో దేవరకద్ర మండలానికి ఒక ట్రాన్స్ఫురామ్స్ తీసుకురాని దద్దమాలు మా ఎమ్మెల్యే జిమ్మెర్ ప్రత్యేక చొరవతో 50 ట్రాన్స్ఫురామ్స్ అందచేసిన ఘనత మాది అని నాయకులు అన్నారు. కొందరు సహనం కోల్పోయి కామెంట్లు పెడుతున్నారు, రేపు జరగబోయే పరిణామలకు సిద్ధంగా ఉండాలని నాయకులు కోరారు. ఈ సమావేశంలో దేవరకద్ర మండలం అధ్యక్షుడు అంజల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, హన్మంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు రామాంజనేయులు, మండలం ఒబీసీ అధ్యక్షుడు గోపాల్,సీనియర్ నాయకులు రామ్ పాండు, జగన్ మెహన్ రెడ్డి,రాఘవులు, సాయి, చెన్నకేశవులు, కిరణ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు, రామాంజనేయులు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని
# దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే దంపతులు



**దేవరకద్ర జులై 10 ప్రజా జ్యోతి** గురు పౌర్ణమి సందర్భంగా గురువారము తిరుమల తిరుపతి దేవాలయంలో ప్రత్యక్ష దైవమైన వెంకటేశ్వర స్వామిని స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజలు అందరు కూడా క్షేమంగా ఉండాలని ఆయన మనసారా స్వామివారిని వేడుకున్నారు. తదుపరి తిరుమల సన్నిధిలో ఉన్న గజరాజుతో ఆల దంపతులు సెల్ఫీ ఫోటో దిగారు.

# గురు పౌర్ణమి రోజు గురు స్వామికి సన్మానం



**దేవరకద్ర జులై 10 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో గురువారము గురు పౌర్ణమి సందర్భంగా అజ్ఞానము అనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును పంచే అందరికీ మారదర్శకుడు గురువు అయినా గురు స్వామి కర్ణం రాజుకు గురు స్వాములు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు బాలరాజు యాదయ్య అంజి గురుస్వామి రామ్ రెడ్డి నారాయణ రాకేష్ తదితరు స్వాములు పాల్గొన్నారు.

# శిశు గృహలోని శిశువుల ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ వహించాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ జూలై 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** శిశు గృహ లోని శిశువుల ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు గురువారం జిల్లా కేంద్రంలో మెట్టుగడ్డ సమీపంలో ఉన్న చిల్డ్రన్ హోమ్ నిర్మాణం లో ఉన్న కొత్త భవనాన్ని, శిశు గృహ, డైట్ కాలేజీ లో నిర్మాణంలో ఉన్న కొత్త భవనం నిర్మాణమును ఎగ్జిబిషన్ ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న చిల్డ్రన్ హోమ్ భవనాన్ని పరిశీలించి భవనం నిర్మాణం ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. చిల్డ్రన్ హోమ్ భవనం ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. శిశుగృహ ను సందర్శించారు. శిశు గృహ లో మెనూ ప్రకారం ఆహారం లేక పోవడం గమనించి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శిశు గృహ లోని పిల్లలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని శిశు గృహ లోని శిశువులు, బాలల సంరక్షణలో విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్య సంరక్షణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించారధని అన్నారు. మెనూ ప్రకారం ఆహారం అందించాలని సూచించారు. చిన్నారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు ఇంటి వాతావరణంలో పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శిశుగృహలోని ప్రత్యేక అవసరాలు అందిస్తున్నట్లు వివరించారు. ఫిజియోథెరఫి సేవలు అందిస్తున్నారా. ఫిజియోథెరఫి సేవలు అందిస్తున్నామని కలెక్టర్ కు వివరించారు. చిన్నారులు ఆహ్లాదకర వాతావరణంలో పెరిగేందుకు పార్కును పరిశీలించి ప్రతిరోజు పిల్లల్ని పార్క్ లో ఆడించాలని తెలిపారు. పిల్లలకు ఉపయోగపడే ఆటలు ఆడించాలని అన్నారు. ప్రతి ఒక్క చిన్నారి ఆరోగ్య వివరాలు సేకరించి వారికి సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం డైట్ కాలేజీలో నూతన భవన నిర్మాణాన్ని పరిశీలించి నిర్మాణ పనుల ప్రగతి తెలుసుకున్నారు. డైట్ కళాశాల విద్యార్థినిలు ఏర్పాటు చేసిన ఒక రోజు ఎగ్జిబిషన్ కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా మహిళా, శిశు, వయో వృద్దులు, దివ్యాం గుల సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**అడ్డాకుల. జులై 10 (ప్రజా జ్యోతి)** మూసాపేట మండలం అచ్చయ్య పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బోయిని చంద్రశేఖర్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు గురువారం మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కుసుమ కుమార్, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గంలో తాను చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేస్తున్న చిల్లర రాజకీయాలు నచ్చక కాంగ్రెస్ పార్టీలో చేరారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కందూరు నాగిరెడ్డి, మూసాపేట మండల అధ్యక్షులు శెట్టి శేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాకు ఉత్తమ సేవలందించిన
# అధికారి రమేష్ బాబుకు ఘనంగా వీడ్కోలు సన్మానం



**గద్వాల జూలై10(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లాకు ఉత్తమ సేవలందించిన అధికారి రమేష్ బాబు అని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అభినందించారు. గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా బీసీ, ఎస్సీ, మైనారిటీ సంక్షేమ అధికారి మరియు ఎన్నికల స్వీప్ నోడల్ అధికారిగా విశేష సేవలందించిన ఈ.డి.ఎస్సీ రమేష్ బాబు హైదరాబాద్‌కు బదిలీ అయిన నేపథ్యంలో, ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రమేష్ బాబు అత్యంత నిబద్ధతతో, క్రమశిక్షణతో, సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ, బీసీ, ఎస్సీ, మైనారిటీ సంక్షేమ పథకాలను ప్రజల వరకు విజయవంతంగా చేరవేయడంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. ఎన్నికల సమయంలో స్వీప్ నోడల్ అధికారిగా తనదైన శైలిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టి, ఓటర్లలో చైతన్యం కలిగించి, ఓటింగ్ శాతం పెరగడానికి అందించిన కృషి ప్రశంసనీయమని తెలిపారు.ఆయన అనుభవం,పాలనాపరమైన నైపుణ్యం జిల్లాకు ఎంతో మేలు చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన చేపట్టే బాధ్యతల్లో విజయం కలగాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,డీపీఓ నాగేంద్రం,ఎస్సీ సంక్షేమ అధికారి నిశిత,ఎల్.డి.యం శ్రీనివాస రావు, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వార్డెన్స్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కమిటీల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలి

- మండల, గ్రామ, బూతు స్థాయి కమిటీల ఏర్పాటు
- కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి




**వనపర్తి ప్రతినిధి, జులై 10 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లావ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ మండలంలోనూ త్వరితగతిన మండల, గ్రామ, బూతు స్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా మహిళా ప్రత్యేక సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని గ్రామాలలో పూర్తిస్థాయిలో అమలయ్యేందుకు మహిళలు కృషి చేయాలని ఆమె సూచించారు. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో స్వయం ఉపాధి కోసం అనేక అవకాశాలు ఉన్నాయని వినియోగించుకోవాలని ఆమె అన్నారు. గ్రామాలలో ముందుకెళ్లాలంటే ముందుగా కమిటీలు పూర్తి చేసుకోవాలని, కమిటీల ఏర్పాటు పై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని సూచించారు. రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘాలకు ప్రధాన పాత్ర ఉంటుందని ప్రతి ఒక్కరూ చురుగ్గా పాల్గొనాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి మహిళకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముడావతు అనిత, చిన్నంబావి అధ్యక్షురాలు అనూష, ఆత్మకూర్ అధ్యక్షురాలు విజయ, వనపర్తి మాజీ కౌన్సిలర్లు రమాదేవి పద్మ, విజయ లక్ష్మి, జయసుధ, సత్యమ్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన మాజీ ఎంపీటీసీ

**దేవరకద్ర జులై 10 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబును మాజీ ఎంపిటిసి డాక్టరేట్ అవార్డు పొందిన వెంకట రాములు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తాము అన్ని విధాలుగా అధికారులకు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా అధికారి సీత నాయక్ ని కూడా శాలువా తో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బాలరాజు చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సు దరఖాస్తులను
# పరిష్కరించడంలో వేగం పెంచాలి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు

**వనపర్తి ప్రతినిధి, జులై 10 (ప్రజా జ్యోతి):** భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తహసీల్దార్లు ఆదేశించారు.



గురువారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ నుండి తహశీల్దార్లతో రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా ఎన్ని దరఖాస్తులు పరిష్కారమయ్యాయి ఇంకా ఎన్ని పెండింగ్లో ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలని ఆదేశించారు. ఆగస్టు 15 నాటికి ఏ ఒక్క దరఖాస్తు పెండింగ్ లేకుండా చూసుకోవాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. అందువల్ల వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేసుకొని అవసరమైన వారికి వెంటనే నోటీసులు పంపించాలని సూచించారు. ప్రజలు దరఖాస్తు చేసిన సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని, నూతన భూభారతి చట్టం మేరకు సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సిందిగా సూచించారు. చాలా దరఖాస్తులు తహసిల్దార్ లాగిన్ లోనే పరిష్కరించవచ్చని వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఆర్డీఓ లాగిన్ కు ఆర్డీఓ కు మిగిలినవి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు. అన్ని దరఖాస్తులకు తప్పకుండా రికార్డులు పెట్టాలని, ఒకవేళ ఏదైనా దరఖాస్తును తిరస్కరించాల్సి ఉంటే స్పీకింగ్ ఆర్డర్ ద్వారా తిరస్కరించి దరఖాస్తు దారుకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులను పరిష్కరించే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. అదేవిధంగా నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం కొరకు అర్హులైన కుటుంబాల నుంచి వేగంగా దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డి సెక్షన్ సూపరింటెంట్ మదన్, ఏవో భాను ప్రకాష్, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో క్యు ఎయల్ఆర్‌పై
# ఓరియంటేషన్ ముగింపు కార్యక్రమం



**హసన్ పర్తి, జులై-10(ప్రజాజ్యోతి) :** కిట్స్ వరంగల్ క్యాంపస్, డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ & హ్యూమానిటీస్ విభాగం యొక్క మ్యాథమెటిక్స్ ఫ్యాకల్టీ సభ్యుల కోసం "క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ అండ్ లాజికల్ రీజనింగ్ (క్యుఎయల్ఆర్)"పై మూడు రోజుల ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను ట్రైనింగ్ & ప్లేస్మెంట్ ఆఫీస్ సహకారంతో జూలై 7 నుండి 9, 2025 వరకు విజయవంతంగా నిర్వహించబడింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో క్యు ఎ యల్ ఆర్ యొక్క ప్రాముఖ్యత మరియు అనువర్తనాలను హైలైట్ చేశారు. పరిమాణాత్మక ఆప్టిట్యూడ్ మరియు లాజికల్ రీజనింగ్ అనేవి జీవితంలోని వివిధ అంశాలలో వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చే ముఖ్యమైన నైపుణ్యాలు. ఈ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా, వ్యక్తులు తమ సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంచుకోవచ్చు, విమర్శనాత్మకంగా ఆలోచించవచ్చు. అంతే కాకుండా విషయ పరిజ్ఞాన సమాచారంతో కూడిన విజయ వంత నిర్ణయాలు తీసుకోవచ్చు. వారి వ్యక్తిగత మరియు వృత్తిపరమైన జీవితాల్లో విజయం సాధించడానికి ఈ నైపుణ్యాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని మేము అధ్యాపకులను మరియు విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాము అని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి.నారాయణ రెడ్డి గారు అండ్ ఫార్మర్ హుస్నాబాద్ యంయల్ ఏ & కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ గారు సంయుక్తంగా గణిత శాస్త్ర ఫ్యాకల్టీ సభ్యుల నీ & ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీస్ ట్రెయినర్స్ నీ అభినందించారు. ఈ ముగింపు కార్యక్రమంలో, విద్యా వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ కె.వేణుమాధవ్, వివిధ విభాగాల డీన్‌లు అండ్ విభాగాధిపతులు, ఎం అండ్ హెచ్ విభాగాధిపతి డాక్టర్ కె.శివశంకర్, శిక్షణ & ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ టి.చంద్రబాయి, ఎం అండ్ హెచ్ విభాగ అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.మంజులతా దేవి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ పిఆర్ఓ డాక్టర్ డి.ప్రభాకరా చారి, టి అండ్ పి కార్యాలయం నుండి బోధకులు గా డి. శరత్, జి.ధనుష్ మరియు పి. సింధూర, అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

**– బీసీ డిక్లరేషన్ను ప్రభుత్వం అమలు చేయాలి – ఈనెల 15న ఇందిరా పార్క్ వద్ద బీసీల మహా ధర్నా – బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం రాష్ట్ర నాయకులు**





**ఎల్కతుర్తి జులై 10 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకార స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు చట్ట బద్ధత కల్పించాలని బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గడిల కుమార్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సంఘం జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య, ప్రధాన కార్యదర్శి ప్రణీత్ చందర్లు ఎల్కతుర్తిలో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి బీసీపీఎఫ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ముందు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి ప్రభుత్వము గద్దెనెక్కి కాలయాపన చేస్తుందన్నారు. పార్టీ తరుపున రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం బీసీలను మోసం చేయడమేనన్నారు. 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాత స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని, 33శాతం మహిళ రిజర్వేషన్లలో కూడా బీసీ మహిళలకు ఇవ్వాలని, మాట తప్పి జీవోల ద్వారా ఎన్నికలు నిర్వహిస్తే బీసీ వర్గాల ఆగ్రహానికి గురికాకతప్పదని హెచ్చరించారు. స్టేట్ కార్పోరేషన్ చైర్మన్లలో 42శాతం బీసీలకు ఇవ్వాలన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయని పక్షంలో పార్టీలకు అతీతంగా బీసీ ప్రజాప్రతినిధులతో పాటు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 15న ఇందిరాపార్క్ వద్ద వార్డు మెంబర్ మొదలుకొని ఎమ్మెల్యే, ఎంపీల వరకు బీసీ ప్రజాప్రతినిధులు, సంఘాలు, అన్ని పార్టీలతో కలిపి ఆందోళన నిర్వహిస్తామన్నారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే సకల జనుల సమ్మె తరహాలో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం బీసీల మహా ధర్నా పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సుప్ప ప్రకాశ్, వల్లూరి వీరేశ్, నవీన్ సాగర్, రాజేశ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తంగెడ నగేశ్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, నాయకులు మునిగడప శేషగిరి, చెవుల కొమురయ్య, స్థానిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# సమగ్ర ప్రగతిశీల విద్యా విధానం అమలు చేయాలి

**– ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకమైన ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలి**
**– డిప్యూటీ తాసిల్దార్ బద్రు నాయక్‌కు వినతిపత్రం అందజేసిన బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ నాయకులు బొంకూరి రాజు**



**ఎల్కతుర్తి జులై 10 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డిప్యూటీ తాసిల్దార్ భద్రు నాయక్ కు బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ నాయకులు వినతి పత్రం అందించారు తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 26 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో చదువుతున్న పాఠశాలకు దూరంగా నివాసం ఉంటున్న వారే ఉన్నారు విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ప్రత్యేకమైన ఆ పాఠశాలకు సొంతదైన ప్రభుత్వ ఉచిత బస్సు సౌకర్యాన్ని విద్యార్థులకు కల్పించాలి ప్రతి నాలుగు గ్రామాలకు సెక్టార్ గా విభజించి ఆధనూతన సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాల నిర్మించి సెమి రెసిడెన్షియల్ ఏర్పాటు చేసి కామన్ విద్యా విధానాన్ని అమలు చేయాలి ఒక దేశ భవిష్యత్తు దాని తరగతి గదుల్లోనే నిర్మించబడుతుంది ఈ ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైనది విద్య మాత్రమే కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు సింహ భాగం బడ్జెట్ కేటాయింపులు చేసి ప్రభుత్వ పాఠశాలల సమగ్ర అభివృద్ధికి పాటుపడాలి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక బస్సు చొప్పున ఏర్పాటు చేసి బడిబాటకు తీసుకెళ్లాలి తప్పకుండా ఈ డిమాండ్ ను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొంకూరి రాజు ఎర్ర ప్రకాష్ మారుపాక రవి అరుణ్ మొండయ్య తిరుపతి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అలరిస్తున్న పగటి వేషగాళ్ల కళ ప్రదర్శనలు

**అలరిస్తున్న పగటి వేషగాళ్ల కళ ప్రదర్శనలు**



**రాయపర్తి జూలై 10 ప్రజాజ్యోతి :** గ్రామీణ కళలు అంతరించిపోతున్న నేపథ్యంలో కూడా మేము ఉన్నాము అంటూ వారి కళలను ప్రదర్శిస్తూ జీవనం సాగిస్తున్న పగటి వేష గాళ్ల ప్రదర్శనలు రాయపర్తి మండల కేంద్రంలో గురువారం దర్శనమిచ్చాయి. ఈకళ ప్రదర్శనలు మండల ప్రజలు ఆనందంతో తిలకించారు. ఈ సందర్భంగా పగటి వేసగాళ్లు కందుకూరి నరసింహ, పత్రి జానకి లుమాట్లాడుతూ తాము తమ పూర్వీకుల నుండి నేర్చుకున్న విద్యను గ్రామాలలో ప్రదర్శిస్తూ జీవనం సాగిస్తున్నామని అన్నారు. తమకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని కులవృత్తిని నమ్ముకునే జీవిస్తున్నామని ప్రభుత్వం తమను ఆదరించి సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. తాము తమ కుటుంబాల సభ్యులము గ్రామాలలో తిరిగి పగటి వేషాలను వేసి ప్రజలను అలరిస్తూ విరాళాలు తీసుకుంటున్నామని దీంతో తమ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఐదు రోజులు గ్రామాలలో వివిధ రకాల వేషాలను వేస్తున్నామని మొదటి రోజు పకీర్ వేషధారణ రెండవ రోజు లంబాడి వేషం మూడవరోజు బ్రహ్మంగారు కాలిక వేషాలను నాలుగవ రోజు మహిషాసుర వేషము 5వ రోజు బేతాళ శూర్పణక వేశాలను వేసి ప్రజలిచ్చే సొమ్ముతో జీవనం కొనసాగిస్తున్నామన్నారు. గ్రామీణ కళాకారులను ప్రభుత్వం ఆదరించాలని కోరారు. ఒకప్పుడు గ్రామాలలో ప్రజలను చైతన్యవంతులను చేసిన గ్రామీణ కళలు నేడు కనుమరుగయ్యాయి. ఆదరణ లేక ప్రభుత్వ సహాయం అందక గ్రామీణ కలలు కుల వృత్తులు నేడు అంతరించిపోతున్నాయి. ప్రభుత్వం ఆనాటి కుల వృత్తులను కళాకారులను ప్రోత్సహించాలని కళాకారులు కోరుతున్నారు. రోజురోజుకు కలలు అంతరించిపోవడంతో పొట్టకూటికోసం ఇతర వృత్తులను ఆశ్రయిస్తున్నారు. గ్రామాలను విడిచి పట్టణాలకు చేరుకుంటున్నారు. ఆనాటి కాలంలో ప్రతి కులానికి ఉప కులాలు ఉండేవి, వారు సింధు ,యక్షగానం, చిరుతల రామాయణం, గొల్ల కథలు, సాధన షూరులు, మంద హెచ్చులోళ్ళు, గంగిరెద్దులవారు జంగాల, తోలుబొమ్మలాటలు, ఒగ్గు కళాకారులు ఇలా ఎంతోమంది గ్రామాలలో వారి కలలను ప్రదర్శించి జీవనాన్ని వెల్లదీసుకునేవారు,కుటుంబాలను పోషించుకునేవారు. గ్రామాలలో టీవీలు సినిమాలు సీరియల్ ల ప్రభావంతో గ్రామాలలో కలలు ఆదరించకపోవడంతో వేరే వృత్తులను ఆశ్రయిస్తున్నారు. కుటుంబాలను పోషిస్తున్నారు. ఈ క్రమంలో తమ కుల వృత్తులను ప్రభుత్వం ఆదరించి సంక్షేమ పథకాలను అమలు చేసి న్యాయం చేయాలని కోరుతున్నారు. కనుమరుగవుతున్న గ్రామీణ కళారూపాలను ఆదరించాలని కోరారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన
# కొయ్యడ పృద్వి కుమార్



**రఘునాథపల్లి, జులై 10(ప్రజాజ్యోతి) :** రఘునాథపల్లి మండల కేంద్రంలోని చెందిన కడారి నరేష్ ప్రమాదవశాత్తు గతవారం యాక్సిడెంట్లో మరణించగా వారి కుటుంబానికి మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొయ్యడ ప్రభాకర్ లక్ష్మి రెండవ తనయుడు కొయ్యడ పృద్వి కుమార్ (ఎల్ ఎల్ బి)గురువారం కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందించి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని అందించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిరు ప్రవీణ్,కడారి నాగేష్,కడారి వెంకటయ్య, కడారి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు



**టేకుమట్ల జులై 10 ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలో తెలంగాణ ఆర్ఎంపి %ఇ% పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమిటీ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు భాస్కర్ అధ్యక్షతన జరిగింది,ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కత్తి సంపత్ హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వర్ష కాలం వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అప్రమత్తంగా ఉండాలని పరిమితికి మించి వైద్యం చేయరాదని ఫస్ట్ ఎయిడ్ చికిత్స చేసి ప్రభుత్వఆసుపత్రులకు పంపించాలనిసూచించారు,గతంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపీ లకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ జారీ చేసిఉపాధికల్పిస్తామన్న జీవోను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టిలో ఉందనిగ్రామీణప్రాంతంలో ఉన్న వైద్యులకు గుర్తింపు తో పాటు ఉపాధి కల్పించాలనె, ఆలోచనలో ఉన్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణరావుఅన్నారనితెలిపారు.ప్రజలకుఅందుబాటులో ఉంటూ ప్రథమ చికిత్సఅందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి%ఇ%పిఎంపి జిల్లా,మండల వైద్యులు గొల్లపెల్లి సంతోష్,కోతుల రవీందర్,మ్యాదరి నరేష్, పెంట రంజిత్, మాచర్ల ఓదెలు,సోమ రమేష్,నరేంద్రచారి, ఎండి మక్బుల్, రవీందర్రావు,శ్రీనివాస్, పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

**– పార్టీ మండలాధ్యక్షులు రజనీకుమార్**



**హసన్ పర్తి, జులై-10(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండల అధ్యక్షుడు బండి రజినికుమార్ అధ్యక్షతన హసన్ పర్తి మండలంలోని సిద్దాపూర్, బైరన్ పల్లి, హెచ్ సి ఎన్ తండా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జగిరినది. ఈ సందర్భంగా హసన్ పర్తి బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జి కందుకూరి చంద్రమోహన్ మరియు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజినికుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాడమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో కార్యకర్తలు సమన్వయం తో పనిచేయాలని, బిఆర్ఎస్ పార్టీకి విధేయుడిగా పార్టీ కష్టకాలంలో పని చేసిన నాయకులను ఎం పి టి సి, జెడ్పిటిసి లుగా, సర్పంచులు గా గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలొ బైరన్ పల్లి,తండా ఇంచార్జి 2వ డివిజన్ కార్పొరేటర్ లవుడ్యా రవినాయక్, సిద్దాపూర్ ఇంఛార్జి 65 కార్పొరేటర్ దివ్య రాజు నాయక్, నద్దునూరి నాగరాజు, కెయు ఇంచార్జి జట్టి రాజేందర్, బొమ్మగాని వెంకటేష్ గౌడ్, సిద్దాపూర్, బైరన్ పల్లి మాజీ సర్పంచులు గడ్డం ఈశ్వరి, మాజీ సర్పంచ్ కుందురు సాంబారెడ్డి, మాజీ ఎంపీటీసీ లు సారంగపాణి, కుమారస్వామి, గ్రామ అధ్యక్షులు బొక్క జనార్దన్, మధుకర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ములకలపెల్లి జయశంకర్, శ్రీనివాస్ రెడ్డి, పిడుగు రాజేందర్, కావాటి రాజేందర్, యకుబ్ పాషా ,యూత్ అధ్యక్షుడు సూదుల దేవేందర్ రెడీ, కవేటి నాగరాజు, రఫీ,కుమార్, తండా మాజీ సర్పంచ్ మొగిలి, మాజీ డైరెక్టర్ రాజు నాయక్ ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు



**ఆత్మకూరు, జులై 10 (ప్రజాజ్యోతి) :** మృతుని కుటుంబాన్ని బీజేపీ నాయకులు పరామర్శించారు. ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి చిన్న తాత రామచేంద్ర రెడ్డి దశ దినకర్మకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసరు విజయ చందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను, వారి కుమారుడు శ్రీనివాస్ రెడ్డి ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపినారు. బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, 15వ డివిజన్ అధ్యక్షుడు లేదళ్ల ప్రభాకర్, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గట్టు వేణు గౌడ్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, బిజెపి మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, మండల కార్యదర్శి వజ్ర రవికుమార్, బూత్ అధ్యక్షులు వేముల సురేష్, రత్నాకర్, ఉప్పుగల శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నోట్ బుక్స్ పంపిణీ చేసిన అంబేద్కర్ పూలే మహాజన సంఘం జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న



**మరిపెడ, జులై 10 (ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని చోక్లా తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న ఆధ్వర్యంలో, చోక్లా తండ,మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న, విద్యార్థిని, విద్యార్థులకు అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న,నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చోక్లా తండ స్కూల్ హెచ్ఎం జగన్,టీచర్ అరుణ , అంబేద్కర్ పూలే మహాజన సంఘం కమిటీ సభ్యులు చింత దిలీప్,గంగుల వెంకటేష్,విద్యార్థిని,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బడిబాట పట్టాలంటే ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

**– తాసిల్దార్‌కు వినతి పత్రం – రాయపర్తి మండల బీసీ ఎస్సీ ఎస్టీ రాజ్యాధికార జే ఏ సీ**



**రాయపర్తి జూలై 10 ప్రజాజ్యోతి :** తెలంగాణలో బీసీ ,ఎస్సీ, ఎస్టీ రైట్స్ ,రాజ్యాధికార సాధన జే ఏ సీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు విద్యార్థులు బడిబాట పట్టాలంటే ఆర్టీసీ ఉచిత బస్సులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ రాయపర్తి తహసిల్దార్ కు రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి సరైన రవాణా సౌకర్యాలు లేక గ్రామీణ ఏజెన్సీ ప్రాంతాల్లో అనేక ఇబ్బందులు గురవుతున్న కారణం చేత ప్రభుత్వమే వారికి పాఠశాల వారీగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ. రాయపర్తి తాసిల్దార్ కి గురువారం రిప్రజెంటేషన్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ డిమాండ్ వెంటనే నెరవేర్చకపోతే త్వరలో భారీ ధర్నాకు సిద్ధమవుతామని రాయపర్తి మండలం వరంగల్ జిల్లా బీసీ ఎస్టీ ఎస్సీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీనాయకులు బూడిద సునీల్, గారే వెంకటస్వామి, ఏల్పుగొండ గణేష్, గద్దల శ్రీకాంత్, గారే మహేందర్, ఏల్పుగొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన గుర్రపు నాగరాజుగౌడ్



**టేకుమట్ల జులై 10 ప్రజాజ్యోతి :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన రామచందర్ రావును టేకుమట్ల మండల బిజెపి అధ్యక్షులు గుర్రపు నాగరాజు నాయకత్వంలో బిజెపి నాయకులను బుధవారం హైద్రాబాదులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి.. శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి గ్రామస్థాయి నుండి బిజెపిని పటిష్టం చేయాలని గుర్రపు నాగరాజుగౌడ్ కు రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సూచించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుని వలె పని చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల బిజెపి అధ్యక్షుడు దేశెట్టి గోపాల్,బిజెపి సీనియర్ నాయకుడు కుర సురేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు బండారి సమ్మయ్య,గాజుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడపల్లి(రాంపూర్) శ్రీశ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు..





**వరంగల్,జూలై10(ప్రజాజ్యోతి):** నల్లబెల్లి మండలంలోని మేడపల్లి(రాంపూర్)గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ శివశక్తి పీఠం చారిటబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ శివ సాంబరాజు గురూజీ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం నవగ్రహోమము గణపతి లక్ష్మీ హోమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ..ఎంతో మహిమగల బ్రహ్మ సూత్రం గల శివాలయంలో స్వామివారికి అభిషేకం మహాకళిశాభిషేకం రుద్ర హోమం గణపతి హోమం లక్ష్మి హోమం నిర్వహించుకున్న భక్తులందరికీ శ్రీ రాజరాజేశ్వర స్వామి కృప కటాక్షాలు ఎప్పటికి ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ఎంపీ కడియం కావ్యకు చండీయాగ ఆహ్వానం



**వరంగల్, జులై 10 (ప్రజాజ్యోతి) :** ఈ నెల 14,15,16 తేదీలలో హైదరాబాద్ లో ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే పంచ కుండాత్మక చండీ కుబేర పాశుపత యాగానికి హాజరవ్వాలంటూ జిల్లా కార్యవర్గం గురువారం వరంగల్ ఎంపీ కడియం కావ్య ను ఆహ్వానించారు. ఈ మేరకు ఆహ్వాన పత్రిక ను అందజేశారు. యాగ నిర్వహణ, ఏర్పాట్లు, తదితర అంశాలపై ఎంపీ కి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. లోక కళ్యనార్థం యాగం నిర్వహించడం శుభ పరిణామం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. తాను తప్పకుండా హాజరవుతానని ఆమె పేర్కొన్నారు. ఎంపీ నీ కలిసిన వారిలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు గణేష్ కుమార్, కోశాధికారి కొలనుపాక వీరమల్లయ్య, ఉపాధ్యక్షులు లక్ష్మీకాంత్ శర్మ, తదితరులు ఉన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ చరిత్రలో నిలుస్తుంది

### బహిరంగ సభకు ప్రతి కార్యకర్త కథానాయకుడు కావాలి

### మండలం నుండి 5 నుండి 6 మంది తరలిరావాలి: ఎమ్మెల్యే మందుల సామెల్

తుంగతుర్తి, జులై 10,(ప్రజా జ్యోతి): తిరుమలగిరి లో ఈ నెల 14 న సీఎం రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించడం రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 మాసాల్లో నే అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇస్తుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గంలో రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించనుండటం నియోజకవర్గ ప్రజలకే గర్వకారణమన్నారు. పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు.గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డుల లో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు.ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, తో పాటు ప్రజాపాలనలో అనేక సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.భారీ బహిరంగ సభకు గ్రామస్థాయి నుంచి పార్టీ అభిమానులు, నాయకులు కార్యకర్తలు భారీగా బయలుదేరి సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కథానాయకుడిగా



మారి అధిక సంఖ్యలో ప్రజలను తరలించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, దేవాలయ చైర్మన్ ఎనగందుల సంజీవ, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్,జిల్లా నాయకులు రేగటి రవి, యువజన నాయకులు పెద్ద బోయిన అజయ్, కొండ రాజు,గంగరాజు,నల్లు రామచంద్రారెడ్డి, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, మారబోయిన వెంకటయ్య, రేగటి వెంకటేష్, దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, రుద్ర రామచంద్రు, మంగళపల్లి నాగరాజు,అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్తీ పాల గుట్టు రట్టు చేసిన రూరల్ పోలీస్ అధికారులు

భువనగిరి రూరల్, జులై 10(ప్రజాజ్యోతి): గురువారం,ఉదయం 6:00 గంటల ప్రాంతంలో భువనగిరి రూరల్ పిఎస్,సబ్ ఇన్స్పెక్టర్ అనిల్,కి సమాచారం అందడంతో,భువనగిరి మండలం లోని,మన్నెవారి పంపు గ్రామంలోకి వెళ్లి తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు.తనిఖీలలో సామల,సత్తిరెడ్డి తన ఇంటి వద్ద కల్తీ



పాలను తయారు చేసి,విక్రయిస్తున్నట్లు బయటపడింది.ఘటన స్థలంలో,మొత్తం 80 లీటర్ల కల్తీ పాలు,5 కిలోల ధోల్పూర్ ఫ్రెష్ స్కిమ్డ్ మిల్క్ పౌడర్ పాకెట్లు, 500,మిల్లీలీటర్ల హైడ్రోజన్ పెరాక్సైడ్,400 మిల్లీలీటర్ల ఎసిటిక్ యాసిడ్ స్వాధీనం చేసుకున్నారు.సామల సత్తిరెడ్డి ఈ కల్తీ పాలను హైదరా బాదుకు,తరలిస్తూ పాల వ్యాపారం చేస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో భువనగిరి,మండల పరిధిలో ఎవరైనా కల్తీ పాలను తయారు చేస్తే వారి మీద పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.

## హైకోర్టు ఇచ్చిన గడువుకు ముందే బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పొనుగోటి రంగా

మునగాల జులై 10(ప్రజా జ్యోతి):- తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను 2025 సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలన్న తెలంగాణ హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, ఈ తీర్పు బీసీ రిజ ర్వేషన్ల పెంపునకు ఎటువంటి అడ్డంకి కాదని, రాష్ట్ర



ప్రభుత్వానికి ఈ అంశంపై చర్యలు తీసుకునేందుకు తగిన సమయం లభించిందని తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పొనుగోటి రంగా ఒక ప్రకటనలో హైకోర్టు తీర్పుపై స్పందించారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వే షన్ లను 42% పెంచడానికి నెల రోజుల సమయం సరిపోతుందని, బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచకుండా ఎన్నికలకు వెళితే బీసీలు ఎట్టి పరిస్థితుల్లో సహించరని, పార్టీ పరంగా 42 శాతం టికెట్లు ఇస్తామని ప్రకటిస్తున్నారనీ ఇలా వివాదాస్పదమైన ప్రకటనలు జారీ చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. వాస్తవంగా రాజ్యాంగ ప్రకారం స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని, కేంద్రంపై నెట్టి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందనీ, 73-74వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి6 ప్ర కారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన అధికారం ఇచ్చిం దన్నారు. ఇప్పటికైనా బీసీల విషయంలో రాజకీయాలు చేయకుండా చిత్తశుద్ధితో రేపటి నుండే రిజర్వేషన్ల పెంపుపై కార్యాచరణ మొదలు పెట్టా లని ఆయన డిమాండ్ చేశారు.

## ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ పనులకు విస్తరించాలి: వైవి

నడిగూడెం, జులై 10, ప్రజా జ్యోతి:



యూపీఏ వన్ ప్రభుత్వంలో, వామపక్షాలు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని, కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందని, దీనికి వ్యతిరేకంగా రైతాంగాన్ని, కూలీలను సమీకరించి సమరశీల పోరాటాల నిర్వహించనున్నట్లు రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు తెలిపారు. ఉపాధి హామీ పనులతో చేపట్టిన పంట కాలువలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పనులకు విస్తరించి దేశానికి వెన్నెముక అయిన రైతాంగాన్ని కాపాడాలని, సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు పరిశ్రమ హోదా కల్పించి, ఎన్నికలకు ముందు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీల మేరకు రుణ విముక్తులను చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### డప్పు కళాకారులకు సౌండ్ బాక్స్ అందజేసిన ఝాన్సీ రాజిరెడ్డి

తుంగతుర్తి, జులై 10,(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని వెంపటి గ్రామ ఎస్సీ కాలనీ డప్పు కళాకారులకు దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కామ్రేడ్ దాయం విక్రం రెడ్డి జ్ఞాపకార్థం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజిరెడ్డి సుమారు



రూ.25 వేల విలువ కలిగిన సౌండ్ బాక్స్ ను కాలనీ పెద్దల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ...నాడు దాయం విక్రం రెడ్డి ప్రజా ప్రతినిధిగా గ్రామాన్ని ఎంతో అభివృద్ధి పరచడమే కాకుండా, ఎస్సీ కొత్త కాలనీ రూపు దాల్చడానికి బీజం వేసి ఈ యొక్క కాలనీ అభివృద్ధికి ఎంతో దోహదం చేశారని అన్నారు. అదే విక్రం రెడ్డి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని రాజకీయంలో కొనసాగుతూ తన తాత రాజిరెడ్డి పేరు మీద చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఎంతోమందికి సహాయ సహకారం అందిస్తున్నారని తెలియజేస్తూ ఆ కుటుంబానికి ఎస్సీ కాలనీ ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని భరోసానిస్తూ, అడగగానే డబ్బు కళాకారులకు సౌండ్ బాక్స్ ను అందజేసిన ఝాన్సీ రాజిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# టీబీ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి

**అక్టోబర్ 2నాటికి నల్లగొండను క్షయ (టిబి)రహిత జిల్లాగా మార్చేందుకు కృషిచేయాలి**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**మిర్యాలగూడలో టిబి ముక్త్ భారత్ అభియాన్ సమావేశం**

**20లక్షల ఏఐ ఎక్స్ రే మిషన్ అందించిన మిల్లర్స్ కు అభినందన**





మిర్యాలగూడ, జులై 10(ప్రజాజ్యోతి): నల్గొండ జిల్లాను టిబి ( క్షయ) రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సవాల్ గా తీసుకోని కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో టి బి ముక్త్ భారత్ అభియాన్ పై ఏర్పాటు చేసిన సమీక్షసమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంకేతికత అంతగా అభివృద్ధి చెందని రోజుల్లోనే మన దేశంలో కమ్యూనిటీ సహకారంతో అంటువ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొని పార ద్రోలిన ఘనత వైద్య ఆరోగ్యశాఖకుఉ ఒదన్నారు.దీన్ని దృష్టిలో ఉంచుకొని టీబి ని సైతం జిల్లా నుండి పూర్తిగా నిర్మూలించేందుకు ఒక సవాల్ గా స్వీకరిం చాలన్నారు. ఈ విషయం లో వైద్య ఆరోగ్యశాఖ తోపాటు, సంబంధిత శాఖలు కృషి చేయాలని కోరారు.వైద్యఆరోగ్యశాఖలో పనిచేస్తున్న డాక్టర్లు, సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు విధులను సాధారణ పద్ధతిలో నిర్వర్తించకుండా, గుర్తింపు వచ్చేలాపనిచేయాలన్నారు. అక్టోబర్ 2 నాటికి క్షయ రహిత నల్గొండగా దిద్దేందు కు కృషి చేయాలన్నారు. ఇందులో భాగంగా ఆశా ఏఎన్ఎంలు గ్రామాలకు వెళ్లి ప్రజలకు టి బి పట్ల అవగాహనకల్పించాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండే వారిని గుర్తించి చైతన్యం చేసి పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు.మిర్యాలగూడ ప్రాంతంలో రైస్ మిల్లులు ఎక్కువగా ఉండడం, దుమ్ము ,ధూళి ఎక్కువగా ఉన్నందున, ఈ ప్రాంతంలో టి బి వచ్చేందు కు ఆస్కారాలు ఎక్కువగా ఉ న్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఇక్కడిప్రజలకు, ప్రత్యేకించి రైస్ మిల్లుల్లో పనిచేసే వారు, డ్రైవర్లు, హమాలీలు, ఇతరులు అందరికి పరీక్షలు నిర్వహించేందుకు ఒక షెడ్యూల్ రూపొందిం చాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. వివరాలనుఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ చేయాలని చెప్పారు. అలాగే ఆశ కార్యకర్తలు ప్రతి గ్రామ పంచాయతీని సందర్శించి టీబి పై అవగాహన కల్పించాలన్నారు .బాగా పనిచేసిన ఆశ,కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను సన్మానించ డం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

రైస్ మిల్లర్లకు ప్రత్యేక అభినందన:- మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం తరఫున సుమారు 20 లక్షల రూపాయల విలువచేసే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ)ఎక్స్ రే మిషన్ ను వైద్య ఆరోగ్య శాఖకు అందిస్తున్నందుకు కలెక్టర్ రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా టీబి నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ టీబి ముక్త్ భారత్ అభియాన్ కింద చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. జిల్లాలో క్షయ వ్యాధి నివారణకు సర్వేను ముమ్మరం చేయడం,గుర్తించిన రోగులకు వైద్య పరీక్షలతో పాటు, క్రమం తప్పకుండా చికిత్స అందించడం, జిల్లా నుండి పూర్తిగా టీబిని నివారించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదన్నారు. 2024 లో జిల్లాలో 2426 టీబి కేసులు గుర్తించగా, ఇందులో 66మంది చనిపోయారని, ఈ సంవత్సరం ఇప్పటివరకు 1296 మందిని గుర్తిస్తేపదిమందిచనిపోయారని, మిగిలిన వారికి చికిత్స అందిస్తున్నామన్నారు. రైస్ మిల్లులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో టీబి సోకే అవకా శాలు ఎక్కువగా ఉన్న దృష్ట్యా మిర్యాలగూడ లో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. టీబి రహిత గ్రామపంచాయతీలలో భాగంగా 2023లో జిల్లాలో 36 గ్రామపంచాయతీలలో, 2024 లో 96 గ్రామ పంచాయతీలలో ఒక్క టీబి కేసు కూడా నమోదు కాలేదని, 2025 డిసెంబర్ నాటికి టీబి లేని జిల్లాగా అన్ని గ్రామ పంచాయతీ లను తీర్చిదిద్దాలని లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ రెవెన్యూ అధనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ మాతృ నాయక్ , డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ లు వేణుగోపాల్ రెడ్డి, కేసా రవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, రైస్ మిల్లర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్,మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, వెంకటరమణ చౌదరి, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## తప్పులు లేని పారదర్శక ఓటరు జాబితా సిద్ధం చేయాలి..!

### జాబితా తయారీలో బిఎల్ఓల పాత్రకీలకం: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### వేములపల్లి లో మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ

మిర్యాలగూడరూరల్, జులై 10,(ప్రజాజ్యోతి): ఎలాంటి తప్పులు లేని, పారదర్శకమైన ఓటర్ జాబితా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం వేములపల్లి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో మడుగులపల్లి, వేములపల్లి





మండలాలకు చెందిన బిఎల్ఓ, సూపర్వైజర్లకు ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జాబితా తయారీలో బిఎల్ఓ ల పాత్ర కీలకమని అన్నారు.

ఓటర్ జాబితా తయారీలో అన్ని అంశాలను క్షుణ్ణంగాపరిశీలించి జాబిత రూపొందించాలన్నారు.

ప్రజాస్వామ్యానికి ఓటర్ జాబితా ముఖ్యమని, అర్హులు మాత్రమే ఓటర్ గా ఉండేలా చూడాల్సిన బాధ్యతక్షేత్రస్థాయి లో బిఎల్ఓలదేనని అన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో పాలించే మంచి నాయకుడిని ఎన్నుకోవడంలో ఓటు హక్కు ఏ కీలకమని అన్నారు.ఎన్నికల కు ఓటర్ జాబితా అనే ముఖ్య మని తెలిపారు. భారత రాజ్యాంగంలోని అధికరణ 324,325,326ప్రకారం,ఎన్నికల సంఘం నియమాలను అను సరించి జూలై 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని ఆదేశించారు. బి ఎల్ ఓ లు ఆయా ప్రాంతంలోని అన్ని విషయాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉ ండాలని, ఫామ్ 6, 7, 8 లకు సంబంధిం చిన ఓటర్ నమోదుపై అవగాహనఏర్పరచుకునేందుకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమా న్ని సద్వినియోగం చేసుకోవాల ని కోరారు. శిక్షణ సందర్భంగా సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రేమలత, ఎన్నికల నాయక్ తహసీల్దార్ ప్రవీణ్ జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్స్ గుడిపాటి కోటయ్య, అంబటి శ్రీను, కార్యాలయ సిబ్బంది కోటేశ్వరి, బి ఎల్ వో లు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

### హన్సిక ను ఆశీర్వదించిన పసునూరి యుగంధర్ రెడ్డి

మల్లేపల్లి, జులై 10,(ప్రజాజ్యోతి): కొండ మల్లెపల్లి పట్టణంలో వస్కుల విజయ %డ% వెంకటేష్ దంపతుల కుమార్తె హన్సిక నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొని హన్సిక ను ఆశీర్వదించిన మల్లేపల్లి మాజీ జడ్పీటీసీ సలహాదారులు యుగేందర్ రెడ్డి, వారితో పాటు ఈ కార్యక్రమంలో కొణిదల వెంకటయ్య , ఎలిమినేటి సాయి , పోలిశెట్టి శ్రీను, మస్కుల కాశయ్య , ఖాదర్ భాయ్, కొడిదాల శీను , వస్కుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు ..

నడిగూడెం, జులై 10, ప్రజా జ్యోతి: నడిగూడెం షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు బాబావారికి పంచామృతాలతో అభిషేకం ప్రత్యేక పూజలు అలంకరణ సాయి సత్సంగం గురువులకు





సన్మానం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కేఆర్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రధాన ఆచార్యులు అరవపల్లి శంకర్ పందిరి వెంకటరెడ్డి రానబోతు రాపిరెడ్డి ,సునీత , పసుపులేటి బిక్షమయ్యలను ఈ సందర్భంగా సత్కరించారు. సాయి సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం ఎం వి రామారావు మహేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మందిర పూజారి రాజశేఖర్ శర్మ భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పురవీధుల గుండా సాయిబాబా పల్లకి సేవ నిర్వహించారు.

## జిల్లా విద్యాశాఖ కో-ఆర్డినేటర్ ద్వారా పాఠశాలలో తనిఖీ




ప్రజా జ్యోతి బీర్కూర్ జులై 10. ఈరోజు కామారెడ్డి జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ వేణు శర్మ బీర్కుర్ మండల విద్యాధికారి వెంకన్న తో కలిసి ప్రాథమికోన్నత పాఠశాల కిష్టాపూర్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలోని వివిధ రిజిస్టర్ లను పరిశీలించడం జరిగింది. తదుపరి ఆరవ తరగతి తెలుగు రెండవ తరగతి గణితం తరగతి బోధన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. పాఠశాల లైబ్రరీ పీరియడ్ నిర్వహణ, బోధనోపకరణాలు ఉపయోగిస్తున్నారా లేదా , నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలు పంపిణీ జరిగిందా లేదా, బేస్ లైన్ టెస్ట్ ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందా లేదా, పాఠ్య పుస్తకం వర్క్ బుక్ టీచర్ మాడ్యూల్ అలైన్మెంట్ ఉందా లేదా వంటి అంశాలను గమనించడం జరిగింది.

## అంగన్వాడి పాఠశాలకు నల్ల కలెక్షన్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకులు



ఎల్లారెడ్డి జూలై -10( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి పట్టణంలోని ఏడవ వార్డులో అంగన్వాడీ పాఠశాలకు నీటి కలెక్షన్ ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. వార్డులోని అంగన్వాడి పాఠశాలకు గత కొన్ని నెలలుగా నీటి కనెక్షన్ లేకపోవడంతో అంగన్వాడీకి వెళ్లే చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. దీంతో సమస్యను పీఏసీఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ దృష్టికి తీసుకురావడంతో వారు ఎమ్మెల్యే మదన్మోహన్ రావుకు సమస్యను వివరించడం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ మహేష్ దృష్టికి తీసుకెళ్లగా అంగన్వాడి పాఠశాలకు నీటి కనెక్షన్ కోసం మున్సిపల్ సిబ్బందితో నల్ల కలెక్షన్ ఏర్పాటు చేయించారు. దీంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఏడవ వార్డు కాంగ్రెస్ నాయకులు కుక్కల ప్రశాంత్, బెస్త సతీష్, హీరాలాల్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## గురు పూర్ణిమ సందర్భంగా ఎస్ఎస్వైలో ఆశ్రమంలో ప్రత్యేక పూజలు



కామారెడ్డి టౌన్, జులై 10 ప్రజా జ్యోతి కామారెడ్డి జిల్లా కేంద్రంలో అశోక్ నగర్ కాలనీలో ఎస్ ఎస్ వై ఆశ్రమంలో గురు పూర్ణిమ వేద వ్యాసుడు జన్మదిన సందర్భంగా యోగా నిపుణులు. పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా గురుజీ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు యోగా రాంరెడ్డి ,మాట్లాడుతూ యోగ వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని. యోగాను అన్ని దేశాల్లో అందరూ ఆచరిస్తున్నారని. యోగా చేయడంవల్ల ఆరోగ్యంగా ఉండొచ్చని. ప్రతి ఒక్కరికి యోగా చేయడం వల్ల ప్రయోజనాలు ఎలా ఉంటాయో అనేది అవగాహన కల్పిస్తామని . అశోక్ నగర్ కాలనీ మహిళలు చాలా చక్కగా యోగాసనాలు పాటిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోగా గురు గర్వల్లిఅంజయ్య గుప్తా, రఘుకుమార్ యజ్ఞ ప్రబారి, జిల్లా కార్యదర్శి సిద్ధ గౌడ్, నరేందర్,. మహిళా గురువులు కరుణ శ్రీ, హరిత , హిమబిందు, లతా, మా లక్ష్మి, కాలనీ మహిళలు. పెద్ద ఎత్తున గురుపూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## సిడిసి చైర్మన్ కుటుంబానికి పరామర్శ



రామారెడ్డి జూలై 10 (ప్రజా జ్యోతి) సదాశివనగర్ మండలం గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ ఇర్షాదుద్దీన్ సోదరి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆ కుటుంబాన్ని ఉమ్మడి సదాశివ నగర్ మాజీ జడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు గాంధారి బిఆర్ఎస్ అధ్యక్షుడు శివాజీ, రాములు పరామర్శించారు. సంఘటనకు వివరాలు తెలుసుకొని ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. వీరి వెంట అడ్లూరు ఎల్లారెడ్డి సింగల్ విండో మాజీ ఉపాధ్యక్షుడు సంకరి రాజలింగం మండల బీసీ నాయకుడు కాలాలి సాయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జక్రాన్పల్లి దళిత మహిళకు ఇప్పటికైనా న్యాయం జరిగేనా?



నిజామాబాద్, ప్రజా జ్యోతి, జూలై 10: నిజామాబాద్ జిల్లా జక్రాన్పల్లి గ్రామ దళిత మహిళ శ్రావంతి కుటుంబానికి గత ఆరు నెలలుగా ఎదురవుతున్న సామాజిక బహిష్కరణ అంశంపై చివరకు అధికారులు స్పందించారు. గ్రామ అభివృద్ధి కమిటీ (%ఎణజ%) పేరుతో ఈ కుటుంబాన్ని గ్రామస్తులు సామాజికంగా దూరం పెట్టి, ఒంటరిగా జీవించాల్సిందిగా ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో దళిత నాయకులు బంగారు సాయిలు, రవి, %వీజీ% నాయకులు షేక్ హుస్సేన్, డా. సజ్జాద్లు గ్రామాన్ని సందర్శించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి సమస్యలను తెలుసుకుని స్థానిక పోలీసులకు వివరించారు. ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన %ాజ/ూ% కమిషన్ చైర్మన్కు కూడా ఈ విషయం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో గురువారం నిజామాబాద్ %ూజూ% రాజా వెంకట్ రెడ్డి స్వయంగా గ్రామానికి చేరుకుని, బాధిత కుటుంబాన్ని కలుసుకుని వారితో మాట్లాడారు. గ్రామస్థులతో విచారణ జరిపిన ఆయన, బాధిత మహిళకు న్యాయం చేస్తామంటూ, ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా కఠినంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే, వారిపై



కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలో న్యాయ సేవల ప్రాధికార సంస్థ ద్వారా పలు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తూ, గ్రామ అభివృద్ధి కమిటీలు చట్ట విరుద్ధంగా ప్రవర్తించరాదని ప్రజలకు చైతన్యం కల్పిస్తున్నారు. దీనివల్ల శ్రావంతి లాంటి బాధిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందనే ఆశలు చిగురిస్తున్నాయి. అధికారుల చొరవతో బాధిత కుటుంబం ఊపిరి పీల్చుకుంటున్నది. "ఇంతకాలం ఎన్నో అవమానాలు, కష్టాలు ఎదురయ్యాయి. ఇప్పుడు పోలీసు అధికారుల, నాయకుల హామీతో కొంత ధైర్యం వచ్చింది" అని శ్రావంతి కుటుంబ సభ్యులు భావోద్వేగంతో తెలిపారు.

## అడిషనల్ కలెక్టర్ ద్వారా విద్యార్థులకు యూనిఫాం అందవేత




ప్రజా జ్యోతి బీర్కూర్ జులై 10 బీర్కూర్ మండలంలో గల జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలను గురువారం రోజున అడిషనల్ కలెక్టర్ శ్రీ చందర్ ప్రయటించడం జరిగింది. ఆయన పాఠశాలలో గల మధ్యాహ్నం భోజనం, పాఠశాలను పరిశీలించడం జరిగింది. అంతేకాకుండా ఆయన రెండు జత యూనిఫామ్ ను విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, సూపరింటెండెంట్ భాను ప్రకాష్, ఎంఆర్ఓ,ఏపీఎం, ఏ పి ఓ, మరియు టీచర్లు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరణ



రామారెడ్డి జూలై 10 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలంలో కొత్తగా వచ్చినటువంటి కే.నాగేశ్వర్ ఎంపీడీవోగా గురువారం బాధ్యతలు తీసుకోవడం జరిగింది. మెదక్ జిల్లా శివంపేట్ మండలం నుండి బదిలీపై రామారెడ్డి మండలానికి రావడం జరిగింది అని ప్రస్తుతం ఇప్పటివరకు ఉన్న ఇన్చార్జ్ ఎంపీడీవో తిరుపతి రెడ్డి బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటెలిజెన్స్ ఎస్పీకి సన్మానం

ఎల్లారెడ్డి జూలై -10(ప్రజా జ్యోతి) ఇంటెలిజెన్స్ ఎస్పీ రంజన్ రతన్ కుమార్ కు , బుధవారం రాత్రి ఎల్లారెడ్డి పట్టణంలో పలువురు నాయకులు సన్మానం చేశారు. పట్టణానికి చెందిన రంజన్ ఎస్ఐ స్థాయి నుంచి ఎస్పీ స్థాయి వరకు వెళ్లి వివిధ జిల్లాలో పని చేశారు. మొన్నటి వరకు గద్వాల ఎస్పీగా పని చేసి, అక్కడి నుంచి హైదరాబాద్ ఇంటెలిజెన్స్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఎల్లారెడ్డికి వచ్చిన సందర్భంగా స్థానిక మాజీ వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్ నివాస గృహంలో తేనీటి విందుకు హాజరయ్యారు. అక్కడ శ్రీనివాస్ దంపతులు రంజన్ దంపతులకు శాలువాతో సత్కరించారు, అలాగే నాగిరెడ్డిపేట్, ఎల్లారెడ్డి మాజీ జడ్పీటీసీలు మనోహర్ రెడ్డి, షేక్ గయాజుద్దీన్ లు శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగ్ ఆయన మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి ప్రజల ఆత్మీయత మరువలేనిదని అన్నారు.

## నాగపూర్లో మహిళ సంబరాలు




కమ్మర్ పల్లి జులై 10,ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి మండలం నాగపూర్ గ్రామంలో గురువారం ఇందిర మహిళా శక్తి సంబరలు నిర్వహించిన ట్లు ఐకేపీ సీసీ. నవీన్ తెలిపారు. భాగంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు.నరసయ్య , జి.పి సెక్రెటరీ కే.సంధ్య, విలేజ్ మహిళ పోలీస్ ఆఫీసర్ చైతన్య, %ఇూ% ప్రతినిధులు బట్టు.బాలహంస, మామిడి ఆమని, కంపదండి మాధవి, రావుట్ల లత, ఆచ్చ గంగాజల,%ఇూూ% సుభాష్, ఆశావర్కర్లు శారద, పద్మ, అంగన్వాడీ టీచర్ భూలక్ష్మీ అన్నీ మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

## రెంజల్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన వారణాసి కమలాకర్

రెంజల్, జులై 10(ప్రజాజ్యోతి): రెంజల్ మండల నూతన ఎంపీడీవోగ



వారణాసి కమలాకర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వారణాసి కమలాకర్ మాట్లాడుతూ మండల పరిధిలోని అధికారుల సహకారంతో ముందుకెళ్లి మండలం అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో రఫీ అహ్మద్, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పుట్టినరోజు, పండగలు లేదా ఏదైనా ఇతర అకేషన్లలో బాలసదనం బాలలతో గడపాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్






కామారెడ్డి ప్రతినిధి జూలై 10. (ప్రజాజ్యోతి) బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల బాల సదన్ ని సందర్శించారు. ఈ సందర్భంగా బాలసదనంలో ఉన్న వసతులు మరియు సౌకర్యాల గురించి ఆరా తీశారు. పిల్లలతో మాట్లాడి సౌకర్యాలు తెలుసుకున్నారు. వారికి దుప్పట్లను అందించారు. అందరూ మంచిగా చదువుకోవాలని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు. డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నుండి వర్షాకాలం దృష్ట్యా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని, దాతలు ఎవరైనా వారి పుట్టినరోజులకు, పండగలకు లేదా ముఖ్యమైన రోజులలో బాలసదనంకు వచ్చి పిల్లలతో సమయం గడపి వారిలో సంతోషాన్ని నింపాలని కోరారు. కొత్త భవనం యొక్క కన్స్ట్రక్షన్ గురించి కాంట్రాక్టర్ తో మరియు పిఆర్ డిపార్ట్మెంట్ వారితో ఆరా తీశారు. త్వరగా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కంప్లీట్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, జిల్లా బాలల పరిరక్షణ అధికారి స్రవంతి, సుపరిండెంట్ సంగమేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

## 38 వ సారి రక్తదానం చేసిన రవి

– రక్తదానంతో ఆదర్శం

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



కామారెడ్డి టౌన్ జూలై 10. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో ఏ పాజిటివ్ రక్తం అత్యవసరంగా కావాల్సి ఉండడంతో వారికి కావాల్సిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్క బత్తిని రవికుమార్ వెంటనే స్పందించి 38 వ సారి రక్తదానం చేసే ప్రాణదాతగా నిలవడం జరిగిందని అన్నారు.ఎప్పుడు ఎక్కడ ఎవరికి రక్తం అవసరం ఉన్న స్పందిస్తూ రక్తదానం చేస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన రవిని అభినందించడం జరిగింది. కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమాద్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ బడుల్లో చదువుకునే పిల్లలకి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి



కామారెడ్డి టౌన్ జూలై 10. (ప్రజాజ్యోతి) బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ, రాష్ట్ర కన్వీనర్ డా, విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు కామరెడ్డి జిల్లా ఏవో కి వినతి పత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ, ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్సు ఏర్పాటు చేయాలని జేఏసీ ద్వారా కలెక్టర్ కి తెలియజేయడం జరిగింది. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ సభ్యులు నీల నాగరాజు(ముదిరాజ్ ) జిల్ల బీసీ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 26,000 పైగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి, దానిలో 22 లక్షల పైన బడుగు బలహీనవర్గాల పేద విద్యార్థులు పాఠశాలలో చదువుచున్నారు, వారికి ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించాలని , కామారెడ్డి జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ, ఆద్వర్యంలో , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ సభ్యులు నీల నాగరాజు (ముదిరాజ్) బీసీ సంఘం జిల్లాఅధ్యక్షులు . లక్ష్మణ్ ,బోలేశ్వర్,రాజు, గంగరాజు , రాజశేఖర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డ్ రిజెక్ట్ ఫైల్ పైసలిస్తే కరెక్ట్ అప్రవ్ డ్ ఫైల్

– సెక్షన్ విభాగంలో చేతివాటం

ఆర్మూర్, జులై 10 (ప్రజాజ్యోతి) తాసిల్దార్ కార్యాలయంలో సెక్షన్ విభాగంలో రేషన్ కార్డ్ కొరకు మండల గ్రామాలైన ప్రజలు నిత్యం రేషన్ కార్డు కొరకు వస్తు సెక్షన్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న వారిని కలిసి రేషన్ కార్డ్ అప్లై చేశాము స్టేటస్ ఏంటి అని వివరాలు అడుగుతూ వెళ్తున్నారు.రోజు వందలకొద్దీ జనం రావడంతో ఇదే అదునుగా భావించిన కొందరు. చేతివాటానికి అలవాటు పడుతున్నారు. నిజామాబాద్ నుండి రిజెక్ట్ అయి వచ్చిన రేషన్ కార్డ్ ఫైల్ ను తిరిగి మరల కరెక్ట్ చేసి పంపించడానికి 2000 నుంచి 3000 వేల రూపాయలు తీసుకుంటున్నట్లు గుసగుసలు. వినిపిస్తున్నాయి ఒక కమ్యూనిటీ వారు.ఎంతైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.ఎక్కడికి మాకు రేషన్ కార్డు కావాలి అంతే అనే ఆలోచనలో ఉన్నారు.కానీ బడుగు బలహీన వర్గాల వారికి ఇది కష్టంగా మారుతుంది కనుక స్థానిక ఎమ్మార్వో సెక్షన్ గది వైపు ఏం జరుగుతుందో నని ఒకసారి పరిస్థితిని గమనించాలని రేషన్ కార్డు అనేది పేదవారి కోసమే కానీ ధనికుల కోసం కాదని ధనికులు కూడా అప్లై చేసుకుని రేషన్ కార్డు పొందే ప్రయత్నాలు చేస్తున్నారు. కనుక స్థానిక ఎమ్మార్వో దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని రేషన్ కార్డు అప్లై చేసుకున్న లబ్ధిదారులు కోరుతున్నారు.

## ట్రిపుల్ ఐటి విద్యార్థులకు సన్మానం



కమ్మర్ పల్లి. జులై 10,ప్రజాజ్యోతి కమ్మర్పల్లి మండలంలోని చౌటుపల్లి పాఠశాల నలుగురు విద్యార్థులు మరియు బషీరాబాద్ పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు త్రిబుల్ ఐటీ బాసరలో సీటు సంపాదించినందుకు లయన్స్ క్లబ్ తరఫున అభినందనలు తెలుపుతూ శాలువాతో సత్కరించి సన్మానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సున్న%శీ% మోహన్ నోముల నరేందర్ కార్యదర్శి నలిమెల గంగాధర్ కోశాధికారి తెడ్డు రమేష్ బద్దం రాజశేఖర్ లింగారెడ్డి అనిల్ లింగారెడ్డి మరియు చౌటుపల్లి బషీరాబాద్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కనక గంగాధర్ ఆంధ్రయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోకర్ణేశ్వర వీర హనుమాన్ ఆలయానికి ఉత్సవ పంచలోహ హనుమాన్ విగ్రహం బహుకరణ

- విగ్రహాన్ని బహుకరించిన కల్లేటి అపర్ణ శ్రీధర్ గుప్తా కుటుంబ సభ్యులు
- పాల్గొన్న పలువురు శ్రీరామ భక్తులు




**ప్రజా జ్యోతి రేగోడ్ :**మండల కేంద్రమైన రేగోడ్ లో ఈరోజు ఉదయం 10 గంటలకు శ్రీ వీర హనుమాన్ మందిరానికి కల్లేటి శ్రీధర్ గుప్తా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పంచలోహ శ్రీ హనుమాన్ విగ్రహాన్ని ఆలయ అర్చకులు మహేష్ కుమార్ స్వామికి అందివ్వడం జరిగింది. తాము ఎంతో పుణ్యం చేసుకుంటే తప్పితే ఇలాంటి అవకాశం వస్తుందని, ఆ భగవంతుని ఆశీర్వాదం తమపై ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుని మొక్కు చెల్లించుకున్నామని వారి కుటుంబ సభ్యులు అన్నారు. కల్లేటి అపర్ణ శ్రీధర్ గుప్తా ఇంటి నుండి శ్రీ వీర హనుమాన్ మందిరం వరకు విగ్రహాన్ని శోభాయాత్రగా తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో యాదవ సంఘం ఫంక్షన్ హాల్ ప్రారంభం

- నాలుగు కోట్ల రూపాయలతో ఆధునిక వసతులతో ఫంక్షన్ హాల్ నిర్మాణం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్‌లో నాలుగు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో యాదవ సంఘం కళ్యాణ మండపం పనులు శరవేగంగా జరుగుతున్నాయని.. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం గోకుల్ నగర్ లో నిర్మిస్తున్న కళ్యాణ మండపాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. పనుల పురోగతిని తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,. మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, యాదవ సంఘం ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో రెండు కోట్ల రూపాయలతో కళ్యాణమండపం పనులు ప్రారంభించామని.. తిరిగి జిహెచ్ఎంసి ద్వారా మరో రెండు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఆధునిక వసతులతో మండపాని నిర్మిస్తున్నామని తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఫంక్షన్ హాల్ నిర్మించాలన్న లక్ష్యంతో నియోజకవర్గం వ్యాప్తంగా కళ్యాణ మండపాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు దేవయ్య యాదవ్, మేకల వెంకటేష్, శ్రీశైలం యాదవ్, మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆయా లేక అవస్థలు పడుతున్న అంగన్వాడి పిల్లలు

- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



**గజ్వేల్ జులై 10 ప్రజా జ్యోతి** ఆయా లేకపోవడం వల్ల వంటకు వాష్ రూమ్ కి వెళ్ళటానికి పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని గురువారం అనంతరావు పల్లి అంగన్వాడి సెంటర్ ను సందర్శించిన సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి మాట్లాడుతూ అనంతరావుపల్లి అంగన్వాడి కేంద్రంలో దాదాపు నాలుగు సంవత్సరాల నుండి ఆయా లేకపోవడం వలన అంగన్వాడి సెంటర్ లో వంట చేయడానికి అంగన్వాడి టీచర్ కు వాష్ రూమ్ కి వెళ్ళడానికి పిల్లలకు ఆయా లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితున్నదన్నారు. అంగన్వాడి కేంద్రానికి నీళ్ల సదుపాయం కల్పించి వాష్ రూమ్ లేకపోవటం వలన బహిరంగ ప్రదేశానికి వెళ్ళవల్సివస్తుందన్నారు. బహిరంగ ప్రదేశానకి వెళ్ళినప్పుడు కుక్కలు,పాములు,తేళ్ళు కాటేసే ప్రమాదమున్నందున వాష్ రూంలను నిర్మించి,ఆయా ను నియమించి పిల్లల చదువుకొవడానకి స్వచ్ఛమైన వాతావరణం కల్పించాలని కొరారు.

### మేజర్ గ్రామ పంచాయితీ కల్లకల్‌లో

## డీఎస్పీ నరేందర్ గౌడ్ కార్డన్ సర్చ్

- అనుమతిలేని 84 వాహనాలు, 285 మద్యం బాటిళ్లు సీజ్




**మనోహరబాద్, జులై 10 ( ప్రజా జ్యోతి)** కళ్ల కాల్ గ్రామంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సీఐ రంగా కృష్ణ తో కలసి కార్డన్ సర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని 82 బైకులు రెండు కార్లు రెండు సీజ్ చేసి బెల్టుషాప్ లో 285 మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పోలీసులము ఉన్నాం అనే బరోసా కల్పించడం అన్నారు.నేర నియంత్రణలో బాగంగా తనిఖీలు చేశామన్నారు. ఈ తనికీలో ముగ్గురు సిఐ లు 15మంది ఎస్ఐలు 150 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.రెండు బెల్ట్ దుకాణాల యజమాను పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

## జీవనజ్యోతి జ్యోతిర్లింగం క్షేత్రం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** మండల కేంద్రమైన జిన్నారంలో నూతనంగా నిర్మిస్తున్న జీవనజ్యోతి జ్యోతిర్లింగం శివాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దైవభక్తిని పెంపొందించేలా దేవాలయాలు నిర్మించడం సంతోషకరమన్నారు. జీవనజ్యోతి జ్యోతిర్లింగం క్షేత్ర అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. దేవాలయం నిర్మాణ అంశంలో ప్రతి ఒక్కరి సహకారంతో ముందుకు వెళ్లాలని సూచించారు. పటాన్ చెరు నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులచే ఇప్పటివరకు 200 పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ ఇంకా నిర్మించబోతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరిలో పరమతసహనం పొందించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, ప్రతాప్ రెడ్డి,రాజిరెడ్డి, బుక్క శ్రీకాంత్,మహేందర్ గౌడ్,ఆనంద్,శ్రీధర్,మంద రమేష్,రాజు గౌడ్,శ్రీధర్ గౌడ్, అనిల్,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

### పద్మావతి హాస్పిటల్

## ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మెరుగైన వైద్య సేవలు అందించి గుర్తింపు తెచ్చుకోవాలి
పద్మావతి హాస్పిటల్‌ను అభినందించిన పీసీసీ సభ్యుడు ఎం కిషన్

**ప్రజాజ్యోతి రేగోడ్ :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని పీసీసీ డిలిగేట్ సభ్యులు ఎం.కిషన్ అన్నారు. రేగోడ్ మండలంలోని గజావాడ లో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ పద్మావతి హాస్పిటల్ యాజమాన్యన్ని అభినందించారు. తక్కువ సమయంలో మంచి సేవలను అందిస్తూ గుర్తింపు తెచ్చుకున్న హాస్పిటల్ డాక్టర్లను సేవలను కొనియాడారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సుమారు ఈ శిబిరంలో 136 మంది పేషేంట్లకు మందులను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో పద్మావతి హాస్పిటల్ డాక్టర్లు కె.కె. కృష్ణ, తపస్వి, యజమాన్యం షఫీ నగేష్, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కర్బుజా కాయ మీద

## గురు శిష్యుల అద్భుత చిత్రం

- చిత్రించి తన గురువుకు అంకితమిచ్చిన రామకోటి రామరాజు
- బీటుకూరి రాఘవాచార్యులచే నాడు స్థాపించినదే రామకోటి సంస్థ
- గురుదేవుల ఆశీస్సులతో నేడు లక్షల మంది రామ నామాలు ఖిస్తున్నారన్నారు

**గజ్వేల్ జులై 9 ప్రజా జ్యోతి** గురుపౌర్ణమి పురస్కరించుకొని కర్బుజా కాయ మీద గురు శిష్యుల అనుబంధానికి సంబంధించిన అద్భుత చిత్రాన్ని చిత్రించి తన గురుదేవులు అయినటువంటి శ్రీ!! శ్రీ!! బీటుకూరి రాఘవాచార్యులు గారికి అంకితం ఇచ్చి గురుభక్తిని చాటుకున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాటాడుతూ తల్లి దండ్రులు జన్మనిస్తే, జ్ఞాన భిక్షతో పునర్జన్మనిచ్చే వారే గురువన్నారు. గత 26సంవత్సరాల క్రితం భక్తుల కోసం మా గురుదేవుల ఆశీస్సులతో స్థాపించిదే శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ అన్నారు. ఇప్పటికి 500కోట్ల లిఖిత రామ నామాలను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అమెరికా లాంటి ప్రాంతాల నుండి లక్షల మంది భక్తులచే లిఖింపజేయించి 1000కోట్లకు శ్రీకారం చుట్టమంటే మా గురుదేవుల ఆశీస్సులే అన్నారు.



## గురువే దైవం స్వామి ఆశీస్సులతోనే ఈ స్థాయికి రాగలిగా

- స్వామి రాకతోనే రంగంపేట ప్రాంతం పునీతమైంది - మెదక్ ఎంపీ రఘునందన్ రావు





**కొల్చారం (ప్రజాజ్యోతి ) జులై 10:** ఏ వ్యక్తి అయినా వృత్తిలో రాణించాలంటే గురువు ఆశీస్సులతోనే సాధ్యమవుతుందని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు స్పష్టం చేశారు. గురువారం నాడు గురు పౌర్ణమి పురస్కరించుకొని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి చేపట్టిన 20 వ చాతుర్మాస దీక్ష లో ఎంపీ పాల్గొని స్వామి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ దేశ భాష సంస్కృతి సాంప్రదాయాలన్నింటిని కలబోసి దేశ ఖ్యాతిని ఖండంతరాలు దాటించిన మహనీయుడు ప్రధాని నరేంద్ర మోడీ కృషి అమోఘమని వ్యాఖ్యానించారు. స్వామి ఆశీస్సులు లేకుంటే ఈ స్థాయిలో ఉండేవాణ్ణి కాదని అన్నారు. రంగంపేటలో ఆశ్రమాన్ని నెలకొల్పి స్వామి రాకతో ప్రాంతమంతా పునీతమైందని పేర్కొన్నారు. స్వామి బోధించిన ప్రవచనాలతో గ్రామ మండల జిల్లా నే కాకుండా ఇతర రాష్ట్రాల వ్యాప్తంగా భక్తులు దేశ సంస్కృతి పట్ల ఆధ్యాత్మికను పెంపొందించే తయారవుతున్నారని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అలాగే పురాతన ఆలయాలతో పాటు నూతన ఆలయాలను నిర్మిస్తూ ప్రజల నాడిని ఆ పరమాత్ముని వైపు మళ్ళిస్తున్న స్వామికి పాదాభివందనం చేస్తున్నానని తెలిపారు.

**తల్లిదండ్రులను గురువులను పూజించాలి**
**శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి**

ప్రపంచ శాంతి కోసమే ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వివరించారు. ఈ వ్యక్తి అయినా తన నిజ జీవితంలో ఇతరులకు సహాయం చేయకపోతే ఆ జన్మ దేనికి పనికి రాకుండా నిర్వీర్యం అవుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులు గురువులు పట్ల అచంచలమైన భక్తితో నడుచుకుంటే పరమాత్ముని చేరుకునే మార్గం సుగమమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ దేశ పరిరక్షణకై పాటుపడాలని స్వామి సూచించారు. గురువు ఆదేశిస్తే అది భక్తులు పాటిస్తూ ముందుకు సాగితే భవిష్యత్తు స్వర్ణయుగమేనని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వెంట మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్ , రాష్ట్ర ఓబిసి మోస ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ , ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ , స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాగి రాములు , మాజీ కౌన్సిలర్ సురేష్, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ జిల్లా సీనియర్ నాయకులు గుండం శంకర్ , నారాయణ రెడ్డి , రంజిత్ రెడ్డి, బిట్ల మహేష్ , బిజెపి మండల అధ్యక్షులు హరీష్, రాకేష్ పెద్దపులి రవి , ప్రసాద్ , నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘసాన్ని రాజు, రామ్ రెడ్డి , మండల నాయకుడు అంజ గౌడ్ చంద్రం గౌడ్, మహేందర్ గౌడ్ సంగమేశ్వర్, నర్సారెడ్డి , బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మౌనం నుండి మహోగ్ర స్వరం వరకు

- మోదీ పాలనలో భారత విదేశాంగ వికాసం - దౌత్యంలో ధీరత. అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు అగ్రస్థానం






**రాయపోల్ జూలై 10 ప్రజా జ్యోతి** ప్రాచీన భారతదేశం ఒకప్పుడు ప్రపంచానికి జ్ఞానబోధన చేసిన, సంస్కృతి, ధర్మం, సమతా విలువలు బోధించిన ఒక గొప్ప సమాజం. మన పురాణాల్లో, భగవద్గీతలో, ఉపనిషత్తులలో వసుధైక కుటుంబకం అనే భావన మనకి కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తుంది. అదే భారత ఆత్మ. కాని కాలగమనంలో, మనం ఆ స్థానాన్ని కోల్పోయాం. స్వతంత్ర భారతానికి ప్రాముఖ్యత ఉన్నా, అంతర్జాతీయ వేదికలపై మన స్వరం నిర్ధారితంగా వినిపించలేదు. మౌనంగా, స్వీయతలో మునిగిపోయిన విదేశాంగ విధానంతో మనం ప్రపంచ పోటీ పటములో వెనుకబడ్డాము. కానీ 2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రి పదవిలోకి వచ్చిన తర్వాత, దేశ విదేశాంగ విధానాన్ని శత్రుఘ్నుడి గదా లాంటి ఓ దృఢమైన ఆయుధంగా మార్చారు. ఇది ఒక దౌత్య మార్పు కాదు, ఇది దేశ గౌరవాన్ని తిరిగి స్థాపించిన సంస్కృతిక పునరుజ్జీవన గాథనరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన నాటి నుంచి ఆయన యొక్క ఆంతరంగిక దృక్పథం 'భారతం ఒక విశ్వశక్తిగా ఎదగాలి' అన్నదే. ఆయన దేశ పాలనను వ్యూహాత్మక సమగ్ర దౌత్య వ్యూహం గా మలిచారు. గత పాలకులచే నిర్లక్ష్యంగా చూడబడిన విదేశీ పర్యటనలు మోదీ పాలనలో ఒక కీలక విధానంగా మారాయి. ఆయన స్వయంగా దాదాపు 75 దేశాలను సందర్శించి, వ్యక్తిగత స్నేహ బంధాలు, వ్యాపార ఒప్పందాలు, భద్రతా సహకారాలు కల్పించే మార్గాన్ని రూపొందించారు. ఇది మామూలు మార్పు కాదు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ఆదేశ అధ్యక్షుడు ఆంథోనీ అల్బనీస్, మోదీ గారిని "ది బాస్" అని అభివర్ణించిన సందర్భం ఉంది. ఇది నాయకుడిపై పెట్టిన గౌరవం కాదు, భారత దేశంపై చూపిన గౌరవం.అంతర్జాతీయ వ్యాపార రంగంలో మోదీ పాలన అద్భుత ఫలితాలు అందించింది. 2013లో భారత దేశంలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు సుమారు 36 అమెరికన్ బిలియన్ డాలర్లుగా ఉండగా, 2021 నాటికి అది 83 అమెరికన్ బిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మల్టీనేషనల్ కంపెనీలు భారత్‌ను నూతన పెట్టుబడి గమ్యస్థలంగా చూశాయి. దీనికి ప్రధాన కారణం మోదీ ప్రభుత్వం అందించిన పారదర్శక పాలన, వ్యాపార సౌలభ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్), మెరుగైన బ్యూరోక్రటిక్ వ్యవస్థ. అంతేకాదు, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, పి.ఎల్.ఐ (ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకం) వంటి పథకాలు విదేశీ కంపెనీలను ఆకర్షించాయి. ప్రపంచంలోని అగ్రగామి మొబైల్ కంపెనీలు, ఆటోమొబైల్ సంస్థలు, ఫార్మా ఇండస్ట్రీలు ఇప్పుడు భారతదేశంలో తమ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఇప్పటికే యూరోప్, అమెరికా, ఆఫ్రికా దేశాలతో భారత సంబంధాలు మరింత బలపడుతున్నాయి. క్వాడ్ వంటి వ్యూహాత్మక భద్రతా వేదికల్లో భారత్ కీలక పాత్ర పోషిస్తోంది. ఐ2యూ2 (అంతర్జాతీయ వేదికపై ఇండియా, ఇజ్రాయెల్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, అమెరికా) వంటి కొత్త మల్టీలాటరల్ గ్రూపులలో భారత్ సత్తా చాటుతోంది. మోదీ పాలనలో భారత్‌ను ప్రపంచం ఒక 'బలమైన, నమ్మదగిన మిత్రుడిగా' చూడటం ప్రారంభించింది. గతంలో (ఐ.ఎం.ఎఫ్) అంతర్జాతీయ ద్రవ్య నిధి, (డబ్ల్యు.టీ.ఓ) ప్రపంచ వాణిజ్య సంస్థ వంటి సంస్థల చర్చలలో భారత్‌ను బలహీనంగా చూసేవారు. కానీ ఇప్పుడు, భారత్ పక్షాన మాట్లాడకుండా ఒప్పందం కుదరని స్థాయికి చేరుకుంది. ఇది మన దేశానికి కలిగిన అంతర్రాష్ట్ర గౌరవానికి ప్రతీక.మోదీ గారి పాలనలో ఇజ్రాయెల్‌తో ఉన్న సంబంధాలు స్నేహబంధాన్ని మించిపోయాయి. గత పాలకులు దూరంగా ఉన్న దేశంతో ఇప్పుడు సాగుతున్న బంధం వ్యవసాయ రంగానికి అత్యాధునిక టెక్నాలజీని తెచ్చింది. గల్ఫ్ దేశాలతో పునర్నిర్మిత సంబంధాల వల్ల అక్కడి భారత కార్మికుల గౌరవం పెరిగింది. గతంలో ఎమిగ్రేషన్ సమస్యలు ఎదుర్కొన్న భారతీయులకు ఇప్పుడు మరింత ప్రాధాన్యం, ఉపాధి లభిస్తున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్ వంటి దేశాల్లో భారతీయులకు గౌరవ ప్రదానం పెరిగింది. సౌదీ అరేబియాలోని పాలకులు మోదీ గారిని డియర్ బ్రదర్గా పిలవడం, ఆ దేశం ఇచ్చిన అత్యున్నత పురస్కారాలను అందుకోవడం ఈ నాయకుడి అంతర్జాతీయ గౌరవానికి గుర్తింపు.జీ20 సదస్సులో భారత్ కీలక పాత్ర పోషించడం కేవలం ఆహ్వానం కారణంగా కాదు, భారత్ యొక్క వాణిజ్య మేధస్సు, మానవతా విలువలతో కూడిన అభివృద్ధి దృష్టికి ప్రపంచం మోహించడమే. 'వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్' అనే థీమ్‌కి నాయకత్వం వహించి మోదీ గారు ప్రపంచానికి భారత తత్త్వాన్ని తిరిగి పరిచయం చేశారు. ఇది మాటల్లో చెప్పడానికి నాశనం కాదు. ఇది మన సంస్కృతి పునరుజ్జీవనానికి చిహ్నం. ప్రస్తుతం అమెరికాలో, యూరోప్‌లో, ఆఫ్రికా దేశాల్లో, ఆసియాలో భారతీయుల గౌరవం పెరిగింది. వారి తలలు గర్వంతో ఎత్తిపోతున్నాయి. ఇది ఒక్క మోదీ నాయకత్వం వల్ల సాధ్యమైంది.ఆర్థికంగా కూడా భారత్ ఒక మహాశక్తిగా ఎదుగుతోంది. (ఐ.ఎం.ఎఫ్) అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రకారం 2024 నాటికి భారత్ 3వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరిస్తుంది. ప్రపంచంలో అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచింది. ఇది కేవలం జీఎస్‌టీ, డిజిటలైజేషన్, బ్యాంకింగ్ పరివర్తనల వల్లే కాదు, ప్రపంచ దేశాల విశ్వాసాన్ని పొందగలగిన వ్యాపార, దౌత్య చతురత వల్లే సాధ్యమైంది. పన్ను సంస్కరణలు, పెట్టుబడి తక్కువగా ఉండే ప్రత్యేక ఆర్థిక మండలి "సెజ్" ప్రాంతాల అభివృద్ధి, రక్షణ రంగంలో విదేశీ భాగస్వామ్యాలు, ఇవన్నీ దేశానికి వృద్ధిని అందించాయి. మొత్తం మీద, నరేంద్ర మోదీ పాలనలో భారత అంతర్జాతీయ సంబంధాలు ఒక భిన్న దిశలో రూపుదిద్దుకున్నాయి. గత పాలనలో ఉన్న నిర్లిప్తం ఇప్పుడు నిర్దిష్టత గా మారింది. ప్రపంచంలో ఎక్కడ చూసినా, భారతదేశం గురించి మాట్లాడకుండానే చర్చలు పూర్తవడం లేదు. ఇది కేవలం ఒక ప్రధానమంత్రి విజయగాథ కాదు, ఇది 140 కోట్ల భారతీయుల గర్వగాథ. ఇది భారతీయతకు దౌత్య రూపం. ఇది మన దేశభక్తికి అంతర్జాతీయ గుర్తింపు. ఇది మోదీ నాయకత్వం భారతాన్ని ఎంత గొప్పగా మలిచిందో చెప్పే సాక్ష్యం.

# ఈ నెల 14 నుంచి సామాజిక శిక్షణా తరగతులు

**- అంబేద్కర్ అభయహస్తం పథకాని ప్రభుత్వం అమలు చేయాలి**

**- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య**



**తాండూర్ జులై 10 ప్రజాజ్యోతి :** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్)ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులు ఈ నెల 14,15 తేదీలలో నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య తెలిపారు. ఈ సందర్బంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ , కెపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్కయ్య మాట్లా డుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏడేండ్లు గడిచి పోయినప్పటికీ నేటికీ కూడా కుల వివక్షత కొనసాగుతుందని చెప్పారు. వికారా బాద్ పట్టణంలోని సిఐటియు కార్యాల యంలో జరిగే రెండు రోజుల శిక్షణా తరగతులను విజయవంతం చేయా లని పిలుపు నిచ్చారు.అదేవిదంగా కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు అంబేద్కర్ అభయ హస్తం పథకం ప్రవేశ పెట్టి దళిత కుటుంబాలకు రూ 12 లక్షల రూపాయల సహాయం చేస్తామని నేటికీ కూడా అమలు పరచడం లేదని చెప్పారు. ఈ సమా వేశంలో కెవిపిఎస్ తాండూర్ మండల నాయకులు శానప్ప,కొత్తూరు చంద్రయ్య,సి హెచ్ రవి, కొప్పుల యాదప్ప, కృష్ణ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి కృషితో నూతనంగా అంగన్వాడి భవనాలకు శంకుస్థాపన



**దౌల్తాబాద్ జులై, 10 (ప్రజాజ్యోతి) :** దౌల్తాబాద్ మండల కేంద్రంలో రెండు అంగన్వాడి భవనాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడి వెంకట్ రెడ్డి జంగం వీరన్న మాజీ ఎంపీటీసీ మంజుల దస్తప్ప మాట్లాడుతూ పేద బిడ్డల సంక్షేమం కోసం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలను నెలకొల్పడం జరిగిందని రాష్ట్ర అవతరణ తర్వాత వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వంలో అంగన్వాడీలను నిర్వీర్యం చేశారని కనీస వసతులు లేక పిల్లలు ఎంతో ఇబ్బంది గురయ్యారని విలువైన సరుకులు సైతం త్వరగా పాడైపోయాయని ఇట్టి సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మరియు కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డికి తెలియజేయగానే వెంటనే రెండు భవనాలకు 40లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారనిఅన్నారు. అలాగే మిగిలిన నాలుగు భవనాలను నిర్మాణానికి మరింత నిధులు సమకూరుస్తామని తెలిపారు. అదేవిదంగా దౌల్తాబాద్ మండల కేంద్ర అభివృద్ధికి మరింత కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఎ ఈ నాగేందర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జంగం వీరన్న, మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప,కురుమని కృష్ణ వాల్గిగిరి ఆశప్ప మల్కయ్య గౌడు శేఖరు,తదితరులు పాల్గొనడం జరిగింది.

# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత..

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**



**కుత్బుల్లాపూర్ జూలై 10 (ప్రజా జ్యోతి) :** గురు పౌర్ణమి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోనీ వివిధ ప్రాంతాల్లో సాయిబాబా ఆలయాల్లో జరిగిన గురు పౌర్ణమి వేడుకల కార్యక్రమాలలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగనాయప్రసాద్, మాజీ కార్పొరేటర్ సుజాత, నాయకులు బొబ్బ శ్రీనివాస్, ఏనుగుల రాజశేఖర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, అజయ్ వర్మ, శ్రీశైలం యాదవ్, మల్లేష్ మరియు స్థానిక నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబని దర్శించుకున్న సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత





**కుత్బుల్లాపూర్ జూలై 10 (ప్రజా జ్యోతి) :** ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలో గురుపౌర్ణమి సందర్భంగా దత్తాత్రేయ కాలనీ, ఎన్ టి ఆర్ నగర్ , ఛత్రపతి శివాజీ నగర్ లో గల సాయిబాబ ఆలయల్లో పూజ కార్యక్రమాల్లో పాల్గొని తదనంతరం స్వామివారి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలని వాసులు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు ఆలయాల సందర్శన



**కుత్బుల్లాపూర్ జూలై 10 (ప్రజా జ్యోతి) :** గురు పూర్ణిమ (ఆషాఢ పౌర్ణమి) సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గురువులు, తెలం గాణ ప్రజలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ రవిచంద్ర ఈ సందర్భంగా గురువారం ఖమ్మం జిల్లాలోని పలు ఆలయాలు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ రవిచంద్ర ఉదయాన్నే పట్టు వస్త్రాలు ధరించి జిల్లాలోని రఘునాథపాలెం మండల కేంద్రంలో కొలువైన ఆలయాన్ని సందర్శించి భక్తి ప్రపత్తులతో పూలు, పంచామృతంతో సాయిబాబాకు అభిషేకం చేశారు,వింజామరతో సేవలందించారు.ఆ తర్వాత ఎంపీ వద్దిరాజు ఖమ్మం నగరంలోని వీడీవోస్ కాలనీ,మామిళ్లగూడెంలో కొలువైన షిర్డీ సాయిబాబా ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భాలలో ఆలయాల కమిటీ ప్రముఖులు ఎంపీ రవిచంద్రను సాదరంగా స్వాగతించి శాలువాలతో సత్కరించారు,వేద పండితులు ఆశీర్వచనాలు పలికి తీర్థ ప్రసాదాలు అందించారు.ఎంపీ వద్దిరాజు తనను కలిసిన వారందరికి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు, అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు.

# రేషన్ కార్డు దరఖాస్తులకు నిరంతర ప్రక్రియ - తాసిల్దార్ గాయత్రి




**దౌల్తాబాద్ జులై, 10(ప్రజాజ్యోతి) :** కొత్త రేషన్ కార్డు దరఖాస్తులకు చివరి గడువు జులై 14 అన్ని గ్రామాలలోని ప్రజలు తీవ్ర అపోహ పడుతున్నారు. దీనిలో కొంత మంది అయితే గ్రామాల నుండి పట్టణాలకు జీవన ఆధారం కోసం వెళ్లినవారు తమ గ్రామాలకు వచ్చి కొత్త రేషన్ కార్డు కొరకు దరఖాస్తులు చేసుకోవడం మొదలుపెట్టారు. అయితే ఒక రోజుతో దరఖాస్తు చేసుకోవడం జరగకపోవడంతో మొదట పాత రేషన్ కార్డులో పేరు డిలీట్ చేయించి తర్వాత కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడం నాలుగు నుండి ఐదు రోజుల వరకు తాసిల్దార్ కార్యాలయాల్లో చుట్టూ తిరగడం జరుగుతుంది.అయితే కొంతమంది రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకోవడంలో విఫలమవుతున్నారు. వివరాల్లోకి వెళితే దౌల్తాబాద్ మండలం లోని గుండేపల్లి గ్రామానికి చెందిన కర్రే మహిపాల్, కుటుంబంలో పదముడు మంది కుటుంబ సభ్యులు ఉన్నారు. అయితే తమ కుటుంబలో నలుగురు కుమారులు పాత రేషన్ కార్డులో పేర్లు తొలగించి కొత్తగా రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేయడానికే వెళ్తే గతంలోదరఖాస్తు చేసుకున్నట్టు వస్తుంది అన్ని చెప్పడంతో తహసీల్దార్ కార్యాలయని సంప్రదిస్తే అధికారులు పూర్తిగా ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని అంటున్నారు. ఇలాంటి రేషన్ కార్డు సమస్యలు మండలంలో చాలా మందికి తల్లితడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సమస్యలను అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని అధికారులను రేషన్ కార్డు దరఖాస్తుదారులు కోరారు.

**1.కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు సమస్య :**

నా పేరు కర్రి మైపాల్ గ్రామం గుండె పల్లి పాత రేషన్ కార్డులు నా పేరును తొలగించుకుని కొత్త రేషన్ కార్డు కు దరఖాస్తు కోసం వెళితే గతంలోనే మీరు రేషన్ కార్డు దరఖాస్తు చేశారని వస్తుంది. నేను ఇప్పటివరకు మీ సేవలో దరఖాస్తు చేయలేదు.

**2.రేషన్ కార్డులో పేరును ఎక్కించుటకు సమస్య:**

నా పేరు బాలరాజు గ్రామం సాల్లింపూర్ మా పాప 8 సంవత్సరాలు ఉంది. అయితే రేషన్ కార్డులో పేరును జత చేయడానికి వెళితే గతంలోని మీరు దరఖాస్తు చేసుకున్నట్టు వస్తుంది.

3. తహసీల్దార్ గాయత్రి : కొత్త రేషన్ కార్డు దరఖాస్తుదారులు జూలై 14 వరకే దరఖాస్తులు స్వీకరిస్తామన్న అపోహలు నమ్మొద్దని తాసిల్దార్ గాయత్రి అన్నారు. అలాగే రేషన్ కార్డు అనేది నిరంతర ప్రక్రియ అన్ని దీనికి చివరి తేదీ అనేది లేదు మీరు ఎప్పుడైనా కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకోవచ్చు అలాగే పాత రేషన్ కార్డులు కుటుంబ సభ్యులను యాడ్ చేసుకోవచ్చు.



# బోనాల పండుగ సందర్భంగా హాఫీజ్ పేట్‌లో కనీస వసతులు ఏర్పాటు చేయాలి

**బిజెపి నాయకులు కుమ్మరి జితేందర్**




**శేరిలింగంపల్లి,జూలై 10 (ప్రజాజ్యోతి) :** బోనాల పండుగ సందర్భంగా హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని గ్రామ దేవాలయాల వద్ద కనీస వసతుల గురించి.హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది,గత సంవత్సరం బోనాల పండుగ సందర్భంగా అరకొర వసతులతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు,శాంతి నగర్, హుడా కాలనీ,గంగారం,మదీనా గూడ, హాఫీజ్ పేట్ గ్రామం,ఆల్విన్ కాలనీ, ప్రజయ్ సిటీ సాయి నగర్లో గ్రామ దేవాలయాల పరిసరాలు శుభ్రపరచడం, దేవాలయం వద్ద,పరిసర ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాటు చేయడం, దేవాలయాలకు వెళ్ళే రోడ్డు మరమ్మత్తు చేయాలి,దేవాలయాల వద్ద మంచి నీరు ఏర్పాటు చేయాలి, ముఖ్యంగా మహిళలు బోనాలు అమ్మవారికి సర్పించే వరకు సంబంధిత అధికారులను, దేవాలయం వద్ద ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేయాలి అని కోరడం జరిగింది.మైహోమ్ జెవెల్ నుండి సరస్వతీ విద్య మందిర్ వరకు నూతన రోడ్డు ఏర్పాటులో నాణ్యత పాటించాలి.మంజీర పైపు లైన్ రోడ్డు మైహోమ్ జెవెల్ నుండి సరస్వతీ విద్య మందిర్ వరకు నూతన రోడ్డు ఏర్పాటులో కనీస నాణ్యత పాటించకుండా,రోడ్డు గుంతల్లో బిల్డింగ్ వేస్ట్ మెటీరియల్ వేసి,గుంతలను పూడ్చుటంతో,రోడ్డు నాణ్యత లేకుండా, కొన్ని రోజులకు రోడ్డు మొత్తం డ్యామేజ్ అవుతుంది, కావున సంబంధిత అధికారులచే పర్వేక్షించి సమస్యని పరిష్కరించగలరు అని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి, మాజీ కౌన్సిలర్ రమణయ్య, డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, బీజేపీ నాయకులు నరసింహ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కొరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించిన కె.వి.ఆర్ మల్లంపేట్ వాసులు



**కుత్బుల్లాపూర్ జూలై 10 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ పరిధిలోని కె.వి. ఆర్ వ్యాలీ వాసులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య ఉందని జనియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి దృషిటికి రాగ సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి త్వరలో పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోన్ ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవం రెడ్డి, పద్మ రావు, మనోజ్ రెడ్డి, లక్ష్మ రెడ్డి, రాజేష్, రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హరి వర్ధన్ రావు, సుజిత్, పవన్, కిరణ్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గురువారం గురు పూర్ణిమ వేడుకలలో పాల్గున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జులై 10 (ప్రజాజ్యోతి) :** గురువారం నాడు గురు పౌర్ణమిని పురస్కరించుకుని వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బోయినపల్లి జయనగర్ కాలనీ లోని షిర్డీ సాయి, అమృత సాయి, దేవాలయంలో ఉదయం 5.30 గంటలకు పాదుక పూజ, పంచామృత అభిషేకం, అలంకరణ, హారతి తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్య అతిధులుగా ఫల్గుణి ఆయన కుటుంబసభ్యులు, టీంకు గౌడ్ల తోకలిసి ప్రత్యేక పూజలు నిరవహించారు ఈ క్రమంలో మధ్యాహ్నం భజన సంకీర్తనల ఆలయ ఆవరణలో స్వామి వారి పల్లకీ సేవ నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, జంపన ప్రతాప్‌లు ముఖ్య అతిధులుగా ఫల్గుణి కాకడ హారతితో ప్రారంభమై ప్రత్యేక పూజల నిర్వహించారు. కార్యక్రమంలో మల్లారెడ్డి సతీమణి కల్పనా రెడ్డి భద్ర రెడ్డి, ప్రీతి రెడ్డి, అరుణ్ యాదవ్. బంగారు సదానంద్. క్రాంతి. హరికృష్ణ ఆలయ సభ్యులు పూర్ణ చందర్ గుప్తా, రామకృష్ణ గుప్తా తదితరులు పాల్గున్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన చైర్మన్ గుంటి లక్ష్మణ్



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 10 (ప్రజా జ్యోతి) :** గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎల్బీనగర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో గల శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన దేవాలయ ఫౌండర్ ట్రస్టీ,చైర్మన్ గుంటి లక్ష్మణ్, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్తలు ముక్కపల్లి బాలకృష్ణ,సొనాటి స్వప్న,చెరుకు భవాని శంకర్,తిగుక్క యాదగిరి,పట్టపర్ల సాయికుమార్ లతో కలిసి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి నూతన కమిటీ ఆధ్వర్యంలో ఆలయం మరింత అభివృద్ధి చెందాలని చల్లటి ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గుంటి లక్ష్మణ్ మాట్లాడుతూ గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడం సంతోషంగా ఉందన్నారు.శ్రీ షిరిడి సాయిబాబా ఆశీస్సులు అందరి భక్తులపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. పండుగలు ప్రజల మధ్య స్నేహ సంబంధాలను, అనుబంధాలు ఆత్మీయతలను పెంపొందిస్తాయన్నారు. ప్రతి భక్తుడు భక్తి భావాన్ని పెంపొందించుకొని శ్రీ షిరిడి సాయిబాబా సేవలో తరించి తమ జన్మను సార్థకం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా కాగడ హారతి,దత్తాత్రేయ స్వామి సాయినాథుల వారికి పంచామృత అభిషేకము, అనంతరం అర్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం మధ్యాహ్న హారతి అనంతరం ఆలయానికి విచ్చేసే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం సంధ్యా హారతి పల్లకి సేవ, శేజా హారతి వంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.

# ఇంజనీర్ పుల్లయ్యకు పుష్పగుచ్చం సమర్పించిన గెజిటెడ్ అధికారుల సంఘం



**శేరిలింగంపల్లి, జూలై 10 (ప్రజాజ్యోతి) :** గురుపూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని, తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి (ఎస్ బిటిఇటి) కార్యదర్శి ఇంజినీర్ ఎ.పుల్లయ్యకి, ఆయన విద్యారంగంలో అందిస్తున్న అపూర్వ సేవలకు, దూరదృష్టికి, కార్యదక్షతకు నివాళిగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.బి. కృష్ణ యాదవ్ పుష్పగుచ్ఛం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పుల్లయ్య విద్యా వ్యవస్థలో స్థిరత్వం, నిబద్ధత, మరియు శ్రేష్ఠతకు ప్రతీక. ఆయన సేవా ధోరణి ఉద్యోగ వర్గానికే కాదు, యువతలో సైతం కొత్త ఉత్సాహం నింపుతుంది. ఈ గురుపూర్ణిమ రోజున మనస్ఫూర్తిగా నమస్కరిస్తున్నాను,అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘానికి చెందిన ప్రముఖులు బి.శవన్ కుమార్, కె.సత్యనారాయణ,టి.దేవిడ్సన్ మధుకర్, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,జూలై 10 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోని తారానగర్, రాజీవ్ గృహకల్ప, గచ్చిబౌలి డివిజన్ లోని నేతాజీనగర్ పలు కాలనీలలోని సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ వారి పిలుపు మేరకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదములను స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. తెల్లవారు జాము నుండే సాయిబాబా దేవాలయానికి భక్తులు పోటేత్తారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఏది ఆశించకుండా గురువు తన శిష్యుడికి విద్యను నేర్పిస్తారు. దాంతో శిష్యుడు తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తాడు.ఇదీ గురు శిష్యుల సంబంధం, ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధమని పేర్కొన్నారు.గురువులను ప్రతి విద్యార్థి గౌరవించుకునేందుకు కృషి చేయాలని, అప్పుడే సంస్కారవంతమైన విద్య లభిస్తుందని వివరించారు. విద్యార్థులు గురువు బాటలో నడిస్తే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అందుకునేందుకు వీలుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, నారాయణ, లక్ష్మణ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బసవయ్య, మనోజ్, శ్రీనివాస్, కుమార్,మహేందర్, షఫీ మహిళలు చంద్రకళ,లక్ష్మి, కుమారి,సుధారాణి, గంగ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రశేఖర్ రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**మహేశ్వరం,జులై 10, (ప్రజా జ్యోతి) :** మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలం దిల్వార్ గూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి దురదృష్టవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాలమరణం చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆయన నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో భాగస్వాములు అయిన సబితా "చంద్రశేఖర్ రెడ్డి గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు.అలాగే ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబానికి ధైర్యం చెప్పారు.

# షిరిడి సాయినాధుని ఆలయాన్ని సందర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, జులై 10, (ప్రజాజ్యోతి) :** ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలోని కొంగర గ్రామం మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో గురు పౌర్ణమి సందర్భంగా షిరిడి సాయినాధుని ఆలయాన్ని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "గురువులు మన జీవితాన్ని మార్గనిర్దేశం చేసే మహానుభావులు. వారి ఆశీస్సులతోనే మన ప్రయాణం సార్థకమవుతుందని అన్నారు. తదుపరి, ఆమె అందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా మందిరాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి

**- మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ముఖేష్ ముదిరాజ్ భిక్షపతి చారి**



**మహేశ్వరం, జులై 10,(ప్రజా జ్యోతి) :** గురుపూర్ణిమ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి, మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ముఖేష్ ముదిరాజ్, భిక్షపతి చారి లతో కలిసి పలు సాయిబాబా మందిరాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొంతమంది రిటైర్డ్ గురువులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కార్పొరేటర్లు కిసరి గోవర్ధన్ రెడ్డి, సోమేశ్వర్, రమేష్ ముదిరాజ్, సుధాకర్, ప్రసాద్, భీంరాజ్, నర్సింహ, తిరుపతి రెడ్డి మల్లికార్జున్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి టెన్నిస్ క్రికెట్ పోటీలకు జ్యోతి విద్యార్థులు ఎంపిక

జగిత్యాల టౌన్,జులై 10, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణం లోనీ జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ కి చెందిన విద్యార్థులు టెన్నిస్ క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు జూన్ 21- 23 రోజున మహబూబాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 4వ తెలంగాణ టెన్నిస్ క్రికెట్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్



ఛాంపియన్ షిప్ యు-14 లో జె. దీక్షిత్,సుమంత్,ఎం. విష్ణు, బి.సాయి నికేత్ అదే విధంగా యు- 17 లో ఈ. విశాల్,ఎండి.వదూద్, ఎన్. సాత్విక్, బి.మెహర్ చంద్ర , అక్రమ్ లు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి జూలై 11 నుండి 13 వరకు ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు లో నిర్వహించే జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. తెలంగాణ కి తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న 15 మందిలో యు -14 లో నలుగురు,యు- 17 లో 5 గురు జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ నుండి ఉండటం జిల్లా కే గర్వకారణం.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు విద్యార్థులను అభినందించి జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గ దేవి దేవాలయంలో ఘనంగా శాకాంబరి నవరాత్రి ఉత్సవాలు..

### పదవ తేదీన జరిగే అమ్మవారి ముగింపు ఉత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలి.

కరీంనగర్ బ్యూరో,జూలై 10, (ప్రజాజ్యోతి)
కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ విజయదుర్గ దేవి ఆలయంలో శాకాంబరి అమ్మవారి ఆషాడ మాస నవరాత్రి ఉత్సవాలు అంగరంగవైభవంగాజరుగుతున్నాయి. శాకాంబరి ఉత్సవాల్లో భాగంగా ఈనెల పదవ తేదీ , చివరి రోజున శాకాంబరి అమ్మవారి విశేష అలంకరణ దర్శనం ,మహా హారతి లను వైభవంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది. శాకాంబరి ఉత్సవాలు అంటే అమ్మవారిని శాఖాహారంతో అలంకరించి పూజించే ఒక పండుగ అని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఇది ఆషాడ మాసంలోనే వస్తుందని, ఉత్సవాలలో అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు,



పండ్లు , ఆకుకూరలతో అలంకరించడం జరుగుతుందని తెలిపారు. శాకంబరి ఉత్సవాలు ఆహార భద్రత , పంటల సమృద్ధి, ప్రకృతి యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తాయన్నారు. ఈ ఉత్సవాలకు అశేష సంఖ్యలో తరలివచ్చే భక్తులు అమ్మవారితో తమ బంధాన్ని పెంచుకుంటారని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు. పదవ తేదీన జరిగే నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమాలను సమస్త భక్తులు విజయవంతం చేసి, అమ్మవారి ఆశీర్వాదం పొందాలని విజ్ఞప్తి చేశారు.

## వేద పండితులు పరాంకుశం లక్ష్మణాచార్యను సత్కరించిన బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు...

### గురువులు ప్రతి ఒక్కరి జీవితానికి దిక్సూచి లాంటివారు...

కరీంనగర్ బ్యూరో,జూలై 10, (ప్రజాజ్యోతి)
గురుపౌర్ణమి పురస్కరించుకొని బుధవారం రోజున కరీంనగర్ విద్యానగర్ కు చెందిన వేద పండితులు పరాంకుశం లక్ష్మణాచార్య



ను బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఘనంగా సత్కరించి, ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రావు మాట్లాడుతూ గురు బ్రహ్మ గురు విష్ణు.. గురుదేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః...! , గురువు లేనిదే జీవితం లేదని, గురువులు ప్రతి ఒక్కరి జీవితానికి దిక్సూచి లాంటివారన్నారు. జీవితానికి అవగాహననిచ్చే విజ్ఞానదాత, స్ఫూర్తినిచ్చే మార్గదర్శి గురువేనన్నారు. తల్లిదండ్రులు జన్మను ప్రసాదిస్తే , జీవితానికి వెలుగును ప్రసాదించేది గురువు అన్నారు. పరిస్థితులు అయోమయంలో, సందిగ్ధంలో ఉన్నప్పుడు దారి చూపే గురువు ప్రతీ ఒక్కరికీ అవసరమని తెలిపారు. జీవితంలో నిలదొక్కు కోవడానికి నాకు ఎన్నో విషయాల ను నేర్పి అండగా నిలిచి,నన్ను మంచిమార్గంలో పెట్టిన ఎవరైనా , నాకు మంచి బోధించిన వారు... ప్రతి ఒక్కరూ నాకు గురువులేన్నారు. అలాంటి గురువులందరికి హృదయ పూర్వక గురు పౌర్ణిమ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో .న్యాత.ప్రవీణ్,పలాజీ.ప్రదీప్,విద్యాసాగర్,అరుణ్,చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# యువతే కుటుంబ నిర్మాణ మార్గదర్శులు – సమానత్వం, ఆశతో నిండి ఉన్న భవిష్యత్తుకి మార్గం

జగిత్యాల టౌన్, జులై10, ప్రజాజ్యోతి
ప్రతి సంవత్సరం జూలై 11న జరుపుకునే ప్రపంచ జనాభా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా జనాభా సంబంధిత సమస్యలపై అవగాహన కలిగించడానికి, ప్రభుత్వాల దృష్టిని ఆవశ్యకమైన జనాభా విధానాలపై నిలిపేందుకు, సమాజాన్ని జాగృతం చేయడానికి జరుపుకుంటారు. 2025 సంవత్సరానికి గాను అంతర్జాతీయంగా తీసుకున్న ఇతివృత్తం "న్యాయసమ్మతమైన, ఆశావహమైన ప్రపంచంలో యువత తాము కోరుకునే కుటుంబాలను సృష్టించే శక్తిని కలిగించాలి" అనేది ఈ సందేశం.
ఈ ఇతివృత్తం ద్వారా ప్రధానంగా యువత శక్తిని గుర్తించి, వారికి అవసరమైన విద్య, ఆరోగ్యం, ఉపాధి, కుటుంబ ప్రణాళిక, బాల్య వివాహాల నివారణవంటిఅంశాలలో చైతన్యంకలిగించాల్సినఅవసరాన్ని నొక్కిచెప్పుతుంది. కుటుంబ నిర్మాణం అనేది వ్యక్తిగత నిర్ణయం అయినప్పటికీ, అది సమాజ నిర్మాణాన్ని ప్రభావితం చేసే అత్యంత ప్రాధాన్యత గల అంశం. యువతకి సరైన మార్గదర్శనం లేకపోతే, జనాభా పెరుగుదల అనేక సమస్యలకు దారితీస్తుంది %-% పేదరికం, నిరుద్యోగం, ఆకలి, వనరుల కొరత మొదలైనవి.
ఈ దినోత్సవం యొక్క నేపథ్యం 1987లో ప్రపంచ జనాభా 5 బిలియన్లను దాటి, యునైటెడ్ నేషన్స్ అంచనాల ప్రకారం భవిష్యత్తులో జనాభా శాతం తీవ్రంగా పెరుగుతుందన్న ఆందోళనల మధ్య 1989లో యూ ఎన్ డి పి ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది. ప్రతి సంవత్సరం భిన్న అంశాలపై దృష్టి సారించి, సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడమే దీని లక్ష్యం.
2025 అంశ విశ్లేషణ:
ఈ సంవత్సర థీమ్ నాలుగు ముఖ్యాంశాలను కలిగి ఉంది:
యువత శక్తిని గుర్తించటం: యువతే భవిష్యత్ భారతాన్ని తీర్చిదిద్దేశక్తి వారినిసామర్థ్యవంతులుగా తీర్చిదిద్దడం అనేది దేశాభివృద్ధికి బలమైన పునాది. విద్య, నైపుణ్యం, కుటుంబ నియంత్రణపై అవగాహన అవసరం.ఆ
సమానత్వంపై దృష్టి: సమాజంలోని అన్ని వర్గాల యువతకు %-% అగ్ర, పేద, పట్టణ, గ్రామీణ, అణగారిన తరగతులకూ %-% సమాన అవకాశాలు కల్పించాలి. తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, పాలకులు ఈ విషయంలో చైతన్యం కలిగి ఉండాలి.
భవిష్యత్తుపై ఆశ: యువత తమ కలలను నెరవేర్చుకునే విధంగా సాంకేతిక శిక్షణ, సురక్షిత వాతావరణం, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. అంతేకాక, కుటుంబ నిర్మాణాన్ని వారి అవసరాలకు అనుగుణంగా నిర్ణయించుకునే స్వేచ్ఛ ఇవ్వాలి.
కుటుంబ నిర్మాణ స్వేచ్ఛ: నేడు యువతపై సమాజం, కుటుంబం, ఆర్థిక పరిస్థితులు ఒత్తిడిగా మారుతున్నాయి. బాల్యవివాహాలు, అణచివేతలు, లైంగిక అనుసరణలపై హక్కుల హీనత %-% ఇవన్నీ సమస్యలే. యువతకు జ్ఞానంతో కూడిన స్వేచ్ఛ, ఆరోగ్యకరమైన సంబంధాలపై అవగాహన అవసరం.
భారతదేశం సన్నివేశం:



భారతదేశం జనాభాలో ప్రపంచంలోనే రెండోస్థానంలో ఉన్న దేశం. జనాభా పెరుగుదల రేటు తగ్గుతూనే ఉన్నా, యువత శాతం అత్యధికంగా ఉన్నది కూడా మన దేశమే. మనం జనాభా డివిడెండ్ ని పూర్తిగా ఉపయోగించాలంటే, యువతకు గర్భనిరోధకాలు, కుటుంబ నియంత్రణ, లైంగిక విద్య వంటి అంశాల్లో స్వేచ్ఛ, అవగాహన కలిగించాల్సిన అవసరం ఉంది.
తెలంగాణ %-% ఆంధ్రప్రదేశ్ సూత్రాలు:
ఈ రెండు రాష్ట్రాల్లో యువత అధికంగా ఉన్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా బాల్యవివాహాలు, కష్టనష్టాల మధ్య పెళ్లిళ్లు వంటి అంశాలు జరుగుతున్నాయి. ప్రభుత్వాలు "పిల్లలు చదువుకున్న తర్వాతే పెళ్లిళ్లు", "ప్రతీ కుటుంబానికి ఆరోగ్య కార్యాచరణ" వంటి కార్యక్రమాలు చేపట్టాలి. ఆయా యువత సంఘాలు, కళాశాలలు, గ్రామ సభలు కలిసి ఈ సమస్యలపై చైతన్యాన్ని కలిగించాలి.
ప్రపంచ జనాభా దినోత్సవం మనకు ఒక జ్ఞాపకంగా ఉండాలి %-% ఈ భూమి మీద ప్రతి మనిషికి స్థానం ఉండాలి, కానీ ఆ స్థానం సమర్థవంతమైన జీవనంతో కూడినదై ఉండాలి. యువత తమ జీవితాలను గౌరవప్రదంగా తీర్చిదిద్దుకునే స్వేచ్ఛ, అవగాహన, ఆధారాలు ఉండాలి. కుటుంబాన్ని ఎప్పుడూ, ఎలా, ఎవరితో ప్రారంభించాలో అనేది వారి నిర్ణయం కావాలి. కానీ ఆ నిర్ణయం విద్య, అవగాహన, సమర్థతతో కూడి ఉండాలి.
ఈ సందర్భంగా మనమంతా యువత కోసం ఒక ఆశాజనక భవిష్యత్తును నిర్మించేందుకు కట్టుబడి ఉండాలి %-% అది కుటుంబానికి కూడా, దేశానికీ పునాది అవుతుంది.
జనాభా నియంత్రణ కాదు %-% సమర్థమైన జనాభా నిర్మాణం లక్ష్యం కావాలి

## ఎమ్మెల్సీ ఎల్ రమణ ను కలిసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం

జగిత్యాల్ టౌన్,జులై 10, (ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు అనంతరం గురువారం రోజున ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ ని వారి కార్యాలయంలో కలసి ఎమ్మెల్సీ కి పుష్ప గుచ్చం, మేమెంటును అందజేశారు. నూతన కార్యవర్గాన్నికి ఎమ్మెల్సీ రమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాత్రికేయులతో ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల ఎస్ కే ఎన్ఆర్ డిగ్రీ కళాశాల 60 సంవత్సరాలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు.జగిత్యాల పట్టణ యావరోడు విస్తరణ యుద్ధ ప్రాదిపాదికనతో వెను వెంటనే పూర్తి చేయాలని, కొండగట్టు దేవస్థానం జగిత్యాల జిల్లాలోనే అతి పెద్ద దేవాలయంమని కొండగట్టు దేవాలయా అభివృద్ధి, గత ప్రభుత్వం ఇచ్చిన, గతంలో ఉన్న జీవోలు అన్ని అమలు చేయాలని అదనంగా పనులు చేపట్టాలని ఎంత మేరా ఫండ్ వచ్చింది ఎంతవరకు పనులు జరిగినాయి. ఇంకేమైనా పనులు జరగవలసి ఉన్నదా దీనిపై పూర్తి వివరాలు నివేదిక ఇవ్వవలసిందిగా వారు కోరనైనది, భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు అందించాలని కోరారు.డబుల్ బెడ్ రూమ్ నూక పెల్లి అర్బన్ కాలనీ మౌలిక సదుపాయాలపై వారు మాట్లాడుతూ డబల్ బెడ్ రూములు పేదలకు ఇచ్చినప్పటికీ అక్కడ పూర్తిస్థాయిలో డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు, పరిశుద్యం శానిటేషన్ పై దృష్టి పెట్టాలని, పెండింగ్ లో ఉన్న పనులు



పూర్తి చేసి, ప్రజలకు బస్సు సౌకర్యం అందించాలని కోరినారు.జగిత్యాల మెడికల్ కాలేజీ ని పూర్తిస్థాయిలో నిర్మాణాలన్నీ కంప్లీట్ చేసి పేదలకు తక్షణమే వైద్య సహకారం అందేలాగా చొరవ చూపించాలని,మెడికల్ కాలేజ్ విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు అందించాలని కోరారు.తెలంగాణలోనే అతిపెద్ద మ్యాంగో మార్కెట్ జగిత్యాల జిల్లాలో ఉన్నదని వెజిటేబుల్ రైతులకు చాలా ఇబ్బందులు ఉన్నాయి కోతుల బెడదతో రైతులు చాలా నష్టపోతున్నారని దానిపై కూడా అధికారులు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు తెలుపగలరని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ద్యావర సంజీవరాజు, కార్యదర్శి మేనేని రవీందర్ రావు, ఉపాధ్యక్షుడు పిప్పరి శ్రీనివాస్, రాగం రమేష్, కోశాధికారి మేనేని శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రేణిగుంట శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆముదలింగారెడ్డి, కార్యవర్గ సభ్యులు మాకు రాజలింగం, గుగ్గిళ్ళ సత్యనారాయణ, భూమి వేణు మాధవ్, గోపడి నరేందర్ రావు, కొప్పుల శ్రీధర్, ఎండి ఆజం, మాణిక్యం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు6

## మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనుల వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో,జూలై 10, (ప్రజాజ్యోతి)
జిల్లాలో వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, పాఠశాలలు,



అంగన్వాడీల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.
ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనపై ఇంజనీరింగ్, జిల్లా అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా పరిషత్, ఉపాధి హామీ, పంచాయతీ రాజ్ తదితర శాఖ ద్వారా వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులకు మంజూరైన పనులు ఆగస్టులోగా పూర్తి చేయాలని అన్నారు. ఇంకా గ్రౌండింగ్ పూర్తికాని పనులకు సంబంధించి రెవిన్యూ, ఇంజనీరింగ్ పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో నూరు శాతం గ్రౌండింగ్ పూర్తిచేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో టాయిలెట్స్, ప్రహరీ గోడ, కిచెన్ షెడ్ నిర్మాణం వంటి పనులు, పీఎంశ్రీలో ఎంపికైన పాఠశాలల్లో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాల అభివృద్ధి పనుల కోసం వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో మంజూరైన సైన్స్ ల్యాబ్ గదులు, కంప్యూటర్ గదులు అదనపు తరగతి గదుల నిర్మాణంపై దృష్టి పెట్టాలని తెలిపారు. కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల హాస్టల్ బ్లాక్ త్వరగా పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ భవనాల్లోకి మార్చిన 73 అంగన్వాడీ కేంద్రాలకు మరమ్మతులు అవసరమని, ఈ పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మౌలిక వసతులు, అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్ ఇంజనీరింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

చొప్పదండి, జూలై 10 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలంలో ఎమ్మెల్యే సత్యం అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన , ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో భాగంగా చొప్పదండి మున్సిపాలిటీ ద్వారా కొనుగోలు చేసిన ఇంటింటి నుండి తడి చెత్త పొడిచెత్త సేకరించే 40 లక్షల రూపాయల విలువ గల ఐదు నూతన వాహనాలను ప్రారంభించారు. జవహర్ నవోదయ విద్యాలయంలో 15 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అనంతరం విద్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వనమహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్నకొండ గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో మడేలయ్య స్వామి గుడి వద్ద నూతనగా ఏర్పాటు చేసిన బోర్ మోటార్, రాజన్నల కులస్తుల గొర్రె మేకల సహకార మార్కెట్టులో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైటును ప్రారంబించారు. ఆర్నకొండ బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్



పార్టీ జెండాను ఆవిష్కరించారు. గురుపౌర్ణమి పురస్కరించుకుని మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గీర్వాణి విద్యాలయంలో గురు పౌర్ణమి వేడుకలు.

చొప్పదండి, జూలై 10 (ప్రజా జ్యోతి):
చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో గురు పౌర్ణమి వేడుకలు యోగా చార్యులైన ఆచార్య ప్రేమ్ సహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురు



పౌర్ణమి వేడుకను వేదవ్యాస మహర్షి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జరుపుకుంటామని,తన శిష్యుడైన దత్తాత్రేయకు హితభోధనచేయడం ఎలానో,ఈ గురుపూజ చేయడం వలన ఉత్తమ భావాలు కలిగి, సరైన మార్గంలో నడవడానికి పునాది వంటిదని, మునుముందు ఉపయోగకరమని, విద్యార్థులందరికీ హిత బోధన చేశారు.కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య , పాఠశాల ప్రిన్సిపాల్ సొప్పరి ప్రతాప్, పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న భజన మండలి

చొప్పదండి, జూలై 10 (ప్రజా జ్యోతి):
గురు పౌర్ణమి పురస్కరించుకొని పెగడపల్లి మండలం రామభద్రనిపల్లె గ్రామం విజయలక్ష్మి గణపతి దత్తాత్రేయ మందిరంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో ఆలయ కమిటీ పిలుపుమేరకు చొప్పదండి నుండి జ్ఞాన సరస్వతి భజన మండలి, హనుమాన్ భజన మండలి సభ్యులు పాల్గొన్నారు. వీరు ఆలపించిన భజన పాటలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ మేరకు కళాకారులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో జానపద అవార్డు గ్రహీత డోలక్ రాజు, ఉత్తమ గాయకుడు చీకట్ల లచ్చయ్య, జ్ఞాన సరస్వతి ప్రధాన సభ్యురాలు దండే రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో ఘనంగా పౌర్ణమి వేడుకలు

చొప్పదండి, జూలై 10(ప్రజా జ్యోతి):
చొప్పదండి జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జ్ఞాన సరస్వతి అమ్మవారికి అభిషేకాలను నిర్వహించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీ భాష్యం నవీన్ కుమార్ లు భక్తులకు పూజా కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం అమ్మవారి పల్లకి సేవలు నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారి పల్లకి సేవలో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.



## ఆపదలో అండగా లక్కినేని

• పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన

• మాజీ జడ్పిటిసి డాక్టర్ లక్కినేని రఘు.

కల్లూరు జూలై 10(ప్రజా జ్యోతి):
మున్సిపాలిటీ పరిధిలో పలు రకాల సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పలువురికి మాజీ జెడ్పిటిసి డాక్టర్ లక్కినేని రఘు ఆర్థిక సహాయం అందిస్తూ తనౌధర్యాన్ని చాటుకున్నారు. స్వతహాగా రాజకీయ రంగంలో ప్రజా సేవలు అందించే కుటుంబం నుంచి వచ్చిన ఆయన రకరకాల సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారి వివరాలు స్వయంగా తెలుసుకుని వారి కుటుంబాలకు వెళ్లి తన వంతు ఆర్థిక సహాయం అందిస్తూ అధైర్య పడకండి అందరికీ అండగా ఉంటాం అని భరోసా ఇస్తూ బాధితులకు కొండంత అండగా నిలుస్తున్నారు. ప్రముఖ సైకిల్ రిపేర్ సీనియర్ మెకానిక్ తన



కాలికి గాయమై ఇంటికి పరిమితం అవడంతో కుటుంబం సమస్యలు ఎదుర్కొంటున్న సమయంలో స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకుని 25 కేజీల బియ్యం ప్యాకెట్ మూడువేల రూపాయలు నగదు వారికి అందించారు.ప్రముఖ పాత్రికేయులు ఉబ్బన. బాబురావు( చంటి మన తెలంగాణ) తన కాలుకి గాయమై వైద్య సహాయం పొందుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం వారికి మూడు వేల రూపాయల నగదు అందించారు.కప్పలబంధం రోడ్ లో తోట ధర్మ తండ్రి దశ దిన కర్మలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల నగదు అందించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడిన పుల్లయ్య బంజర రోడ్డుకు చెందిన కుండలాలయను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.కోట శివయ్య సతీమణి సులోచన గుండె సంబంధిత వ్యాధితో ఖమ్మంలోని ఒక ప్రముఖ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతుండగా ఆయన వారిని సందర్శించి భయపడవద్దు,ధైర్యంగా ఉండాలని వారికి చెప్పి,అక్కడి వైద్యులతో స్వయంగా మాట్లాడి మెరుగైన వైద్య సహాయం అందించాలని కోరారు.ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు తన వంతు సహకారం అందిస్తూ అండదండగా నిలుస్తున్న డాక్టర్ లక్కినేని రఘు సేవలు ఎంతో అభినందనీయమని పలువురు చర్చించుకుంటున్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు... హాజరైన ఎమ్మెల్యే రాగమయి.

సత్తుపల్లి జూలై10(ప్రజా జ్యోతి).

పట్టణ,మండలంలో గురు పౌర్ణమి వేడుకలు సాయిబాబా ఆలయాల్లో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని జేవియర్ పార్క్ ఎదురుగా షిర్డీ సాయిబాబా



ఆలయం, కొత్తూరు లోని సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేయగా,ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనరు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినారు. ఆలయంలో నారాయణ సేవ,అన్న ప్రసాదం,మధ్యాహ్నం హారతి, 108 దీపాల హారతి, సంధ్య హారతి,పల్లకి ఉత్సవం, షేజాతర లతో బాబాకు పూజలు అందించారు. ఆయా ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని శాసన సభ్యురాలు ప్రారంభించారు. ఈ వేడుకలకు భక్తులు అధికంగా హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## సిండికేట్ వ్యవస్థను నిర్మూలించాలి

ఇల్లందు, జులై 10, ప్రజాజ్యోతి:
ఇల్లందులో రాజ్యమేలుతున్న సిండికేట్ వ్యవస్థను నిర్మూలించాలని బిజెపి మండల అధ్యక్షుడు భట్టు రమేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అబ్కారి శాఖ సీఐకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు పరిసర ప్రాంతాల్లో బెల్ట్ షాపులు ఎక్కువ అవ్వడమే కాకుండా ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు (క్వార్టర్ బాటిల్ పై రూ. 50 ) విక్రయిస్తూ సామాన్య ప్రజలు జేబులను



కొల్లగొడుతున్నారన్నారు. పట్టణంలోనిని వైన్ షాపులు సిండికేట్ వ్యవస్థలు ఏర్పాటు చేసుకొని బెల్ట్ షాపులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని, అందువల్లనే వైన్ షాపులల్లో సరైన మద్యం ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని పేర్కొన్నారు. కొత్త కొత్త బ్రాండ్ల వల్ల ప్రజల ఆరోగ్యానికి హానికలిగే ప్రమాదం ఉందని, సిండికేట్ వ్యవస్థ వల్ల రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాన్ని సైతం గండికోడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ ఇండియాలో భాగంగా అని క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్లైన్ పేమెంట్ ను ప్రోత్సహిస్తుంటే సిండికేట్ వ్యవస్థలో ఆన్లైన్ పేమెంట్ ను తీసుకోకుండా జీఎస్టీ లు కట్టకుండా రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాన్ని రాకుండా ప్రజల ఆదాయాన్ని బ్లాక్ మనీ చేసుకుని సిండికేట్లుగా తయారై తింటున్నారని ఆరోపించారు. తక్షణమే సిండికేట్ వ్యవస్థ, బెల్ట్ షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో అబ్కారీ శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజేష్, శ్రీకాంత్, రాంచందర్ నాయక్, వీరన్న, ప్రవీణ్, బుచ్చన్న, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా గురువును సన్మానించిన దంపతులు

### గల్లా సత్యనారాయణ, శరణ్య

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
గురువారం గురు పౌర్ణమి సందర్భంగా గురువును సన్మానించిన దంపతులు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ గల్లా సత్యనారాయణ, భార్య గల్లా శరణ్య తో కలిసి తమకు విద్యాబుద్ధులు నేర్పించినటువంటి చదువుల గురువు కోయా సులోచన ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా,బోనకల్ మండలం,రావినూతల ఉన్నత పాఠశాలలో నాకు, నా భార్య గల్లా శరణ్యకు విద్య నేర్పిన గురువు కోయా సులోచన ను గురు పౌర్ణమి సందర్భంగా రఘునాథపాలెం మండలం,వేపకుంట్ల ఉన్నత పాఠశాలలో ఆమె కు దంపతులు



కలిసి సాలువాతో ఆమెను సత్కరించారు.మా గురువు నుండి చదువుతోపాటు జ్ఞానం విజ్ఞానం ,సంస్కార,క్రమశిక్షణ,పోరాటం,నిబద్ధత,ధర్మం, విలువలు నేర్చుకున్నామని అవి మా జీవితంలో ఎంతగానో ఉపయోగపడ్డాయని, ఇలాంటి గురువులు ఉంటే విద్యార్థులు ఎంతో ముందుకు వెళ్లగలుగుతారని అన్నారు.ఈ సందర్భంగా కోయా సులోచన మాట్లాడుతూ గల్లా సత్యనారాయణ శరణ్య లు ఇద్దరూ రావినూతల ఉన్నత పాఠశాలలో నా విద్యార్థులు అని,ఇద్దరూ చాలా క్రమశిక్షణ కలిగిన విద్యార్థులు ని అన్నారు.గురు పౌర్ణమి సందర్భంగా గురువారం నన్ను సన్మానించడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పొట్లపల్లి నాగేశ్వరావు,సాయి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మిస్ట్ కళాశాలలో గ్యాస్ పై అవగాహన... హాజరైన మట్టా.

సత్తుపల్లి జూలై10(ప్రజా జ్యోతి).
మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో గ్యాస్ వినియోగం, ప్రమాదాలపై ఇండియన్ గ్యాస్ డీలర్లు వందనపు సత్యనారాయణ, గుండు ఉమామహే శ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు గురువారం ఏర్పాటు



చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాస్ వినియోగంపై జాగ్రత్తలు చాలా అవసరమని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వంట పూర్తి అయిన వెంటనే గ్యాస్ ఆఫ్ చేయాలని, గ్యాస్ సరఫరా చేసే పైపును ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని, ప్రాణాలు పోతే తిరిగి రావని, జాగ్రత్తగా ఉంటే ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆగస్టు మొదటి వారం నాటికి కోడిగుడ్ల సరఫరా టెండర్ ఫైనల్ చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### నిబంధనల ప్రకారం కోడిగుడ్ల టెండర్ నోటిఫికేషన్ జారీ చేయాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు (రెసిడెన్షియల్ పాఠశాలలు), అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన కోడిగుడ్ల సరఫరా టెండర్ ను ఆగస్టు మొదటి వారం నాటికి ఫైనల్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి గురువారం జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు (రెసిడెన్షియల్ పాఠశాలలు), అంగన్వాడీ కేంద్రాల్లో కోడిగుడ్ల సరఫరా టెండర్ ప్రక్రియ,శిథిలావస్థలో ఉన్న భవనాల మార్పు, కామన్ డైట్ మెనూ అమలు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మినహాయించి మిగిలిన సంక్షేమ హాస్టల్, కేజీబీవీ, అంగన్వాడీ కేంద్రాలు, ఇతర విద్యా సంస్థలకు జిల్లా స్థాయిలోనే అవసరమైన కోడిగుడ్లు కొనుగోలు చేసేందుకు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కొనుగోలు కమిటీకి అధికారాలు అప్పజెప్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు.జిల్లా కొనుగోలు కమిటీలో విద్యాశాఖ అధికారి,ఎస్సీ అభివృద్ధి అధికారి, బీసీ సంక్షేమ అధికారి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి,గిరిజన సంక్షేమ అధికారి,రెసిడెన్షియల్ విద్యా సంస్థల జిల్లా కో-ఆర్డినేటర్లు,పశుసంవర్ధక శాఖ అధికారి, ఆగ్ మార్క్ అధికారులు



సభ్యులుగా ఉంటారని అన్నారు.ఆగస్టు మొదటి వారం వరకు జిల్లాలో మధ్యాహ్నం భోజనం మినహాయించి మిగిలిన రెసిడెన్షియల్ విద్యాసంస్థలు,అంగన్వాడి కేంద్రాలకు అవసరమైన గుడ్లను స్థానికంగా సరఫరా చేసేందుకు టెండర్లను ఫైనల్ చేయాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.అంగన్వాడి కేంద్రాలు, కేజీబీవీలు, ఇతర విద్యా సంస్థలకు సరఫరా చేసే విధంగా టెండర్ ప్రక్రియ నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. నూతన టెండర్లు ఫైనల్ అయ్యే వరకు ప్రస్తుత సరఫరా ప్రక్రియ బ్రేక్ కాకుండా చూసుకోవాలని అన్నారు.జిల్లాలో శిథిలావస్థ భవనాలలో ఉన్న హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలను త్వరగా షిఫ్ట్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.హాస్టల్స్ లో కామన్ డైట్ మెనూ అమలు జరిగేలా చూడాలని అన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీహా సంక్షేమ హాస్టల్స్ ను సంబంధిత అధికారులు తనిఖీ చేయాలని అన్నారు. ప్రతి బుధవారం జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేస్తూ నివేదిక అందించాలని అన్నారు.జిల్లాలోని పాఠశాలల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన క్యాంపులు చేపట్టాలని అన్నారు.పిల్లలకు సేవింగ్స్ ఖాతా,డబ్బులు ఎలా జమ చేసుకోవాలి,ఆర్థిక అంశాల గురించి వివరించాలని అన్నారు. జిల్లాలో 6వ తరగతి విద్యార్థులందరికీ బ్యాంకు ఖాతాలు ప్రారంభించి,దానిని ఎలా వినియోగించాలో అవగాహన కల్పించాలని అన్నారు.షెడ్యూల్ తయారు చేసుకుని ఏ పాఠశాలలో ఎప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారో రిపోర్ట్ అందించాలని అన్నారు.ఈ సమావేశంలో ఎస్సీ అభివృద్ధి అధికారి కస్తాల సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ఎన్.విజయలక్ష్మీ,మైనారిటీ సంక్షేమ అధికారి డా.పురందర్,సి.ఎం.ఓ.రాజశేఖర్ ఇంచార్జ్ బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పురోహితుడు ప్రవీణ్ ను సన్మానించిన కూసంపూడి.

సత్తుపల్లి జూలై10(ప్రజా జ్యోతి).
పట్టణానికి చెందిన పురోహితుడు ఉప్పల ప్రవీణ్ కుమార్ శాస్త్రి ఆధ్యాత్మిక యాత్ర లో భాగంగా బుల్లెట్ బండి పై పదివేల కిలోమీటర్లు,30 రోజులపాటు దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాలు సందర్శించి తను ఆధ్యాత్మిక యాత్రను విజయవంతంగా పూర్తి చేసి తిరిగి సత్తుపల్లి చేరుకున్న క్రమంలో, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆయనను అభినందించి, శాలువాలతో సత్కరించినారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై నెలరోజుల పాటు పుణ్యక్షేత్రాలను సందర్శించటం సాహసం అని, ఆయన ఆధ్యాత్మిక భక్తికి అభినందనలు తెలియజేశారు. ఆయన వెంట నరుకుల్ల శ్రీను, అమరవరపు కృష్ణారావు, చాంద్ పాషా,అద్దంకి అనిల్, పర్వతనేని శివ,మట్టా శివ లు ఉన్నారు.

## 13న జరిగే బీసీ సమర శంఖారావం సభను జయప్రదం చేయండి

### - భద్రాచలం బీసీ ఐక్యవేదిక

భద్రాచలం టౌన్, జులై 10(ప్రజాజ్యోతి):

భద్రాచలం పట్టణంలోని స్థానిక కాంట్రాక్టర్స్ బిల్లింగ్ నందు బీసీ ఐక్య వేదిక భద్రాచలం డివిజన్ కమిటీ అధ్యక్షులు బొల్లి శెట్టి రంగారావు అధ్యక్షతన గురువారం కమిటీ సమావేశం ఏర్పాటుచేశారు ఈ సమావేశంలో భద్రాచలం డివిజన్ బిసి సంఘాల నాయకులు,మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా సమావేశంలో 32 కుల సంఘాలు నాయకులు మాట్లాడుతూ వారి వారి సంఘాలను బలపరుస్తామని బీసీ సంఘాలు అన్నీ ఒకటై ముందుకు వెళదామని 13వ తారీకున జరగబోయే సమర శంఖారావం



సభను జయప్రదం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు తమ్మళ్ల వెంకటేశ్వరరావు , అధ్యక్షులు బొల్లి శెట్టి రంగారావు, ఉపాధ్యక్షులు అనుగోజు నరసింహ చారి , కార్యదర్శి బండారి నాగేశ్వరావు , ట్రెజరర్ కొప్పనాతి శాంతారావు , సహాయ కార్యదర్శి మేకల మల్లు యాదవ్ , తిరుకోళ్లూరి పూర్ణయ్య(పూర్ణ ), పెండోట సత్యం, శ్రీరాముల త్రివిక్రమ్, దార్ల బ్రహ్మానందం, కడియం రామాచారి , ఆలేటి నాగేశ్వర చారి , మల్లాడి వీర్రాజు , మల్లాడి రాధాకృష్ణ , గుండోజు రాణి , పద్మ ప్రియ , జ్యోతి , సరిత , బండారి వెంకట్రావు బత్తుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## దిండిగాల రాజేందర్ జన్మదిన వేడుకలు

ఇల్లందు, జులై 10, ప్రజాజ్యోతి:
బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ జన్మదిన వేడుకలను గురువారం బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక జగదాంబ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ జన్మదిన కేక్ ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుపౌర్ణమి రోజున దిండిగాల రాజేందర్ జన్మదిన జరుపుకోవడం సంతోషకరమని, ఆ సత్య సాయి బాబా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండి వారు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండి భారత రాష్ట్ర సమితిలో మరింతగా సేవలు అందించి భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశి, వైద్యశాల ఆవరణలో మొక్కను నాటారు. అదేవిదంగా కరెంట్ ఆఫీస్ వద్ద గల ప్రభుత్వ పాఠశాలలో 30 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కటకం పద్మావతి, తోట లలితా శారదా, సంద బిందు, చీమల సుజాత, వాంగుడోత్ తార, సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేవిలాల్ నాయక్, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్ హుస్సేన్, నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, అజ్మీరా భావు సింగ్ నాయక్, అబ్దుల్ నబీ, మహమ్మద్






అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, కాసాని హరి ప్రసాద్ యాదవ్, రాచపల్లి శ్రీను, బర్మావత్ లాల్ సింగ్, కడకంచి వీరస్వామి, సంద ప్రవీణ్, నారపాక వసంతరావు, ఎలమందల వాసు, నెమలి ధనలక్ష్మి, కోక్కు సరిత, నారాయణమ్మ, మదర్ బి, బోప్పి భాగ్యలక్ష్మి, తాటి మౌనిక, మునిగంటి శివ, వంగ సునీల్, తోటకూర శ్రీకాంత్, సన రాజేష్, చాంద్ పాషా, నెమలి నిఖిల్, సర్దార్, రామ్ లాల్ పాసి, ములుగుండు ఉపేందర్ రావు, లలిత్ కుమార్ పాసి, శ్రీను, మహేష్, వైకుంఠం, కిషన్ పాసి, వార రమేష్, పరికపెల్లి రవి, కొండూరు రవికాంత్, దుంపటి కృష్ణయ్య, గడ్డి శ్రీను, సయ్యద్ బాబా, మీరజ్ బేగ్, దుంపటి కృష్ణ, కమురుద్దీన్, ఇమ్రాన్, బజారు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో పూజలు

ఇల్లందు, జులై 10, ప్రజాజ్యోతి:
గురుపౌర్ణమిని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ హరిహర క్షేత్ర ఆలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లలిత్ కళామందిర్ రోడ్ లో గల శ్రీ సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, ఇల్లందు ప్రముఖ వైద్యులు డా. మోతిలాల్ - డా. కవిత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇల్లందు నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని ఆ సాయినాధుడికి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ హరి హర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందె సదానందం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, నాయకుడు గిన్నారపు రవి, బిఆర్ఎస్ నాయకులు, సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# రైతుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వ పథకాలు కీలకం కావాలి: జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల జూలై10 (ప్రజాజ్యోతి ప్రతినిధి): :రైతులు ఆర్థికంగా మెరుగుపడేలా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పూర్తిస్థాయి అవగాహన కల్పించి, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో వ్యవసాయ మౌలిక సదుపాయాల రుణాలు,ఆయిల్ పామ్ సాగు,సంబంధిత వ్యవసాయ రుణాల అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రైతుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వ పథకాలు కీలకం కావడంతో,వాటిని ప్రతి రైతుకు చేరవేసి సద్వినియోగం చేసుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.నానో సాంకేతికత ఆధారిత ఎరువుల వినియోగం ద్వారా తక్కువ పరిమాణంలో అధిక ప్రభావాన్ని పొందుతూ,మట్టిసారాన్ని కాపాడడం ద్వారా పంటల ఉత్పాదకతను పెంచాలని సూచించారు.చిన్న ఆహార ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహించేందుకు 'ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్' పథకం ద్వారా 35 శాతం వరకు పెట్టుబడిపై సబ్సిడీ లభిస్తుందని వివరించారు.వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి పథకం ద్వారా రైతులు మరియు వ్యవసాయ సంస్థలు రూ.2 కోట్ల వరకు రుణాలను 3% వడ్డీ సబ్సిడీతో గోదాములు,కోల్డ్ స్టోరేజ్‌లు,ప్రాసెసింగ్ యూనిట్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి దోహదపడుతోందని తెలిపారు.పశు సంవర్ధక అభివృద్ధికి నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ అమలు చేయబడుతోందని,ఇందులో పశు పాలకులు,గొర్రెలు,మేకలు పెంచే రైతులు 50 శాతం వరకు సబ్సిడీ పొందే అవకాశముందని పేర్కొన్నారు.మత్స్యకారుల కోసం ప్రవేశపెట్టిన కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం ద్వారా రూ.50,000 వరకు రుణం లభిస్తుందని తెలిపారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రధాన మంత్రి ఉపాధి హామీ పథకం ఉపయోగపడుతుందని,25%-%35 శాతం సబ్సిడీ లభిస్తున్నట్లు తెలిపారు.ఆయిల్ పామ్ సాగు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఇచ్చే ఉత్తమ అవకాశం కావడంతో, అంతర పంటల ఆదాయం,డ్రిప్ ఇరిగేషన్ పరికరాలపై రాయితీలు,ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు రైతులకు స్థిర ఆదాయాన్ని కల్పిస్తున్నాయని,అధికారులు వీటిపై రైతులకు పూర్తి అవగాహన కల్పించి విజయవంతమైన రైతులను రోల్ మోడల్స్‌గా చూపిస్తూ ఇతరులను ప్రోత్సహించాలని సూచించారు.పంట సీజన్‌కు క్రాప్ బుకింగ్ ప్రక్రియను సమయానికి,సరైన విధంగా పూర్తి చేసి,రైతులకు అవసరమైన వనరులు ముందుగానే అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యవసాయ అధికారులు, పశుసంవర్ధక,మత్స్య శాఖ అధికారులు ప్రతి గ్రామ పంచాయితీ,రైతు వేదికల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.రైతులకు సమాచారాన్ని సులభంగా అందించేలా బ్యాంకులు కూడా సహకరించాలని సూచించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను ప్రతి రైతు ఉపయోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఉద్యాన దర్శిని పుస్తకాన్ని విడుదల చేసి,ఇది రైతులకు ఉపయోగకరమైన మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,ఎల్.డి.యం శ్రీనివాస రావు,ఉద్యానశాఖ జాయింట్ డైరెక్టర్ రామలక్ష్మి,జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్,నాబార్డ్ అధికారులు మనోహర్ రెడ్డి,భుజంగ రావు,పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు,మత్స్య శాఖ అధికారి షకీలా భాను,మండల వ్యవసాయాధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

లక్ష్మణ చాంద, జులై 10 (ప్రజా జ్యోతి) ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ స్కూల్లో వలె ఆర్టీసీ బస్సు ద్వారా ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని బీసీ, ఎస్సీ,ఎస్టీ జేఏసీ జిల్లా కమిటీ సభ్యులు సొన్న భూమేష్ అన్నారు. గురువారం రోజున లక్ష్మణ చాంద మండల తహసిల్దార్ సునితకు




వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల చదువు పట్ల నిర్లక్ష్యం చేస్తుందని పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేకుండా ఉన్నాయని బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు చదువును దూరం చేసే కుట్ర జరుగుతుందని విమర్శించారు. వెంటనే ఈ డిమాండ్ ను పరిష్కరించకపోతే భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేయడానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యావంతులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల ఫోరం నిర్మల్ జిల్లా కన్వీనర్ సమ్మెట దశరథ్, బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు నరేష్, జ్ఞానేశ్వర్, సుంకరి సుదర్శన్ లు పాల్గొన్నారు.

## యోగ తో మానసిక ప్రశాంతత

బోథ్, జూలై 10 (ప్రజా జ్యోతి): ఆరోగ్య పాఠశాలలో భాగంగా రెండో విడత కార్యక్రమం బోథ్ మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాలలో గురువారం విద్యార్థినిలకు యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. యోగ శిక్షకురాలు మునిగెల యోగిత విద్యార్థులకు సూర్య నమస్కారాలు, వీరభద్రసన్, బట్టర్ ఫ్లై వంటి యోగ ఆసనాలు,మానసిక ప్రశాంతత కి ధ్యానం వంటి వాటిని వేయించారు. అనంతరం కేజీబీవీ ప్రత్యేక అధికారిణి రాథోడ్ వలిత మాట్లాడుతూ నిత్యజీవితంలో యోగ బాగా మవ్వాలని ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో యోగాని ప్రవేశ పెట్టడం శుభపరిణామం అని యోగాతో శారీరకంగానే కాక మానసికంగా కూడా దృఢంగా తయారవుతారని తెలిపారు. అలాగే మానసిక ప్రశాంతతతో పాటు విద్యార్థుల్లో ఏకాగ్రత తో పాటుగా ధ్యానం వల్ల చిత్త శుద్ధి పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగా చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం , పిటి ,విద్యార్థులు పాల్గొన్నారు.

## రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

రానున్న ఐదేళ్లలో ఈ కొత్త రైల్వే సర్వీసులు ప్రారంభిస్తామని అన్నారు. 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభించడమే భారతీయ రైల్వే లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. రైల్వే ఎగుమతులు ద్వారా ప్రపంచంలోనే భారత్ కీలక పాత్ర పోషించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక రైల్వే ద్వారా సరుకు రవాణాలో ఇది దేశానికే వెన్నుముకగా నిలవనుందన్నారు. గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 35 వేల కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్‌ను నిర్మించామని వివరించారు. ఇది జర్మనీ దేశంలోని మొత్తం రైల్వే ట్రాక్‌తో సమానమని



సోదాహరణగా చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 5,300 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను భారతీయ రైల్వే నిర్మించిందని చెప్పారు.ఏడాదిలో 30 వేల వ్యాగిన్లు, 15వందల లోకోమోటివ్ లను భారతీయ రైల్వే తయారు చేస్తుందని పేర్కొన్నారు. ఇది ఉత్తర అమెరికా, యూరప్ తయారు చేస్తున్న రైల్వే వ్యాగిన్ల కంటే అధికమన్నారు. మరోవైపు భారతీయ రైల్వేలో పెట్టబడులు రూ. 2 వేల కోట్ల నుంచి రూ. 2.25 లక్షల కోట్లు ఏగబాకాయని చెప్పారు. అందులో రూ. 20 వేల కోట్లు.. పీపీపీ ద్వారా అదనంగా వచ్చాయని ఆయన వివరించారు. జపాన్ సహకారంతో బుల్లెట్ రైలు తయారు చేస్తున్నామన్నారు. ఇది 2026 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని తెలిపారు. 2027లో దీనిని ప్రారంభిస్తామన్నారు. ఇక ఏడాదిలో రైళ్లు పట్టాలు తప్పిన ఘటనలు 170 నుంచి 30కి తగ్గాయన్నారు. మొత్తంగా పరిశీలిస్తే.. రైలు ప్రమాదాలు 80 శాతం మేర తగ్గాయని వివరించారు. ట్రాకులు అప్ గ్రేడ్ చేయడం.. పాయింట్స్, సిగ్నలింగ్ వ్యవస్థలను ప్రతి రోజు సమీక్షించడం ద్వారా ఈ ప్రమాదాల నివారించడం సాధ్యమైందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు.

## మల్నాడు డ్రగ్ పార్టీ కేసులో దర్యాప్తు ముమ్మరం

మొదటిపేజీ తరువాయి..

నోటీసులు జారీ చేసింది. వచ్చే వారం తమ ఎదుట హాజరు కావాలని పబ్బు యజమానులకు నోటీసులు అందజేశారు. మల్నాడు రెస్టారెంట్ సూర్యతో ముగ్గురు పబ్ యజమానులతో సంబంధాలు ఉన్నట్లు- సమాచారం. మూడు పబ్స్ యజమాలతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లుగా ఈగల్ టీమ్ గుర్తించింది. అయితే, పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం ప్రిజం పబ్, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్ పబ్, బ్లాక్ 22 పబ్, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్స్ కు చెందిన యాజమాన్యాలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. అయితే, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానులపై పోలీసులు కేసు నమోదు చేశారు. క్వాక్ పబ్ రాజా శేఖర, కోరా పబ్ పృద్వి వీరమాచినేని, బ్రాడ్ వే పబ్ ఓనర్ రోహిత్ మాదిశెట్టిలపై కేసు నమోదు చేసినట్లు- తెలిపారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లు- సూర్య పేర్కొన్నారు.

# అధికారిక భాషా విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో "దక్షిణ్ సంవాద్" స్వర్ణోత్సవం

హైదరాబాద్, జులై 10, 2025: కేంద్ర ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ అధీనంలో పనిచేస్తున్న అధికారిక భాషా విభాగం తన స్వర్ణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. తమ విభాగాన్ని 1975 జూన్ 26న ఏర్పాటు చేసినట్లు ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపింది. స్వర్ణోత్సవ ప్రారంభ కార్యక్రమాన్ని గత నెల 26న న్యూఢిల్లీలో ఘనంగా నిర్వహించారు. దీనికి తరువాయిగా, "దక్షిణ్ సంవాద్" వేడుకల పరంపరలో భాగంగా నిర్వహించ తలపెట్టిన ప్రధాన వేడుకకు శుక్రవారం (ఈ నెల 11న) హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియం వేదిక కానుంది.ఈ చరిత్రాత్మక కార్యక్రమం వివరాలను ప్రసార మాధ్యమాలకు తెలియజేసే ఉద్దేశంతో, అధికారిక భాషా విభాగం సంయుక్త కార్యదర్శి డాక్టర్ మీనాక్షీ జాలీ ఈ రోజు హైదరాబాద్‌లోని సీజీఓ టవర్స్‌లో పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యక్రమం ఉద్దేశాలు, ముఖ్యాంశాలతో పాటు ఈ కార్యక్రమానికి హాజరు అవుతారని భావిస్తున్న ప్రముఖుల వివరాలను కూడా తెలియజేశారు.




హైదరాబాద్‌లోని పత్రికా సమాచార కార్యాలయం అడిషనల్ డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్ ఈ పత్రికా సమావేశానికి సమన్వయకర్తగా వ్యవహరించారు.మీడియాను ఉద్దేశించి డాక్టర్ మీనాక్షీ జాలీ ప్రసంగిస్తూ, 'దక్షిణ్ సంవాద్' కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి మాన్య శ్రీ జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా ఉంటారని తెలిపారు. రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ గౌరవనీయ శ్రీ హరివంశ్, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ నిత్యానంద్ రాయ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి గౌరవనీయ శ్రీ పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పాల్గొంటారని ఆమె వివరించారు.దక్షిణ భారతదేశంలో వివిధ రాష్ట్రాల నుంచి ఉన్నతాధికారులు, స్కాలర్లు, భాష పట్ల ఉత్సాహం కనబరచే వారు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి తరలివస్తారని కూడా డాక్టర్ మీనాక్షీ జాలీ తెలిపారు. వారిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్నాటకలతో పాటు పుదుచ్చేరికి చెందిన వారు ఉంటారని ఆమె చెప్పారు.స్వర్ణోత్సవ సంవత్సరం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల విజేతలను ఈ వేడుకలో సత్కరించనున్నారు. భాషావ్యాప్తిని ప్రోత్సహించడంతో పాటు సాంస్కృతిక అనుబంధం పట్ల అధికారిక భాషా విభాగానికి ఉన్న అంకితభావాన్ని ఈ సత్కార ఘట్టం చాటిచెప్పనుంది.

**నేపథ్యం:**

కార్యాలయ విధులలో హిందీని ఉపయోగించే ప్రాతిపదికపై మన దేశాన్ని ఏ ప్రాంతం, బీ ప్రాంతం, సీ ప్రాంతం.. ఇలా మూడు ప్రాంతాలుగా వ్యవహరిస్తున్నారు. అధికారిక భాషా విధానాన్ని సమర్ధమంతంగా అమలు చేయడానికి మద్దతిచ్చేందుకుగాను దేశవ్యాప్తంగా టౌన్ అఫీషియల్ లాంగ్వేజ్ ఇంప్లిమెంటేషన్ కమిటీస్ (టీఓఎల్ఐసీస్)ను ఏర్పాటు చేశారు."దక్షిణ్ సంవాద్" కార్యక్రమం ఒక వేడుక మాత్రమే కాదు.. అంతకు మించింది. ఈ కార్యక్రమాన్ని అధికారిక భాష అమలు తీరుతెన్నులలో అయిదు దశాబ్దాలుగా చోటు చేసుకొన్న ప్రగతికి ఒక ప్రతీకగా నిర్వహిస్తున్నారు. అంతేకాదు దేశంలో భాషాపరమైన ఐకమత్యాన్ని బలపరచడంలో దక్షిణాది పోషిస్తూ వస్తున్న చురుకైన పాత్రకు ఈ వేడుక ఒక గుర్తింపుగా కూడా ఉంటోంది. భారతీయ భాషలన్నిటి మధ్య చర్చలను, సహకారాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధానోద్దేశం. ఈ ప్రక్రియలో హిందీ భాష ఒక సమన్వయకర్త పాత్రను పోషిస్తోంది. హిందీ భాష ఒక స్థానాన్ని పూర్తి చేసేదిగానో లేక ప్రత్యామ్నాయంగానో కాకుండా, మన దేశంలోని సుసంపన్న బహుళ భాషల్లో ఓ వారధిలా ఉంటోందని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పనున్నారు.

## ఢిల్లీ సహా ఉత్తరాదిలో స్వల్ప భూ ప్రకంపనలు

మొదటిపేజీ తరువాయి..

సీస్మోలజీ వెల్లడించింది. భూకంప కేంద్రం హర్యానాలోని జజ్జర్‌లో ఉన్నదని తెలిపింది. భూమి అంతర్భాగంలో 10 కిలోమీటర్లలోతులో ప్రకంపనలు సంభవించాయని పేర్కొంది. భూకంపంతో భయందోళనలకు గురైన ప్రజలు రోడ్లపైకి పరుగులు తీశారు. ఢిల్లీ రాజధాని పరిధిలోని నోయిడా, గజియాబాద్‌తోపాటు- హార్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లో కూడా భూమి కంపించిందని అధికారులు



వెల్లడించారు. ఇలా ఉత్తర భారత వాసులను భూకంపం వణికించింది. దేశ రాజధాని ఢిల్లీ, ఎన్‌సీఆర్ సహా పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం భూప్రకంపనలు సంభవించాయి. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. హరియాణాలోని ఝజ్జర్‌కు ఈశాన్యాన 3 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు- జాతీయ భూకంప కేంద్రం వెల్లడించింది. ఈ ప్రాంతం పశ్చిమ ఢిల్లీకి కేవలం 51 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. దీంతో దేశ రాజధానిలో ప్రకంపనలు భారీగానే చోటుచేసుకున్నాయి. రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లోనూ భూమి కంపించింది. గతంతో పోలిస్తే ఈసారి ప్రకంపనల తీవ్రత కాస్త ఎక్కువగానే ఉన్నట్లు- తెలుస్తోంది. భూమి కంపించడంతో అనేక చోట్ల ప్రజలు, కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించ లేదని అధికారులు తెలిపారు. మరోవైపు, ఢిల్లీలో బుధవారం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీనికి తోడు ఇప్పుడు ప్రకంపనలు చోటు చేసుకోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అటు ఎన్డీఆర్ఎఫ్ దీనిపై అడ్వైజరీ జారీ చేసింది. ప్రజలు ఆందోళనకు గురికావొద్దని, ఇలాంటి సమయాల్లో లిఫ్ట్‌కు బదులుగా మెట్లు దిగి కిందకు రావాలని సూచించింది.

## సిట్ విచారణకు సహకరించని ప్రభాకర్ రావు

మొదటిపేజీ తరువాయి..

సంబంధం లేదని, తన పైస్థాయి అధికారులు ఇచ్చిన ఆదేశాలనే అమలు చేశానని, వ్యక్తిగతంగా ఫోన్ ట్యాపింగ్ చేయమంటూ ఎవరికీ ఉత్తర్వులు ఇవ్వలేదంటూ చెప్పుకొచ్చారు. కానీ ఈ కేసులో అరెస్ట్ అయిన ఐదుగురు నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం.. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఇదంతా చేశామని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో ఆగస్టు 5 వరకు ప్రభాకర్ రావును అరెస్ట్ చేయొద్దంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో..సిట్ అధికారులకు ఆయన డిఫెన్సివ్ మోడ్‌లోనే సమాధానాలు చెబుతూ వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సుప్రీం ఇచ్చిన మినహాయింపులను రద్దు చేస్తే ఎస్ఐబీ మాజీ చీఫ్‌ను కస్టోడియల్ విచారణకు తీసుకునే అవకాశం ఉంటు-ంది.








Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967